RNI NO. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 222 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం , నవంబర్, 15 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## రూ.5వేల కోట్లతో...
# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం

- కులగణనతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు..: సీఎం రేవంత్
- కులగణన ఆధారంగా సంక్షేమ పథకాలు తొలగించం: సీఎం
- ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాలి: రేవంత్‌రెడ్డి
- పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు: రేవంత్‌రెడ్డి
- నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం: సీఎం రేవంత్



**హైదరాబాద్,నవంబర్,14, తెలంగాణ పత్రిక: విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగిం చారు. "రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. జవహర్‌లా ల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపం చం ముందు గొప్పగా చూపించిన నేత. నవీన భార త రూపశిల్పి నెహ్రూ. రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించాం" అని సీఎం తెలిపారు.**

"ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ టీచర్లకు ఉన్న అర్హత ప్రైవేటు ఉపాధ్యాయులకు లేదు. అయినా పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ బడుల ప్రతిష్ట పెంచే బాధ్యత టీచర్లదే. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకోవాలి. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7 వరకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నాం. అనుకున్న విధంగా బాలల దినోత్సవం రోజున ఉత్సవాలు ప్రారంభించాం. అధికారులు జిల్లాల్లో రెండు రోజుల పాటు పాఠశాలలను పర్యవేక్షించాలి. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి అన్నం పెట్టాలి. దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకునేది లేదు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం. గత సీఎంను ఏనాడైనా మీరు (విద్యార్థులను ఉద్దేశించి) చూశారా? మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను ఏనాడైనా చూశారా? ఈ రోజు మీ రేవంత్ అన్న మీతో చేయి కలిపాడా.. లేదా? దేశానికి ఆదర్శంగా ఉంటామని.. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాబోమని విద్యార్థులు ప్రమాణం చేయాలి" అని సీఎం కోరారు.

కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన కుల గణన సర్వే ఆధారంగా సంక్షేమ పథకాలు తొలగిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కులగణన ఆధారంగా సంక్షేమ పథకాలు తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్?లోని ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. "కులగణన ఆధారంగా సంక్షేమ పథకాలు తొలగించం. కులగణనతో ఎవరికీ ఇబ్బంది ఉండదు. కులగణనపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. జనాభా ఆధారంగా రిజర్వేషన్లు రావడానికి కులగణన అవసరం. ఇది ఎక్స్‌రే కాదు.. మెగా హెల్త్ క్యాంప్‌లాంటిది. సమాజంలో మార్పులకు అనుగుణంగానే ఈ సర్వే" చేపట్టామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మీకు 50 శాతానికి పైగా రిజర్వేషన్లు కావాలంటే కులగణన జరగాలని అన్నారు. విద్య, ఉపాధి అవకాశాలు పెరగాలంటే కులగణన జరగాలన్నారు. కులగణనపై అపోహలు తొలగించే బాధ్యత విద్యార్థులదేనని.. మీ తల్లిదండ్రులకు, చుట్టుపక్కలవారికి కులగణనపై అవగాహన కల్పించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎవరు అడ్డు వచ్చినా కులగణన ఆగదని.. 2025లో జరిగే జనగణనలో కూడా కులగణన చేసేలా కేంద్ర ప్రభుత్వ మెడలు వంచుతామని హాట్ కామెంట్స్ చేశారు. కులగణనతో ఎవరికీ ఎలాంటి నష్టం ఉండదని.. ఎవరి ఆస్తులు తీసుకోమని క్లారిటీ ఇచ్చారు...

## మోదీ ట్రూ ఫ్రెండ్..
# ప్రధానికి మరో అరుదైన గౌరవం



**న్యూఢిల్లీ,నవంబర్ 14:** భారత ప్రధాని నరేంద్ర మోదీని అత్యున్నత గౌరవంతో సత్కరించాలని డొమినికా ప్రభుత్వం నిర్ణయించింది. గయానాలో త్వరలో జరగనున్న ఇండియా-కారికామ్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీకి ఈ గౌరవం దక్కుతుందని డొమినికా ప్రభుత్వం పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఆ దేశ ప్రధాన మంత్రి రూజ్‌వెల్ట్ స్కెర్రిట్, ప్రపంచ ఆరోగ్య సంక్షోభం సమయంలో డొమినికా ప్రజలకు సహాయం చేసిన ప్రధాని మోదీని తన దేశానికి నిజమైన స్నేహితుడిగా అభివర్ణించారు. డొమినికా ప్రెసిడెంట్ సిల్వానీ బర్టన్ ఈగౌరవంతో ప్రధాని మోదీని సత్కరించనున్నట్లు డొమినికా ప్రభుత్వ ప్రకటనలో తెలిపింది. ఫిబ్రవరి 2021లో, ప్రధాని మోదీ 70 వేల డోసుల కరోనా వ్యాక్సిన్ ఆస్ట్రాజెనెకాను సరఫరా చేయడం ద్వారా డొమినికాకు విలువైన సాయాన్ని అందించారు. ప్రధాని మోదీ దాతృత్వాన్ని గుర్తించిన డొమినికా ప్రభుత్వం ఆయనను అత్యున్నత పౌర సత్కారం అందించాలని నిర్ణయించింది. విద్య మరియు ఐటీ రంగాలలో చాలా సహాయం చేసింది. వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలోనూ భారత్ డొమినికాకు సహాయం చేస్తోంది. గత జూలైలోనే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన దేశఅత్యున్నత పౌరపురస్కారం 'ఆర్డర్ఆఫ్ సెయింట్ ఆండ్రూది అపోస్టల్'తో ప్రధాని మోదీని సత్కరించారు. దీనికి ముందు, ప్రధానిమోదీకి భూటాన్అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ దడ్రక్ గ్యాల్పో' కూడా లభించింది. తొలిసారిగా భూటాన్‌కుచెందని వ్యక్తికి ఈ గౌరవం దక్కింది.యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆఫ్ఘనిస్తాన్, బహ్రెయిన్, సౌదీఅరేబియా,ఫ్రాన్స్, ఈజిప్ట్,ఫిజీ,పపువా న్యూ గినియా, పలావు,అమెరికా,మాల్దీవులు, పాలస్తీనానుండి కూడా ప్ర ధాని మోదీ అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిది మిడిమిడి జ్ఞానం : కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,నవంబర్ 14: సీఎం రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. కేసుల అనుమతి ఇచ్చే విషయంలో గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త ఢిల్లీలో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది మా డిమాండ్ అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచా రణకు డిమాండ్ చేశామమని, మరి మీరు విచారణ కోరారా? అని రేవంత్ ను ప్రశ్నిం చారు. తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తు న్నాయని తెలిపారు. వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని తెలిపారు. ఇక, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదన్నారు.

# ప్రార్థనా స్థలాల వద్ద ఆందోళనలపై నిషేధం

న్యూఢిల్లీ,నవంబర్ 14: ప్రార్థనా మందిరాల వద్ద 100 మీటర్ల మేరకు ఎటువంటి ఆందోళనలు చేపట్ట కూడదని కెనడాలోని బ్రాంప్టన్ నగరపాలక కౌన్సిల్ నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు నగర మేయర్ పాట్రిక్ బ్రౌన్ నేతృత్వంలోని సిటీ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఇటీవల కాలంలో జాతులపై పెరుగుతున్న దాడుల విషయంలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కొత్త చట్టం ప్రకారం ప్రార్థనా మందిరాలకు 100 మీటర్ల పరిధి వరకు సేఫ్టీజోన్‌గా మారుతుంది. దీనిని ఉల్లంఘించిన వారికి భారీగా జరిమానాలు విధించనున్నారు. మరో నగరం మిస్సిసాగు లోని సిటీ కౌన్సిల్ కూడా ఇలాంటి తీర్మానమే చేసింది. దీనిని సిటీ కౌన్సిలర్ దీపికా దామెర్ల ప్రతిపాదించగా.. 10 మంది సభ్యులు ఆమోదం తెలిపారు. దీని ప్రకారం ప్రార్థనా మందిరాల వద్ద ఆందోళన చేపట్టడంపై నిషేధం విధిం చినట్లైంది. ఈ విషయాన్ని దీపికా ఎక్స్‌లో పోస్టు చేశారు. దీపికా గతంలో ఆ ప్రావిన్స్ కేబినెట్‌మంత్రిగా కూడా పనిచేశారు.

## ప్రభుత్వ వైఫల్యాలేంటో...
# కేటీఆర్ చెప్పాలి..: భట్టి



**హైదరాబాద్,నవంబర్,14, తెలంగాణ పత్రిక :** తాము కక్ష రాజకీయాలకు వ్యతిరేకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాట్ కామెంట్స్ చేశారు. గాంధీభవన్‌లో నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంగా తన పాత్ర పోషించిందా? అని ప్రశ్నించారు. ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడంపైనే బీఆర్ఎస్ దృష్టి పెట్టిందన్నారు. కేటీఆర్ గురించి మాట్లాడాలంటే చాలా మాట్లాడవచ్చని విమర్శిం చారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. నిరుద్యగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా? అని నిలదీశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ చేయడం ప్రభుత్వ వైఫల్యమా? అని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేయడం ప్రభుత్వ వైఫల్యమా? అని ప్రశ్నించారు. మీ రు అధికారం కోల్పోయి నప్పుడల్లా అమాయక ప్రజలను రెచ్చగొడుతు న్నారని ఫైర్ అయ్యారు. ఫార్మా క్లస్టర్స్ విస్తరించే పనిని వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అని విమర్శించారు. కుల గణన విప్లవాత్మక నిర్ణయమని, దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుందని భట్టి ధీమా వ్యక్తం చేశారు. స్కీములు పెరగాడానికి కులగణన చేస్తున్నామని స్పష్టం చేశారు. కుల గణన చేశామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాటను చేసి చూపిస్తు న్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి కుల గణన ఎంతగానో ఉపయోగప డుతుందని వెల్లడించారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొనే ప్రశ్నలు తయారు చేశామన్నారు.

# పోలీసులు చెప్పేవి నిజం కాదు..
## హైకోర్టులో నరేందర్‌రెడ్డి క్వాష్ పిటిషన్...



హైదరాబాద్,నవంబర్ 14,**తెలంగాణ పత్రిక :** తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ లగచర్ల ఘటనలో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసులో చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న నరేందర్ రెడ్డిని గురువారం న్యాయవాదులు కలిశారు. వారి ద్వారా కోర్టుకు నరేందరెడ్డి అఫిడవిట్ పంపించారు. "బుధవారంఉదయం కేబీఆర్ పార్క్ వద్ద మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో నన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# నీ కుట్రలకు భయపడేవాళ్లు ఎవ్వరూ లేరు.. అరెస్ట్ చేసుకో రేవంత్ : కేటీఆర్

**హైదరాబాద్,నవంబర్,14, తెలంగాణ పత్రిక :** కుట్రలకు భయపడేవాళ్లు ఎవ్వరూ లేరు.. అరెస్ట్ చేసుకో రేవంత్ రెడ్డి అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్పష్టం చేశారు. లగచర్ల దాడి ఘటన కేసులో ప్రభుత్వం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయన రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కేటీఆర్ పేరును సైతం ప్రస్తావించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో కేటీఆర్‌తో బీఆర్ఎస్ నేతల ఆదేశాలు ఉన్నాయని.. రైతులను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టారని రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవనిదిరా కుట్ర? ఏంది ఆ కుట్ర? అంటూ తీవ్రంగా స్పందించారు. నీకు ఓటేసిన పాపానికి వారి భూములను కాజేయాలనుకోవడం కుట్ర కాదా? అంటూ నిలదీశారు. నీ అల్లుని కోసమో, అన్న కోసమో.. రైతన్న నోట్లో మట్టి కొట్టడం కుట్ర కాదా? అంటూ ప్రశ్నించారు. గత తొమ్మిది నెలలుగా రైతుల జీవితాలను రోడ్డుకు ఈడ్వడం కుట్ర కాదా? ధ్వజమెత్తారు. నీ ప్రైవేట్ సైన్యంతో తండ్రిని కొడుక్కి, బిడ్డను తల్లికి, భార్యను భర్తకి దూరం చెయ్యడం ఎవరి కుట్ర? అని మండిపడ్డారు. పేద లంబాడా రైతులను బూతులు తిట్టి, బెదిరించింది ఎవరి కుట్ర? ఎవని కోసం కుట్ర! మర్లపడ రైతులు, ఎదురు తిరిగిన పాపానికి నడవలేకుండా చిత్రహింసలు పెట్టింది ఎవరి కుట్ర? అంటూ ప్రశ్నించారు. 50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలకు, రైతు కష్టం కుట్రగా కాక ఎలా కనిపిస్తుంది? అంటూ ఘాటుగా స్పందించారు. నన్ను ఏదో ఒక కేసులో నువ్వు ఇరికించి అరెస్ట్ చేస్తావని ఎప్పుడో తెలుసునని.. రైతుల గొంతైనందుకు అరెస్ట్ చేస్తే గర్వంగా జైలుకు పోతానన్నారు.



# కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

**-పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ**
**- నేషనల్ హెల్త్ మిషన్ నిధులను సమర్థవంతంగా వినియోగించాలి**
**- విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చూడాలి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-14 (తెలంగాణ పత్రిక):**మన జిల్లాలోని ప్రజలకు కేంద్ర ప్రాయోధిత పథకాల ద్వారా అధికంగా లాభం కలిగే విధంగా అధికారులు పని చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ , డి.వేణు లతో కలిసి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే 3 నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు తదితర అంశాల పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, విద్యుత్ శాఖ,జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, రోడ్లు భవనాల శాఖ, ఈఈ హౌసింగ్, మున్సిపల్ కమిషనర్, పీ.డీ జాతీయ రహదారులు,వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు వివరించారు.పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ నేషనల్ హెల్త్ మిషన్ కింద వివిధ కార్యక్రమాలకు వచ్చిన నిధులు, వాటి వినియోగం వివరాలను తెలుసుకొని రోగులకు మరింత సమర్థవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.నేషనల్ హెల్త్ మిషన్ కింద వివిధ కార్యక్రమాల అమలుకు అవసరమైన నిధులు,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల ప్రతిపాదనలు అందించాలని అన్నారు.గర్భిణీ మహిళల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, మెరుగైన వైద్య చికిత్స అందించాలని అన్నారు. పీఎం శ్రీ పథకం కింద 11 పాఠశాలలకు నూతన భవనాలు, సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు 20 కోట్ల నిధులు వచ్చాయని, వీటిని పూర్తిగా వినియోగించాలని ఎంపీ పేర్కొన్నారు.జిల్లాలో పిల్లలు పోషక లోపాలను తగ్గించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. సుల్తానాబాద్ లో జరిగిన దుర్ఘటనలు మరో మారు జరగకుండా చూడాలని, చైల్డ్ సేఫ్టీ పై విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంపీ ఆదేశించారు. జిల్లాలో గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబాలు ఏవైనా ఉంటే వారికి ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద కనెక్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ అధికారులకు సూచించారు. డిఎంఎఫ్టి నిధులకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. జిల్లాలో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల కింద చేపట్టిన రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనుల స్థితిగతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇండ్లు అందించాలని అన్నారు.పరిశ్రమల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాల పై గణాంకాలతో పక్కా నివేదిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో మంజూరైన మంచిర్యాల వరంగల్ జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, పెండింగ్ భూ సేకరణ పూర్తి చేసి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే రోడ్డు మరుమ్మత్తు పనులు నాణ్యతతో పకడ్బందీగా చేపట్టాలని ఎంపీ సూచించారు. జిల్లా కలెక్టర్




కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆర్.బి.ఎస్.కే క్రింద 10 బృందాలు ఉన్నాయని, వేరు ప్రతి రోజు పాఠశాలలను సందర్శించి పిల్లల వైద్య స్థితిగతులను పరీక్షిస్తారని , ప్రతి రోజు దాదాపు 120 విద్యార్థుల వైద్య పరీక్షలు జరుగుతాయని అన్నారు.టీబి నియంత్రణ కోసం అధికంగా శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నామని, పాజిటివ్ వచ్చిన వారికి సకాలంలో చికిత్స అందిస్తున్నామని అన్నారు.రామగుండం జనరల్ ఆసుపత్రి బలోపేతం చేశామని అన్నారు. జిల్లాలో పోషక లోపాలతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పోషకాలతో కూడిన బాలామృతం ప్లస్ తప్పనిసరిగా అందించాలని అన్నారు. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం 3 బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, క్షేత్రస్థాయి నుంచి సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ చైల్డ్ సేఫ్టీ చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పాలు ,ఇతర పోషకాహారం వినియోగం నాణ్యతను పరిశీలిస్తూ నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.అక్రమ బియ్యం తరలింపు నివారణకు మరింత ఎన్ ఫోర్స్ మెంట్ ఉండాలని అన్నారు. ప్రస్తుతం సన్న రకం ధాన్యం 500 రూపాయలు క్వింటాల్ బోనస్ అందిస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్రోచ్ రోడ్, ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం దిశా కమిటీ సమావేశం వివరాలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాత్రికేయులకు తెలియజేశారు. 35 సంవత్సరాల క్రితం కాకా వెంకట్ స్వామి పెద్దపల్లి పార్లమెంటుకు మొదటిసారి ఎంపీ అయ్యారని, నేడు తనకు అవకాశం లభించిందని, కాకా ఆశీర్వాదంతో పెద్దపల్లి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్,డి.ఆర్.డి.ఓ. ఆర్. రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల పరిష్కారంలో మరింత చేయూతనీవ్వండి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 14**బార్ అండ్ బెంచ్ సమన్వయంతో కక్షిదారులకు మెరుగైన న్యాయసేవలు అందించడం జరుగుతున్నదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు మరింత శ్రమిస్తే కక్షిదారులకు న్యాయఫలాలు మరిన్ని అందించడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించిన ఆమె న్యాయవాదుల సమావేశంలో మాట్లాడారు. కోర్టుల ద్వారా సత్వర న్యాయాన్ని ఆశిస్తున్న న్యాయార్థుల ఆశలకు అనుగుణంగా కష్టిద్దామని అన్నారు. న్యాయవ్యవస్థ పనితీరులో పారదర్శకత ఎంతో ఉన్నదని,దానిని కాలానికి,సమయానికి అనుగుణంగా మార్చుకుని. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ప్రజలకు అన్ని రాజ్యాంగ వ్యవస్థలకంటే న్యాయవ్యవస్థ పైనే ఎక్కువగా ఆధారపడుతారని,ఆ నమ్మకాన్ని ద్విగ్విణీకృతం చేద్దామని జిల్లాజడ్జి ఆశించారు. భారత సుప్రీంకోర్టు, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు దిగువ కోర్టులపై చాలా ఆశలు పెట్టుకున్నాయని,ఇక్కడ నే కోర్టుకేసులు పరిష్కారం అయితే ఎంతోమేలు కక్షిదారులకు చేసినవారంకాగలమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు మరింతఎక్కువగా కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేస్తేకోర్టులలో విచారణ దశలో ఉన్న కేసులనుపరిష్కరించే వెలుసుబాటు లభిస్తుందని జిల్లాజడ్జిసునీత అన్నారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమాజం ఎల్లప్పుడు ప్రజలకు మెరుగైన,త్వరితగతిన న్యాయసేవలు అందించడానికి అవిరల కృషి చేస్తున్నదని తెలిపారు.జిల్లా ప్రజలకుజిల్లా న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుతామని ,కోర్టులలోన్యాయ మూర్తులజికొరత ,సిబ్బందికొరత ఉన్న చాలా కోర్టు కేసులుఅనుకున్న దానికంటే ఎక్కువగానే పరిష్కారంఅవుతున్నాయని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి తెలిపారు.సమావేశంలో




అదనపు జిల్లాజడ్జి శ్రీనివాస్,సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్సివిల్ జడ్జి లు ఖుష్బూ ఉపాధ్యాయ్,హరికృష్ణ, హరికుమార్,చైతన్య, బార్ ఉపాధ్యక్షుడు పెండెమ్రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శిదొంన్పాల్ సురేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# తొగుటలో వ్యక్తి అదృశ్యం



**తొగుట, నవంబర్ 14, (తెలంగాణ పత్రిక):**తొగుట మండల కేంద్రానికి చెందిన ఆదిమూలం వెంకటేష్ (41) మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవ పడుతుండేవాడు. బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో అతని గురించి వెతికినా ఆచూకీ లభించలేదు. అతని ఫోన్ నెంబర్ కూడా స్విచ్ ఆఫ్ వస్తుంది. అతను ఇంట్లో నుంచి వెళ్ళినప్పుడు తెలుపు రంగు షర్ట్ బ్లూ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు. అతని భార్య ఆదిమూలం జ్యోతి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేచి తొగుట ఎస్సై రవికాంతరావు విచారణ ప్రారంభించారు.

# బాలల ఈ సమాజానికి అమూల్యమైన సంపద,

**వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి.**
**జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్**

**ఏటూరునాగారం నవంబర్14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:**గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జిల్లా సంక్షేమ అధికారి శిరీష అధ్యక్షతన జాతీయ బాలల హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలు ఈ సమాజానికి అమూల్యమైన సంపద అని,వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలనీ, అప్పుడే సమాజంలో బాలల పైన హింస తగ్గే అవకాశం ఉంది అని అన్నారు. బాల బాలికలు ఎలాంటి వివక్షకు గురికాకుండా చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.ములుగు జిల్లా మారుమూల ప్రాంతమైనప్పటికీ ఇక్కడి పిల్లలు చక్కగా చదువుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. అనంతరం ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ బాల బాలికలు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఎదగాలని, ఈ సమాజం లో ఉన్న మూఢ కట్టుబాట్లను చేరిపివేసి సమాజం లో ఉన్నతంగా అభివృద్ధి చెందాలని సూచించారు.బాలల తమ హక్కుల పైన అవగాహన కలిగి ఉంటే తద్వారా చట్టపరమైన సహకారాన్ని పొందడానికి వీలుంటుందని అన్నారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి . శిరీష మాట్లాడుతూ జిల్లా లో ఉన్న పిల్లలంతా సమ్మక్క సారలమ్మ వారసత్వాన్ని పుణికి



పుచ్చుకొని ధైర్యంతో సమాజం లో ఎదగాలని అన్నారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ మాట్లాడుతూబాలల పరిరక్షణ విభాగము జిల్లా మరియు చైల్డ్ హెల్ప్ లైన్ లో ఆధ్వర్యం లో జిల్లాలో అందిస్తున్న బాలల రక్షణ సేవలను గురించి వివరించారు.అనంతరం ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా నుండి జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులను విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చిన్నారులు తమ మాట,ఆట, పాటలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు. ఆ తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యం లో రూపొందించిన బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో సీడీపీవో లు జి.మల్లీశ్వరి, ఈపి ప్రేమలత, ధనలక్ష్మి బాల సదనం సూపరింటెండెంట్ సుమతి, సూపర్వైజర్ రమాదేవి, డిసిపియు సి హెచ్ ఎల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో విద్యార్థులకు జోనల్ లెవెల్ స్పోర్ట్స్ బహుమతులు అందజేత

**బిఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**(తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా నవంబర్ 14)**వైరా నియోజకవర్గం కేంద్రంలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో నాలుగు రోజులుగా నిర్వహించిన జోనల్ లెవెల్ స్పోర్ట్స్ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపాయి ఈనెల 11న ప్రారంభమైన ఈ క్రీడలు 14వ తేదీ గురువారం తో ముగిశాయి. చివరి రోజు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సమత అధ్యక్షతన ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు సమీకృత గురుకుల పాఠశాలలు నిర్మాణానికి కృషి చేస్తుందని అన్నారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు జాతీయ స్థాయి క్రీడల్లో మంచి పథకాలు అందుకోవాలని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం



మిస్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గత నాలుగు రోజులుగా నిర్వహించిన పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, రాంపూడి రోశయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ జన్మదిన, బాలల దినోత్సవం వేడుకలు

**హెడ్ కానిస్టేబుల్ జయరాజ్, విద్యార్థులకు పెద్దబాలశిక్ష పుస్తకం బహుకరణ.**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 14. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):-** స్వతంత్ర భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినమైన బాలల దినోత్సవం సందర్భంగా, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అయోధ్యపురం విద్యార్థులకు, మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న, జయరాజు విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకం బహుకరించారు. పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడమే నిజమైన బహుమతి అన్నారు. విద్యార్థులకు ఏ బహుమతి ఇచ్చినా తరిగిపోతుందని కానీ, జ్ఞానం మాత్రం తరిగిపోని సంపదన్నారు. ప్రధానోపాధ్యాయులు మన్నె చంద్రయ్య మాట్లాడుతూ.. పెద్దబాలశిక్ష



లో నీతికథలు, గణితం, జ్యోతిష్యం, శతక పద్యాలు, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్య పర్వం, భారత రామాయణ సారాంశం, బాలపర్వం, తెలుగు పర్వం తో పాటు రకరకాల విషయాలు పొందుపరిచి ఉన్నాయని, ఈ విషయజ్ఞానాన్ని జయరాజు స్ఫూర్తితో విద్యార్థులకు బోధిస్తామన్నారు. ఈ సందర్భంగా జయరాజు కు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాలలకు విద్యతో బంగారు భవిష్యత్తు

**డైమండ్ శ్రీను**

**తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ నవంబర్ 14:**బాలలకు సరియైన విద్య అందించడంతో చక్కని సమాజాన్ని సృష్టించుకోబోతున్నామని,దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చెప్పినట్లు మనం ఆచరణలో పెట్టుకుని నేటి బాలులే రేపటి పౌరులు.. రేపటి భవిష్యతే ఈనాటి బాలుల పెంపకంపై ఆధారపడి ఉందని లైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ డైమండ్ శ్రీను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ అన్నారు.గురువారం మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ పార్క్ ప్రాథమికోన్నత పాఠశాల బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బాగుండాలంటే నేటి పిల్లలు ఆరోగ్యవంతమైన వాతావరణంలో పెరగాలని అనేవారని,బాలలపై ఆయన చూపిన శ్రద్ధ సూక్తులుకారణంగానే ఆయన జయంతి నాడు బాలల దినోత్సవం నవంబర్ 14న ఘనంగా జరుపు కుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో చిన్నారులు వివిధ వేషాలంకరణ (చాచా నెహ్రూ, ఝాన్సీబాయి, డాక్టర్స్, పోలీస్)లో అందరినీ అలరించారు.విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పాటల పోటీలు నిర్వహించారు



గెలుపొందిన వారికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం, స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు.ఉపాధ్యాయులు మునగాల రామిరెడ్డి, పార్వతి, వెంకటరమణాచారి ,కిరణ్ ,సలీమా బేగం ,రజియా బేగం అదేవిధంగా లైన్స్ క్లబ్ తరఫున రామ్ రెడ్డి, సేవిత ,కోల సైదులు ,మంగతాయి, విజయ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ బాలల దినోత్సవం లో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14. తెలంగాణ పత్రిక**కామారెడ్డి పట్టణంలోని 14వ, వార్డులోజాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ప్రైమరీ స్కూల్, అంగన్వాడి పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవం కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికమైన ఆహారాన్ని అందిస్తూ, నాణ్యమైన విద్యను బోధించాలన్నారు. అనంతరం ఆమె పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, ఆయాలు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# అధిక జనాభా వరమా!

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఇష్టమున్నా లేకున్నా జనాభా అంశంపై చర్చ ఊపందుకుంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మరో ఏణ్ణర్ధంలో ప్రారంభం కావాల్సిన నేపథ్యంలో ఈ చర్చ ఎంతో అవసరమైనదీ, తప్పనిసరైనదీ. అయితే ఇందులో ఇమిడివున్న, దీనితో ముడిపడివున్న అనేకానేక ఇతర విషయాలను కూడా స్పృశిస్తే ఈ చర్చ అర్థవంతంగా ఉంటుంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామూహిక వివాహాల సందర్భంగా సోమవారం కొత్త దంపతుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, '2026లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన పుణ్యమా అని చిన్న కుటుంబానికి బదులు ఎక్కువమంది సంతానాన్ని కనాలని ఆశీర్వదించే రోజులొచ్చేశాయి' అని వ్యాఖ్యానించటం గమనించదగ్గది. తెలుగునాట అష్టయిశ్వర్యాలు లభించాలని దంపతులను ఆశీర్వదించినట్టే తమిళగడ్డపై కొత్త దంపతులకు 16 రకాల సంపదలు చేకూరాలని ఆకాంక్షించటం సంప్రదాయం. ఆ ఆకాంక్షను పొడిగించి ఎక్కువమంది పిల్లల్ని కనాలని ఆశీర్వదించాల్సి వస్తుందన్నది ఆయన చమత్కారం. ఆ మాటల వెనక ఆంతర్యం చిన్నదేమీ కాదు. పునర్విభజన ప్రక్రియ పూర్తయ్యాక లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలూ అమాంతం 753కు చేరుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. అంటే ఒక్కసారిగా 210 స్థానాలు పెరుగుతాయన్న మాట! ఆ నిష్పత్తిలో శాసన సభల్లో సైతం సీట్ల పెరుగుదల ఉంటుంది. జనాభా పెరుగుదల రేటులో తీవ్ర వ్యత్యాసాలు కనబడుతున్న నేపథ్యంలో అధిక జనాభాగల ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలూ... ఆ పెరుగుదల అంతగా లేని దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ సంఖ్యలో స్థానాలూ వస్తాయన్నది ఒక అంచనా. మరో మాటలో చెప్పాలంటే జనాభా నియంత్రణపైనా, విద్యపైనా, ఆర్థికాభివృద్ధిపైనా పెద్దగా దృష్టి పెట్టని రాష్ట్రాలు లాభపడబోతున్నాయన్నమాట! దేశంలో చివరిసారిగా 1976లో పునర్విభజన జరిగింది. ఈ ప్రక్రియ క్రమం తప్పకుండా చేస్తే సమస్యలకు దారి తీయొచ్చన్న కారణంతో 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి పునర్విభజన ప్రక్రియను 2000 వరకూ స్తంభింపజేశారు. అయితే 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాల హేతుబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. దాని ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్య, వాటి పరిధి 2026 తర్వాత జరిగే జనగణన వరకూ మారదు. అయితే ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాలను హేతుబద్ధీకరించవచ్చు. దాని పర్యవసానంగా ఉమ్మడి ఏపీ అసెంబ్లీలోని 294 స్థానాల సంఖ్య మారకపోయినా ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో జిల్లాలవారీగా సీట్ల సంఖ్య మారింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాగే జరిగింది. ప్రతి రాష్ట్రానికీ దాని జనాభా నిష్పత్తికి అనుగుణంగా లోక్‌సభలో ప్రాతినిధ్యం కల్పించాలని మన రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దేశంలో ప్రతి ఒక్కరి ఓటు విలువా ఒకేవిధంగా ఉండాలన్నది దీని ఆంతర్యం. 2021లో జరగాల్సిన జనగణన కరోనా కారణంగా వాయిదా వేయక తప్పలేదని కేంద్రం ప్రకటించింది. కనుక వాస్తవ జనాభా ఎంతన్నది తెలియకపోయినా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలోని సాంకేతిక బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆ సంఖ్యను 142 కోట్లుగా లెక్కేస్తున్నారు. రాష్ట్రాలవారీగా జనాభా ఎంతన్న అంచనాలు కూడా వచ్చాయి. దాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఉత్తరప్రదేశ్ నుంచి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 80 కాస్తా 128కి చేరుతాయి. బిహార్‌కు ఇప్పుడు 40 స్థానాలున్నాయి. అవి 70కి ఎగబాకుతాయి. అలాగే మధ్యప్రదేశ్‌కు ఇప్పుడున్న 29 నుంచి 47కూ, రాజస్థాన్‌కు ప్రస్తుతం ఉన్న 25 కాస్తా 44కు పెరుగుతాయని అంచనా. మహారాష్ట్రకు ప్రస్తుతం 48 ఉండగా అవి 68కి వెళ్లే అవకాశం ఉందంటున్నారు. కానీ అదే సమయంలో జనాభా నియంత్రణలో విజయం సాధించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పెరిగే సీట్ల సంఖ్య స్వల్పంగా ఉంటుంది. దేశ జనాభా వేగంగా పెరుగుతున్నదనీ, ఇదే కొనసాగితే భవిష్యత్తులో అందరికీ చాలినంత ఆహారం లభ్యం కావటం అసాధ్యమన్న అభిప్రాయం ఒకప్పుడుండేది. ఎమర్జెన్సీ రోజుల్లో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించిన ఉదంతాలకు లెక్కేలేదు. మొత్తంగా జనాభా పెరుగుతూనే ఉన్నా, ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశం మనదే అయినా గడిచిన దశాబ్దాల్లో పెరుగుదల రేటు తగ్గింది. ఈ తగ్గుదల సమంగా లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా, ఉత్తరాది రాష్ట్రాల్లో స్వల్పంగా నమోదవుతోంది. ఉదాహరణకు 1951లో తమిళనాడు జనాభా బిహార్ కంటే స్వల్పంగా అధికం. 6 దశాబ్దాల తర్వాత బిహార్ జనాభా తమిళనాడుకన్నా ఒకటిన్నర రెట్లు ఎక్కువ! దక్షిణాదిన జనాభా పెరుగుదల పెద్దగా లేకపోవటానికి ఆర్థికాభివృద్ధి, స్త్రీలు బాగా చదువుకోవటం, దారిద్ర్యం తగ్గటం ప్రధాన కారణాలు. దేశ జనాభాలో 18 శాతంగల దక్షిణాది రాష్ట్రాలు దేశ జీడీపీకి 35 శాతం వాటా అందిస్తున్నాయి. కుటుంబాల్లో స్త్రీల నిర్ణయాత్మక పాత్ర ఉత్తరాదితో పోలిస్తే పెరిగింది. కీలకాంశాల్లో ఉత్తరాది రాష్ట్రాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఈ వైఫల్యం వరం కావటం న్యాయమేనా? స్టాలిన్ మాటల ఆంతర్యం అదే. మరికొందరు నేతలు జనాభా పెంచమంటూ ముసిముసి నవ్వులతో సభల్లో చెబుతున్నారు. ఇది నవ్వులాట వ్యవహారం కాదు. పునరుత్పాదక హక్కు పూర్తిగా మహిళలకే ఉండటం, అంతిమ నిర్ణయం వారిదే కావటం కీలకం. అసలు పునర్విభజనకు జనాభా మాత్రమే కాక, ఇతరేతర అభివృద్ధి సూచీలనూ, దేశ ఆర్థికాభివృద్ధిలో రాష్ట్రాల పాత్రనూ పరిగణనలోకి తీసుకోవటం అవసరం. ఈ విషయంలో విఫలమైతే దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి పెరగటం ఖాయమని కేంద్రం గుర్తించాలి.

# ప్రారంభం కానున్న 24 వ (చతుర్వింశతి)మండల పూజ మహోత్సవాలు

## -41 రోజుల పాటు కొనసాగనున్న మహా అన్నప్రసాద కార్యక్రమాలు



**నర్సంపేట నవంబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సంప్రదాయ పద్ధతిలో 24వ (చతుర్వింశతి) మండల పూజల మహోత్సవాలతో మొదలుకొని మకర విలక్కు వరకు వివిధ రకాల పూజా మహోత్సవాలను కేరళ శబరిమలై తలపించే విధంగా 41 రోజుల పాటు కొనసాగనున్న మహా అన్నప్రసాద కార్యక్రమాలు చేయనున్నట్లు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా తెలిపారు. గురువారం నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 24 మండల పూజ మహోత్సవ వేడుకలను శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ట్రస్ట్ అధ్యక్షుడు సైపా సురేష్ తో పాటు కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ముందుగా గణపతి హెూమంతో మొదలైన పూజలు,అయ్యప్ప స్వామికి అష్టాభిషేకాలు, ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు ప్రధాన అర్చకుడు దేవేశ్ మిశ్రా బృందం మంత్రోచ్ఛారణతో ఘనంగా సుదర్శన హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 14 న మొదలైన మండల పూజల మహెూత్సవాలు డిసెంబర్ 26 తో ముగియనున్నాయన్నారు. ఈనెల 15 న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతం, కార్తీకదీపోత్సవం, పడిపూజ ఉంటుందని పేర్కొన్నారు. డిసెంబర్ 3 న మహా దివ్య పడిపూజ, పుష్పాభిషేకం ఉంటుందన్నారు. డిసెంబర్ 8 వ తేదీన ఉత్సవ బలి, క్షేత్రబలి,పల్లివేట కార్యక్రమం నిర్వహణ ఉందని చెప్పారు. డిసెంబర్ 9న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహంతో ఊరేగింపుతో మొదలై మాదన్నపేట మినీ ట్యాంకుబండ్ లో జల క్రీడలు అంబా ఆరాట్టు మహెూత్సవం, మహా అన్నదానం కార్యక్రమం ఉంటుందని వివరించారు. డిసెంబర్ 26 న మండల మహెూత్సవాల ముగింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 1500 మంది భక్తులు మాలాధారణ చేస్తుంటారని ప్రస్తుతం 470 మంది మాలాధారణ చేపట్టారని ఆయన వివరించారు. నవంబర్ 14 నుండి డిసెంబరు 26 వరకు నిర్వహించే మండల పూజ మహెూత్సవాలలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అనుమతులతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిరోజు అన్నప్రసాద దాతలుగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు తోట సంపత్



కుమార్ ఆలయ కమిటీ చైర్మన్ తో కలిసి అన్నప్రసాద వితరణ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు గంధం నరేందర్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వర్ రావు, పబ్బా రమేశ్, శ్రీరాముల శంకరయ్య, చకిలం కృష్ణమూర్తి, తక్కళ్లపల్లి యుగంధర్ రావు, పాలకుర్తి శ్రీనివాస్, శ్రీరాముల శంకరయ్య, తక్కళ్లపల్లి యుగంధర్ రావు, పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బొద్దుల దివాకర్, వజినపల్లి శ్రీనివాస్, అనంతుల రామనారాయణ, ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య, దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేశ్, బాల్నె సర్వేశం, మిడిదొడ్డి బాబు, భూపతి లక్ష్మీ నారాయణ, ఆలయ గురుస్వాములు బోట్ల నాగరాజు, యాదగిరి, ప్రచార కమిటీ రాజేంద్రప్రసాద్ రెడ్డి, బీరం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం

## - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 14, (తెలంగాణ పత్రిక)** :గడిచిన పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో మంజూరు అయిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం వారికి అందచేశారు. లబ్ధిదారులలో వడ్ల నరేష్ 26500, సిదోళ్ల లక్ష్మీ 13500, చడా సంధ్య 34000, బుర్కి భాగ్య 13500 రూపాయల చెక్కులను వారికి అందచేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కి నిరసనలు చేస్తున్నారు అంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని అన్నారు. కేసీఆర్ బతుకమ్మ పండుగ వేల చీరెలు, కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు, కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయని వాపోయారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు. ప్రజలు నమ్మితే నట్టేట ముంచారని, కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతు బంధు ఆపలేదు, మంత్రుల, ఎమ్మెల్యేల జీతాలు ఆపి మరీ రైతులకు రైతు బంధు ఇచ్చిండని గుర్తు చేశారు. ఇప్పుడు కరోనా లేదు ఎందుకు రైతు బంధు పడలేదు అధికారంలోకి వస్తే ఇస్తానన్న 15వేలు పడలేదు, కనీసం కేసీఆర్ ఇచ్చే పది వేలు పడలేదని రైతులను ఘోరంగా మోసం



చేశారని అన్నారు. మహిళలకు 2500 అన్నడని బతుకమ్మ చీరెలకు 500 ఇస్తాననీ ఎగ్గొట్టాడని వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఇవ్వలేదని అన్నారు. ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అని దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని గుర్తు చేశారు. పింఛన్లు, రైతులకు బోనస, రుణమాఫీ, తులం బంగారం, విద్యార్థులకు జాబ్స్, మహిళలకు 2500 అన్నీ దగానే అని తెలిపారు. రాహుల్ గాంధీ ఎక్కడున్నావు, ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడ అని కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన ప్రజలలో చర్చలు నడుస్తున్నాయని రైతులు, యువత అందరికీ అర్థం అవుతుందని అన్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం కేసీఆర్ లేని లోటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి అర్థం అవుతుందని రానున్న రోజుల్లో ఇంకా బలమైన ప్రతిపక్ష పాత్ర పోషించి హామీలు నేరవేరేవరకు గట్టిగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, మాజీ ఎంపీటీసీ ఆనందం నాయకులు కొత్తపల్లి రామగౌడ్, బాలయ్య, బుచ్చిరెడ్డి, సత్య గౌడ్, కిష్టారెడ్డి, శ్రీనివాస్, అయ్యాలం, భిక్షపతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

-ముఖ్య అతిథి ఎంవిఐ వాసుదేవారావు

- మున్సిపల్ పాలకవర్గం

- బాలల దినోత్సవ శుభాకాంక్షలు

- అవగాహన కల్పించిన ఎం వి ఐ

-ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- విద్యార్థులు చదువుపై శ్రద్ధ ఉంచాలి

-మైనర్లు వాహనాలు నడపరాదు

బిబి డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ లేకుంటే ప్రమాద బీమా వర్తించదు

**పెబ్బేరు నవంబర్14 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు పట్టణ కేంద్రం మోడల్ స్కూల్లో గురువారం రోజు, అవగాహన కొరకు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.రోడ్డు భద్రతపై అవగాహన ఉంటే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎంవిఐ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు అన్నారు.పెబ్బేరు పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా గురువారం ఆదర్శ పాఠశాల ఎంవిఐ,విద్యార్థులకు ఆర్టీవో వాసుదేవరావు ట్రాఫిక్ రూల్స్,రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించారు.ముందుగా విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పాల్గొన్న విద్యార్థులకు




బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు ట్రాఫిక్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.రహదారి భద్రత నియమాలు పాటించాలని, జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని తెలిపారు.సైకిల్‌పై ప్రయాణించే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుంటే ప్రమాద బీమా లభించదని తెలిపారు. ఆటోలో ప్రయాణించే విద్యార్థులు పరిమితికి మించి ఎక్కరాదని, బైక్‌పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్, కారులో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా జవహర్లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ,వైస్ చైర్మన్ కర్రేస్వామి,పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య,పిటి కమలాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేను పరిశీలించిన

# కార్పొరేషన్ చైర్మన్ కాసుల



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 14 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ శివారులోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో జరుగుతున్న సమగ్ర కుల గణన సర్వేను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన సర్వేకు శ్రీకారం చుట్టారని, సర్వేకు ప్రజలు సహకరించాలని, కుల గణన ద్వారా కులాలను ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటు అవుతుందన్నారు.ఈ కార్యక్రమములో వార్డ్ కౌన్సిలర్లు నందు,మోతిలాల్,మైనారిటీ పట్టణ అధ్యక్షులు అఫ్రోజ్,జహీర్,వెంకన్న,రాయిస్,మన్నన్,మున్సిపల్ సిబ్బంది వారు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

# అందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**నర్సంపేట నవంబర్14( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో ఇటీవల నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామంలో మరణించిన పాలడుగుల సదయ్య భార్య పాలడుగుల కొమరమ్మ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ముఖ్య నాయకులు కలిసి 6000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని పాలడుగుల సదయ్య కి ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తిప్పారపు రాంబాబు ప్రధాన కార్యదర్శి పంట శివ మరియ ఓదెల విజయలక్ష్మి రవి మరియు పార్టీ ముఖ్య నాయకులు రామారావు పైడి శ్రీను అశోక్ చంద్రశేఖర్ మహేష్ రాజు నటరాజు రమేష్ లక్ష్మయ్య నాగేష్ రాంబాబు యుగంధర్ వీరేశం రాజు మోహన్ రాజు కుమారస్వామి వెంకన్న రాంబాబు బాపురావు శేఖర్ శ్రీను అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ

# వలలో చిక్కిన లింగంపేట్ ఎస్సై




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14. తెలంగాణ పత్రిక**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా వర్ని ఎస్సై కృష్ణ కుమార్ స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండుగా ఎసిబికి చిక్కిన, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని పోలీస్ స్టేషన్లో ఇంకా పోలీస్ బాసులు అక్రమాలకు తావు కల్పిస్తున్నారు. అది మరవక ముందే కామారెడ్డి జిల్లాలోని లింగంపేట ఎస్సై అరుణ్, రైటర్ రామస్వామి ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. గురువారం పోలీస్టేషన్ లో నేరుగా లంచం తీసకుంటుండగా ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిఘా వేసి పట్టుకున్నారు. ఓ కేసులో శివలింగ గౌడ్ నుంచి రూ.10 వేలు లంచం తీసుకున్నట్లు సమాచారం. కాగా గడిచిన వారం రోజుల్లో ఇద్దరు ఎస్సైలు ఏసీబీకి పట్టుబడడం గమానార్హం.

# గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ నవంబర్ 14, తెలంగాణ పత్రిక** జిల్లాలో ఈనెల 17, 18 తేదీలలో జరగనున్న గ్రూప్ 3 పరీక్షలను పకడిబందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్. పి. డి.వి.శ్రీనివాస రావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, కాగజ్ నగర్ అదనపు ఎస్.పి. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు, పరీక్షల రీజనల్ కో-ఆర్డినేటర్ లక్ష్మీనరసింహ లతో కలిసి చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖ అధికారులు, పరిశీలకులు, రూట్ అధికారులు, ఐడెంటిఫికేషన్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్ష కొరకు జిల్లాలోని ఆసిఫాబాద్ లో 9 కేంద్రాలు, కాగజ్ నగర్ లో 9 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతూ వెలుతురు, ఫర్నిచర్, ఫ్యాన్లు ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మోసం జరుగుతుందని తెలిపారు. 17 వ తేదీన 2 సెషన్లు, 18న ఒక సెషన్ ఉంటాయని, పరీక్ష కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ లకు అనుమతి ఉండదని, అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఆర్. టి. సి. అధికారులు సమయానుసారంగా బస్సులు నడిపించాలని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అభ్యర్థులను మొదటి పేపర్ కు ఈ నెల 17వ తేదీన ఉదయం 8.30 గంటలకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, రెండవ పేపర్ మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు 9.30 గంటలకు గేటు మూసివేయడం జరుగుతుందని, పరీక్ష సాగుతున్న సమయంలో ప్రతి అరగంటకు ఒకసారి షార్ట్ బెల్, పరీక్ష ముగిసే 5 నిమిషాల ముందు షార్ట్ బెల్, పరీక్ష ముగిసే సమయానికి లాంగ్ బెల్ మోగిస్తారని తెలిపారు. 18వ తేదీన ఒక పేపర్ ఉంటుందని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, ఈ పేపర్ కు మొదటి రోజు ఉదయం పేపర్ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. 9.30 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ సమయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట ఎలాంటి ఎలెక్ట్రానిక్ పరికరాలు, చేతి గడియారాలు, మొబైల్ లు తీసుకురాకూడదని తెలిపారు.ఎస్. పి. మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ రీజియన్ కో-ఆర్డినేటర్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ..తెలంగాణ దర్శిని కార్యక్రమం లో మల్లారెడ్డిపేట హనుమాన్ దేవాలయ సందర్శన..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 14..రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ దర్శిని పథకంలో భాగంగా గురువారం రోజున తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తోపాటు కళాశాల దుబ్బాక నుండి భీముని మల్లారెడ్డి లో గల అతి ప్రాచీన హనుమాన్ దేవాలయాన్ని చారిత్రాత్మక ప్రదేశంగా ఎన్నుకొని, సందర్శించడం జరిగింది. ఆలయ ప్రత్యేకతలను, ప్రాముఖ్యతను, చారిత్రక విశేషాలను మరియు అక్కడున్న అందమైన ప్రకృతిని తిలకించి ఇక్కడ ఉన్న వాటి చరిత్ర గురించి ఏడవ తరగతి విద్యార్థులు ఎంతో ఆసక్తికరమైన విషయాలను తెలుసుకున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా గడిపి తిరుగు ప్రయాణంలో నర్మాల వద్ద ఉన్న మేనేర్ సందర్శించి, మానేరు గురించి తెలుసుకొని విద్యార్థులు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## డ్రైనేజీపై నిర్మాణాలను తొలగించాలని నోటీసులు అందజేత

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 14 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తా నుండి వాసవి ప్రైవేట్ పాఠశాల వరకు గల వ్యాపారస్తులు తమ దుకాణాల ముందు డ్రైనేజీ పై నిర్మించుకున్న నిర్మాణాలను తొలగించాలని గురువారం మున్సిపల్ అధికారులు వ్యాపారస్తులకు నోటీసులు అందజేశారు. వారం రోజుల్లోగా డ్రైనేజ్ పై నిర్మాణాలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది సతీష్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.



# సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

## రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు





**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 14 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ గ్రామీణ మండలం సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి సిద్దాపూర్ రిజర్వాయర్ ను ఉద్దేశించి పోచారం మాట్లాడుతూ రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి బాన్సువాడ నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారితం.నియోజకవర్గంలో 70,670 కుటుంబాలు ఉంటే అందులో 66,670 మంది రైతులు.అంటే 90 శాతం రైతు కుటుంబాలు.బాన్సువాడ నియోజకవర్గంలో మొత్తం లక్షా యాబై వేల ఎకరాల సాగు భూమి ఉన్నది.ఇందులో లక్ష ఎకరాలు నిజాంసాగర్ ఆయకట్టులో ఉన్నది. సిద్ధాపూర్ రిజర్వాయర్ నా ఆశయం,ఈ ప్రాంతంలోని 14,000 ఎకరాల మెట్ట భూములకు పుష్కలంగా నీళ్ళు అందాలి. ఆర్థికంగా రైతులు స్థిరపడాలని నా కల.భవిష్యత్తులో సిద్ధాపూర్ రిజర్వాయర్ అయకట్ట సస్యశ్యామలంగా ఉండాలి అనేది నా ఉద్దేశ్యం రూ. 200 కోట్ల రూపాయల వ్యయంతో,ఒక టిఎంసి కెపాసిటీ తో నిర్మిస్తున్నాం.రిజర్వాయర్ కట్టతో పాటుగా పొలాలకు నీళ్ళందించే కుడి, ఎడమ కాలువల పని కూడా త్వరిత గతిన పూర్తి చేయాలి భవిష్యత్తు తరాల రైతులు సాగునీటికి ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకోవాలి గిరిజనులు,మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని కష్టపడి సిద్ధాపూర్ రిజర్వాయర్ కట్టిస్తున్నాము.

# సర్వేలో భాగంగా ప్రతి ఒక్క ఇంటిని కవర్ చేసే విధంగా చూడాలి

**-ప్రతి సూపర్వైజర్ ప్రతిరోజు 10 సర్వే ఫారం లు వెరిఫై చేయాలి-సమగ్ర ఇంటింటి సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను పర్యవేక్షించాల్సిన బాధ్యత సూపర్వైజర్లదే-నవంబర్ 26వ తేదీ లోపు సర్వే పూర్తి కావడం లక్ష్యంగా పనిచేయాలి**

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**







**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 తెలంగాణ పత్రిక** వనపర్తి జిల్లా సమగ్ర ఇంటింటి సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లను పర్యవేక్షించాల్సిన బాధ్యత సూపర్వైజర్లదేనని,ప్రతి సూపర్వైజర్ పది సర్వే ఫారంలు తప్పకుండా వెరిఫై చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సమగ్ర ఇంటింటి సర్వే అంశంపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి తహసీల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను పర్యవేక్షించాల్సిన బాధ్యత సూపర్వైజర్లదే అన్నారు.ప్రతి సూపర్వైజర్ ప్రతిరోజు 10 సర్వే ఫారం లు వెరిఫై చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఫారం పై సూపర్వైజర్ వెరిఫై చేసినట్లుగా సంతకం ఉండాలన్నారు.సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు తప్పులు చేయకుండా ప్రతి ఒక్క ప్రశ్నకు కరెక్ట్ గా పూరించేలా సూపర్వైజర్లు బాధ్యత తీసుకోవాలన్నారు.కొత్త కాలనీలు ఏవైనా ఉంటే వాటికి కూడా ఎన్యుమరేటర్ బ్లాక్ నెంబర్ ఇచ్చి అక్కడ కూడా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.సర్వేలో భాగంగా ప్రతి ఒక్క ఇల్లు కవర్ కావాలని చెప్పారు. నవంబర్ 26వ తేదీ లోపు సర్వే పూర్తి కావడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య,ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ వెలిజర్ల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

## విద్యార్థుల బంగారు భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుంది



**తెలంగాణ పత్రిక** /షాద్ నగర్ వెలిజర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, "విద్యార్థుల బంగారు భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దబడుతుందని" అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు తమ సిగ్గు తొలగించి, స్వేచ్ఛగా మాట్లాడే తత్వాన్ని చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని సూచించారు.విద్యార్థులు వినూత్న వేషధారణలో పాల్గొని తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరూ తమ ప్రతిభను వెలికి తీయడంలో స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో సహకారంగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే, తల్లితండ్రులు తమ పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించడం ద్వారా, వారు చేసే చిలిపి చేష్టలు ఉపాధ్యాయులకు ఎంత కష్టంగా ఉంటాయో అర్థం చేసుకున్నట్లు చెప్పారు. వేషధారణలో ప్రిన్సిపాల్గా చరణ్, డీఈవోగా ఎం. అభిరామ్, ఎం.ఇ.ఓగా నాగేశ్వరి, కలెక్టర్గా నందిని, ఆర్.జె.డి.గా పవన్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్గా తరుణ్, విద్యాశాఖ మంత్రి శ్రావణి ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుఖేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం



**మందమర్రి, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):-**ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కొనసాగుతూ ప్రజలకు సేవలు అందిస్తున్న పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని గురువారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి పట్టణ పాత్రికేయులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్ లు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలకు పైగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ సమాజానికి సేవలు అందిస్తున్నామని అన్నారు. నిరుద్యోగుల మైన తాము సొంత నివాసాలు లేక అద్దె ఇళ్లలో కొనసాగుతూ దుర్భర జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. కనీస నివాసం లేని నిరుపేద కుటుంబాలకు ఇంటిని అందజేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా ప్రతి పాత్రికేయ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు, ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పాత్రికేయులు బూర్ల రాజ్ కుమార్, రామోజు సంతోష్, చిలుక సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి



**హుజురాబాద్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట మండలంలో కోరపల్లి గ్రామంలో బిజెపి ఆన్లైన్ సభ్యత్వం మరియు క్రియాశీల సభ్యత్వం నమోదు వర్క్ షాప్ కార్యక్రమంపై మాట్లాడుతూ కార్యకర్తలు సభ్యత్వం చేయడంలో ముందున్నారని ఇది ఉత్సాహంతో ఉంటే రానున్న సర్పంచి, ఎంపీటీసీ ఎన్నికలలో స్థానికులు గెలుపు కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టి సారించారని అందుకు అనుగుణంగా కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే గెలుపు నల్లేరు మీద నడికే అని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, జమ్మికుంట మండల సభ్యత ఇంచార్జ్ ఆకుల రాజేందర్ మరియుమాజీ జెడ్పిటిసి, బిజెపి నాయకులు శ్రీరామ్ శ్యామ్ లు మాట్లాడుతూ కార్యకర్తల సంఘటన శక్తిగా కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తీసుకెళితే ప్రతిపక్ష పార్టీలకు స్థానం ఉండదని వారన్నారు.తదనంతరం 300 పైన సభ్యత్వం చేసిన కార్యకర్తలైనటువంటి మేడిపల్లి సమ్మయ్య, పుల్లూరు ఈశ్వర్, రుద్రవరం శివానంద చారి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, శ్రీరామ్ శ్యామ్, పుల్లూరు ఈశ్వర్, కనబోయిన సమ్మయ్య, మేడిపల్లి సమ్మయ్య, తోడి గణేష్, పుట్టాల మల్లేష్ ,గుడ్ల రాజ్ కుమార్, బండారి శ్రీనివాస్, దుగ్గల రవి, రుద్రవరం సదాశివచారి, మల్లేశం, తిరుపతి, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సహకార వారోత్సవాలు



**హుజురాబాద్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో జోహార్ లాల్ పుట్టినరోజు సందర్భంగా71వ అఖిలభారత సహకార సంఘాల వారోత్సవాలను సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ఆద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఏడు రంగుల సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ పొన్నగంటి సంపత్ మాట్లాడుతూ ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నాయన్నారు. వ్యవసాయ సహకార సంఘాలు దేశంలోని మొత్తం వ్యవసాయ రుణ పంపిణీలో 36శాతం నిర్వహిస్తున్నాయని తెలిపారు. అవసరమైన వస్తువుల సేకరణ పంపిణీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. రైతులకు వంటలకు సంబంధం లేకుండా పంట రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, సొసటి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు 24 మంది క్రీడాకారులు ఎంపిక..



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 14**టైక్వాండో క్రీడాకారులు ఈనెల 16, 17న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగునున్న టైక్వాండో 38 వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలకు అమెచ్యూర్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో 24 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని తెలిపారు.గురువారం వినాయక్ నగర్ లో గల బస్వగార్డెన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య మాట్లాడుతూ.. క్రీడాకారుల తల్లిదండ్రులకు ఒలంపిక్ గుర్తున్న టైక్వాండో సంఘం కేవలం ఒకటే నిజామాబాద్ బసవగార్డెన్ మాస్టర్ మనోజ్ కుమార్ గుర్తింపు ఉన్న సంగం కావున క్రీడాకారుల తల్లిదండ్రులు వేరే తైక్వాండో సంఘాలు కరెక్ట్ కావని పిల్లలు నష్టపోతారని తల్లిదండ్రులకు తెలిపారు.ప్రతిరోజు టైక్వాండో క్రీడను క్రీడాకారులను రాష్ట్రస్థాయి ,జాతీయ స్థాయికి మెడల్స్ తెచ్చిన క్రీడాకారులను అలాగే కోచ్ మాస్టర్ మనోజ్ ను అభినందించారు. మన నిజామాబాద్ కి ఇంకా ఎన్నో పథకాలు తీసుకురావాలని సూచించారు.

# టిజిపిఎస్ గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా పగడ్బందీగా నిర్వహించాలి

**జిల్లాలో 9 కేంద్రాల్లో పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు 2173.**
**అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి.**
**అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రం కు రావాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**ములుగు నవంబర్14 తెలంగాణ పత్రిక** (ములుగు జిల్లా ప్రతినిధి )టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో టిజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంటల్ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు తో కలసి ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు .ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 7 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరువుతున్నట్లు తెలిపారు. 9 మంది పరిశీలకులు, చీఫ్ సూపరింటెండెంట్స్ 9, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 3 , డిపార్ట్మెంటల్ అధికారులు 10, ఇన్విజిలేటర్లు, ఫ్లోర్ ఇన్విజిలేటర్లు 120 లను నియమించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పోలీస్ ఎస్కార్ట్ భద్రతతో తరలించడానికి క్లోస్డ్ వాహనాలు ఏర్పాటుతో పాటు ఇద్దరినీ రూటు అధికారులను నియమించామని తెలిపారు. 8 మంది దివ్యాన్గ అభ్యర్థులు పరీక్ష కు హాజరవుతున్నారని వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారిని స్క్రైబ్స్ గనియమించనున్నట్లు తెలిపారు. దివ్యాన్గులకు ప్రత్యేక గదిని కేటాయించాలని, వారికి అదనంగా 50 నిమిషాలు సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారు.పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. ప్రతి 30 నిమిషాలకు బెల్ కొట్టాలని, ముగింపుకు 5 నిమిషాల ముందు వార్నింగ్ బెల్ కొట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలన్నారు. అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని వైద్యాధికారికి సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను నిశిత పరిశీలన తదుపరి అనుమతించాలని, తనిఖీ కొరకు పురుషులకు, మహిళలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం ముందర, చీఫ్ సూపరింటెండెంట్ హాలు, పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతి అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి వ్యర్ధాలు, పేపర్లు లేకుండా పరిశుభ్రం చేయాలని అన్నారు. ప్రశాంత వాతావరణం కోసం అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, అలాగే పరీక్షా కేంద్రం పరిసరాల్లోని జిరాక్స్ కేంద్రాలను మూసేయ్యాలని సూచించారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచాలన్నారు.అనంతరం ఏర్పాట్లు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.తేది 17.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష ( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు), సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ -2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని, తేది 18.11.2024 న ఉదయం 10. 00 గంటలనుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష( పరీక్షా కేంద్రం గేట్లు



ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షలు సజవుగా,ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరు అని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో %×ణ% కార్డ్ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలి. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే వ్రాయాలి. సెల్ఫోన్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఈ సమావేశం లో ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం,కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ శివ కుమార్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### మిడ్ మానేరులో చేపల విడుదల

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,14)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఈ రోజు ముఖ్య మంత్రి సహాయనిది చెక్కుల పంపిణి చేయడం జరిగింది ముఖ్య అతిథిగా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆధ్వర్యంలో చెక్కుల పంపిణిచేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పేదలకు ఆసుపత్రి లో లక్షల రూపాయలు ఖర్చులు అవుతున్నాయని ఆసుపత్రి లో ఖర్చుల పాలిపోయే వాళ్ళ కోసం ముఖ్యమంత్రి సహాయనిది నుండి వాళ్లకు ఇబ్బంది కలగకుండా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి కొంత డబ్బును ఇవ్వడానికి మొదలు పెట్టిన కార్యక్రమం ఇందులో భాగంగా ఈ రోజు బోయినిపల్లి మండలం లోని అన్ని గ్రామాలకు సంబందించిన 152 చెక్కుల సంబందించిన ముప్పైముడు లక్షల నలభై నాలుగు లక్షల ఐదు వందల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అనంతరం కోదురుపాక మిడ్ మానేర్ కు వెల్లి మిడ్ మానేర్ లో 94,000 వేలకు పై చిలుకు చేపలను మిడ్ మానేర్ నీటిలో వదలడం జరిగింది అలాగే మండల కేంద్రం లోని గ్రామాల కు చెందిన మత్స్యకారులకు చేప పిల్లలను అందజేశారు ఈ కార్యక్రమం లో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు బొప్పరి రాంభద్రం, ఎమ్మార్వో కే నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల,రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



బోయిని ఏలేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, డైరెక్టర్ కోట్టేపల్లి సుధాకర్, నాయకులు పెండాల శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిపల్లి లచ్చయ్య. నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లోని టిఎంఆర్ పాఠశాల మరియు జూనియర్ కాలేజీ బాలుర విభాగంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారులి

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్ 14. (తెలంగాణ దినపత్రిక)నర్సాపూర్:** స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాన మంత్రి శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని, తెలంగాణా మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కాలేజీ బాలుర విభాగంనర్సాపూర్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శ్రీమతి షేక్ నసీమ గారు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి మరియు విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి నసీమ మాట్లాడుతూ, విద్యార్థులు మంచి పౌరులుగా తీర్చదిద్దుకుని సమాజానికి మరియు దేశానికి సేవ చేయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రమాణం చేయించారు, వారు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచి పాఠశాల



ఆవరణలో నియమం, గౌరవాన్ని పాటించాలని సూచించారు. ఈ వేడుక ముగింపు సమయానికి, బాలల దినోత్సవ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, తమ ఉపాధ్యాయులు అందించిన విలువలను అనుసరించి, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ వేడుక పండిట్ నెహ్రూ ఆశయాలను పునరుద్ధరించి, విద్యార్థులను వారి భవిష్యత్తులో ఉత్తమత సాధనకు ప్రేరేపించిన ఒక గుర్తుండిపోయే కార్యక్రమముగా నిలిచింది.

## కోమటిపల్లి లో ఘనంగా బాలల దినోత్సవం..

### ఎన్ఎంఎంఎస్ విద్యార్థులకు సామాగ్రి వితరణ

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 14:**మండలంలోని కోమటిపల్లి హైస్కూల్లో ఇంచార్జ్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బాలల దినోత్సవం గురువారం ఘనంగా జరుపుకున్నారు. దీనికి ఎపిపిసి చైర్మన్ కొట్టం చామంతి యాక మూర్తి హాజరై గణిత ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్ శిక్షణలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..స్టూడెంట్స్ కు టాలెంట్ పరీక్షలకు ప్రిపేర్ చేయడం అభినందనీయమ అని నరేందర్ సార్ ను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి తాను అందజేయనున్నట్లు ప్రకటించారు.



వంట ఏజెన్సీ మేరుగు శైలజ,పొన్నం ఉమలను టీచర్స్ అభినందించారు .కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్,దామెరుప్పుల దయాకర్, రుద్రపాటి రాజయ్య మద్ది మాధవ్,బలరాం, పి ఈ టి ఎల్పుకొండ మధుకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో 'వేప రావి వృక్షాలకు' కళ్యాణ మహోత్సవం

**ఉసిరి చెట్టు కింద భోజనాలు చేశారు**
**కార్తీక మాస పౌర్ణమి,సందర్భంగా పిండి ప్రమిద దీపాలు వెలిగించుట**

**పెబ్బేరు నవంబర్14 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో కార్తీక మాసం చతుర్దశి తిథి ని పురస్కరించుకొని బాలరాజు, కవిత దంపతులు,శంకర్,లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో గురువారం పెబ్బేరు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వేప, రావి వృక్షాలకు నిర్వహించిన కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది.ఆలయ అర్చకులు కిట్టు స్వామి అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.అనంతరం ఆలయంలోని ఉసిరి చెట్టు కింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు.అదే విధంగా



మహిళలు కార్తీక మాసం సందర్భంగా పిండి ప్రమిదలతో దీపాలు వెలిగించారు.మధ్యాహ్నం ఉసిరి చెట్టు కింద వన భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో అరవైశ్య సంఘం సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీర్కూర్ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గా దుర్గం శ్యామలహో శ్రీనివాస్

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 14 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మార్కెట్ యార్డ్ కు పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రాష్ట్రంలో 114 మార్కెట్ యార్డుకు పాలకవర్గాలను నియమించింది. బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా నర్సుల్లాబాద్ మండలంహొదుర్కి గ్రామానికి చెందిన మాజీ మండల అధ్యక్షురాలు, తాజా మాజీ సర్పంచ్ దుర్గం పల్లి శ్యామలకు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.బీర్కూర్ మండలానికి వైస్ చైర్మన్ పదవి దక్కింది. వాస్తవానికి ఉమ్మడి బీర్కూర్ మార్కెట్ యార్డ్ రొటేషన్ పద్ధతిలో ఒక టర్మ్ నర్సులాబాద్కు, మరొక టర్మ్ బీర్కూర్ కు చైర్మన్ పదవి కేటాయించవలసి



ఉంటుంది. గతంలో నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామానికి చెందిన పెరిక శ్రీనివాస్ ఆయన సతీమణికి, రెండోసారి పెరిక శ్రీనివాస్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు ఇచ్చారు,మూడవసారి బీర్కూర్ కు చెందిన మల్లాపూర్ వాసి ద్రోణవల్లి అశోక్ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించారు.ఈయన నాలుగేళ్లు మార్కెట్ కమిటీగా చైర్మన్గా పనిచేశారు.రెండు సార్లు బీర్కూరు మండలం నుంచి ద్రోణవల్లి అశోక్ మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేయడంతో,ఈసారి మళ్లీ నసుల్లాబాద్ మండలం చెందినదుర్కి గ్రామానికి చెందిన శ్యామలకు దక్కింది.త్వరలో అధికారికంగా పాలకవర్గాన్ని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించనున్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో జవహర్లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవం వేడుక

**పెబ్బేరు, నవంబర్14( తెలంగాణ పత్రిక)**భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణవేణి పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలను బోధించారు.పలువురు దేశ, జాతీయ నాయకుల వేషధారణతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ... విలువలతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులంతా భావితరాలకు వారి తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు




ఫారుక్,రామకృష్ణ,హరీష్ ,పిఈటి అనిల్,తిరుమలేష్,పద్మ,శశికళ ,సల్మా,ప్రవళిక,తేజ,జ్యోతి,మానస,మహాలక్ష్మి,అంకిని, కల్పన మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనెహ్రూ జన్మదిన వేడుకలు

**హుజూరాబాద్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)**గురువారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట నందు 14-11- 2024 పండిట్ శ్రీ జవహర్ లాల్ నెహ్రూ జనాదినాన్ని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సంద్భంగా నెహ్రూ ఆశయాలను, వారు భారతదేశ అభివృద్ధికి చేసిన కృషిని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. గంగాధర్ ఎన్ ఎస్ ఎస్ పో. యం. శ్రీధర్ మరియు కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## డ్రైనేజీపై నిర్మాణాలను తొలగించాలని నోటీసులు అందజేత

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 14 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తా నుండి వాసవి ప్రైవేట్ పాఠశాల వరకు గల వ్యాపారస్తులు తమ దుకాణాల ముందు డ్రైనేజీ పై నిర్మించుకున్న నిర్మాణాలను తొలగించాలని గురువారం మున్సిపల్ అధికారులు వ్యాపారస్తులకు నోటీసులు అందజేశారు.వారం రోజుల్లోగా డ్రైనేజ్ పై నిర్మాణాలను తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది సతీష్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.



## వారోత్సవాల లో భాగంగా జెండాను ఆవిష్కరించిన నాప్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 14..రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా గంభీరావుపేట సహకార సంఘా జండా ఆవిష్కరణను నాప్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ఆవిష్కరించారు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సహకార సంఘా వైస్ చైర్మన్ డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు సహకార సంఘ అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు



# బాలల ఈ సమాజానికి అమూల్యమైన సంపద,

## వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి.జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్

**ములుగు నవంబర్14 తెలంగాణ పత్రిక** (ములుగు జిల్లా ప్రతినిధి )గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జిల్లా సంక్షేమ అధికారి శిరీష అధ్యక్షతన జాతీయ బాలల హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలు ఈ సమాజానికి అమూల్యమైన సంపద అని,వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలనీ, అప్పుడే సమాజంలో బాలల పైన హింస తగ్గే అవకాశం ఉంది అని అన్నారు. బాల బాలికలు ఎలాంటి వివక్షకు గురికాకుండా చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.ములుగు జిల్లా మారుమూల ప్రాంతమైనప్పటికీ ఇక్కడి పిల్లలు చక్కగా చదువుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. అనంతరం ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ బాల బాలికలు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఎదగాలని, ఈ సమాజం లో ఉన్న మూఢ కట్టుబాట్లను చేరిపివేసి సమాజం లో ఉన్నతంగా అభివృద్ధి చెందాలని సూచించారు.బాలల తమ హక్కుల పైన అవగాహన కలిగి ఉంటే తద్వారా చట్టపరమైన సహకారాన్ని పొందడానికి వీలుంటుందని అన్నారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి . శిరీష మాట్లాడుతూ జిల్లా లో ఉన్న పిల్లలంతా సమ్మక్క సారలమ్మ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ధైర్యంతో సమాజం లో ఎదగాలని అన్నారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ మాట్లాడుతూబాలల పరిరక్షణ విభాగము జిల్లా మరియు చైల్డ్ హెల్ప్ లైన్ లో ఆధ్వర్యం లో జిల్లాలో అందిస్తున్న బాలల రక్షణ సేవలను గురించి వివరించారు.అనంతరం ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా నుండి జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులను విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చిన్నారులు తమ మాట,ఆట, పాటలతో కార్యక్రమాన్ని



హోరెత్తించారు.ఆ తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యం లో రూపొందించిన బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో సీడీపీవో లు జి.మల్లీశ్వరి, ఈపి ప్రేమలత, ధనలక్ష్మి బాల సదనం సూపరింటెండెంట్ సుమతి, సూపర్వైజర్ రమాదేవి, డిసిపియు సి హెచ్ ఎల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని కన్వీనర్ గా బాలాజీ రావు



**తెలంగాణ పత్రిక నవంబర్ (14)** వట్టి పల్లి సంగారెడ్డి తెలంగాణ ఆధ్వర్యంలో వట్టిపల్లి మండల నూతన కమిటీ వేయడం జరిగింది ఈ కమిటీలో పూజ శ్రీ సర్వేశ్వర అంబిక శివయోగి స్వామి జీ, తెలంగాణ రాష్ట్ర హిందూ వాహిని సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వట్టిపల్లి మండలం యొక్క కార్యకర్తలు పాలుగొన్నారు మండలాల, గ్రామాల, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వట్టిపల్లి మండల కన్వీనర్ బాలాజీ రావు,కో కన్వీనర్ లు వంశీ కృష్ణ రెడ్డి,రమేష్,సుధాకర్ రెడ్డి అదేవిధంగా యువ ఆయామ్ ప్రముఖ్ గా వీరేశం ,బోధన ప్రముఖ్ గా వెంకట్ యాదవ్ ,సంపర్క ప్రముఖ్ గా వీరారెడ్డి, సమాచార సేకరణ ప్రముఖ్ గా మధుసూదన్, మొత్తం 20 మంది తో కమిటీ వేయడం జరిగింది మా పై నమ్మకం ఉంచి మాకు ఈ పదవిని అప్పగించినందుకు అధికార దుర్వినియోగం చేయకుండా నా బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని బాలాజీ రావు చెప్పుకొచ్చారు

# బ్యాంకర్లు వార్షిక రుణ లక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ నవంబర్ 14,తెలంగాణ పత్రిక** 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక లక్ష్యాలను సాధించే దిశగా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ సమన్వయకర్త సుర్జిత్ కార్తికేయన్, ఎస్. ఎల్. బి. సి. కన్వీనర్ శ్రీహరి లతో కలిసి ద్వితీయ త్రైమాసిక సమావేశానికి హాజరై బ్యాంకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన రుణ లక్ష్యాన్ని సాధించే దిశగా బ్యాంకర్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజీలు 100 శాతం పూర్తి చేసే విధంగా బ్యాంకర్లు, సెర్ప్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి స్వనిధి, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ముద్ర, స్టార్టప్ ఇండియా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి కల్పించే విధంగా రుణ మంజూరుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కార్పొరేషన్, గిరిజన సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలలో రాయితీ నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని, అసంఘటిత రంగాల వారు ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి బ్యాంకు శాఖలు 4 నాలుగు గ్రామాలను దత్తత తీసుకోవాలని, ఆయా గ్రామాలలో ఆర్థిక అక్షరాస్యత కల్పన పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాల లక్ష్యం 1 వేయి 621 కోట్ల రూపాయలు కాక ఇప్పటి వరకు 929 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, మిగిలిన లక్ష్యాన్ని ఆర్థిక సంవత్సరం లోగా పూర్తి చేయాలని తెలిపారు. నాబార్డు క్రింద రైతులకు డైరీ ఫామ్ లు, చేపల పెంపకం



ఇతర ప్రత్యామ్నాయ ఆదాయం వైపు ఆకర్షించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నందున అర్హులైన లబ్ధిదారులకు ఆయా పథకాల ఫలాలు అందే విధంగా జిల్లాలో అమలుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజియన్ అధికారులు, లీడ్ డిస్టిక్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, బ్యాంకు మేనేజర్లు, సెర్ప్, మెప్మా అధికారులు, డి. డి. ఎం. లు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్



నర్సంపేట నవంబర్14( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దుగ్గొండి మండలంలోని రెబల్లె గ్రామంలో ఇటీవల మరణించిన కీ"శే"మేరుగు వనమ్మ గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, మండల నాయకులు బండారి ప్రకాష్ , నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ నాయకులు డ్యాగం శివాజీ , మైనర్ ,మాజీ ఉప సర్పంచ్ ఓదెలు , పిడుగు కుమారస్వామి ,శ్రీరామ్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ రాస్తారోకోకు దిగిన రైతులు...

- భైంసా -నిర్మల్ రహదారిపై రాస్తారోకో చేసిన అబ్దుల్లాపూర్ గ్రామస్తులు...
- భైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి హామీతో నిరసన విరమణ



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 14 తెలంగాణ పత్రిక):** పంట చేతికొచ్చి 45 రోజులు కావస్తున్న ధాన్యం కొనుగోలు చేయకపోవటంతో ప్రభుత్వ తీరుకు నిరసనగా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన రైతులు గురువారం రాస్తారోకోకు దిగారు. నిర్మల్ – భైంసా రహదారి పై అర్లీ ఎక్స్ రోడ్డు వద్దకు ఉదయం 10 గంటలకు చేరుకొని రాస్తారోకో నిర్వహించారు. దీంతో వందలాది వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 40



రోజులు గడిచినా ధాన్యం తూకం వేయడం లేదని, తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లుకు పంపినా తాలు, తప్ప ఉందనే సాకుతో మిల్లర్లు ధాన్యాన్ని దింపుకోవడం లేదని అన్నారు. క్వింటాలు ధాన్యానికి అదనంగా ఏడుకిలోలు ఇచ్చినా మిల్లర్లు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నుంచి స్పష్టమైన హామీ వచ్చేంత వరకు కదిలేది లేదని రైతులు భీష్మించుకూర్చున్నారు. దీంతో విషయం తెలుసుకొని స్పందించిన భైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యను తెలుసుకుని తక్షణమే రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసనను విరమించారు.

# కేంద్ర ప్రభుత్వం 2025లో నిర్వహించే జనగణలో బీసీ కులగనన చేపట్టాలి

## బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రధాని మోడీకి పోస్ట్ కార్డుల పంపిణీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):-** కేంద్ర ప్రభుత్వం 2025లో నిర్వహించే జనగణలో బీసీ కులగనన చేపట్టాలని బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న పోస్ట్ ఆఫీస్ లో ప్రధాని మోడీకి పోస్ట్ కార్డులు పంపించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ పై దేశవ్యాప్తంగా చర్చ ప్రారంభమైందని, జనగణ పట్టికలో 34 కాలలు ఉన్నాయని కుల గణన చేస్తే అదనంగా ఇంకొక కాలం మాత్రమే చేరుతుందని దీనికి రూపాయి కూడా ఖర్చు కాదని ఒక కాలం పెట్టడానికి అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం దేశంలోని 85 కోట్ల మంది బీసీలను ఎలా అభివృద్ధి చేస్తుందని అన్నారు. జనగణలో కుల గణన భాగంగా చేస్తే బీసీలకు విద్య, ఉద్యోగులతో పాటు స్థానిక సంస్థలలో ప్రస్తుతం కొనసాగుతున్న రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందని భయంతో కేంద్ర ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. అలాగే కొత్తగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ ముందుకు వస్తుందని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జనగణకు అలాగే కులాల వారి జనగణ ప్రక్రియకు వెనకబడుతుందని భావిస్తుందని, బీసీల కులాలకు ఇవ్వాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వకుండా ఎన్ని రోజులు దాటవేస్తారని అన్నారు. స్వాతంత్రం వచ్చిన 78 సంవత్సరాలు దాటిన 60 శాతం జనాభా కలిగిన బీసీలకు



రిజర్వేషన్లు కేటాయింపులో అన్యాయం స్పష్టంగా కనిపిస్తుందని, అలాగే బీసీ కులగనకు దేశంలో గుర్తింపు పొందిన 27 రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు ఇవ్వడం జరిగిందని అన్నారు. 10 రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీల కులగననపై నిర్లక్ష్యం అవలంబిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా తమ ఆకాంక్షను గుర్తించి కులగనన చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి ప్రభుత్వానికి బీసీల సమాజం ముందు దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, సాగపురి భీమ్సేన్, రమణాచారి, కీర్తి బిక్షపతి, బండ సతీష్, అంకం సతీష్, ఆరేంద్రుల రాజేశం, అందే సంతోష్, బోడెంకి కుమార్, కే సురేందర్ చారి, బాలాజీ, వంశీ గోలివాడ తదితరులు పాల్గొన్నారు

# సర్వే గడువు పెంచాలి...?

## పీ ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 14( తెలంగాణ పత్రిక)**సమగ్ర ఇంటింటి సర్వే జరుగుతున్నందున సర్వే గడు పెంచాలని మరియు అధికారుల వేధింపులు తగ్గించాలని టిఆర్టియు జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశారు అనంతరం జిల్లా అధ్యక్షులు బద్రీనాథ్ మాట్లాడుతూ సమగ్ర ఇంటి సర్వే చేయడానికి గాను ప్రతి కుటుంబానికి 75 ప్రశ్నలు అడిగిసమాచారం తీసుకోవడంలో 45 నిమిషాలకు పైగా సమయం పడుతుందని మరియు సూపర్వైజర్ ఉన్నతాధికారులు పర్యవేక్షణ మరియు బెదిరింపు అధికంగా ఉన్నందునరేటర్లు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి ఒక రోజులో 10 కన్నా ఎక్కువ కుటుంబాలు సర్వే తప్పులు దొరలే అవకాశం ఉందన్నారు సర్వే చేయు ఎ న్యూమారేటర్ల సంఖ్యను పెంచి వారికి ఇండ్ల సంఖ్యను తగ్గించాలన్నారు. మెడికల్ గ్రౌండ్స్ లోని ఉపాధ్యాయులను సర్వే నుండి మినహాయించాలని మరియు ఎన్యుమారేటర్లకు అత్యవసర పరిస్థితుల్లో క్యాజువల్ లీవ్స్ అనుమతించాలన్నారు అలాగే శుక్రవారం కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా ఉపాధ్యాయులను సర్వే నుండి మినయించాలని తెలిపారు. కులగణన సర్వే గడువును పెంచాలని ఈ సందర్భంగా బద్రి నారాయణ డిమాండ్ చేశారు.



# బాల సదన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం లో పాల్గొన్న జిల్లా ఎస్పీ

## -సింధు శర్మ ఐపిఎస్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14. తెలంగాణ పత్రిక**గురువారం జిల్లా ఎస్పీ భారత మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ బాలసదన్ పిల్లలతో కామారెడ్డి జిల్లా గర్ల్స్ హైస్కూల్లో బాలల దినోత్సవం జరుపుకున్నారు ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్ హాజరయ్యారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలసదన్ పిల్లలచే స్వయంగా ఎస్పీ కేక్ కట్ చేయించడం జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా నృత్యం, విజ్ఞానం, సృజనాత్మక రచన, ఆటలు, పాటలు లాంటి విభాగాల్లో ప్రతిభ కనబరచిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.ఉన్నత లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివితే సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ విధ్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అకాంక్షించారు. అనంతరం జిల్లా గర్ల్స్ హైస్కూల్లో జరుగుతున్న టీచర్స్ డే ప్రోగ్రాం లో పాల్గొని జిల్లా ఎస్పీ స్వయంగా షీ టీం,100 డైల్, సైబర్ క్రైమ్ గురించి అడిగి తెలుసుకొని వాటి ప్రాధాన్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, జడ్పీ సి.ఈ. ఒ., జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, కామారెడ్డి ఎస్. హెచ్. ఓ. చంద్రశేఖర్ రెడ్డి,బాల సదన్ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

# బిజెపి సంస్థాగత ఎన్నికలకు సిద్ధం కండి

## కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి

తెలంగాణ పత్రిక /షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వ్ కార్యక్రమం భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో, మండల సభ్యత్వ ముఖ్యుడైన చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన మండల క్రియాశీల సభ్యుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి, మాట్లాడుతూ, "బిజెపి సభ్యత్వ నమోదు పూర్తవుతున్న సందర్భంగా, గ్రామాల్లో బూత్ కమిటీలను నిర్మించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కఠినంగా పనిచేయాలి" అని అన్నారు.మరియు, "భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఎదిగింది, నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోంది. ప్రపంచ దేశాలకు భారత్



దిక్సూచిగా మారుతున్నది" అని అన్నారు.భూపాలచారి క్రియాశీల సభ్యత్వం పొందాలనుకునేవారు త్వరగా సభ్యత్వ నమోదు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్, బలవంత రెడ్డి, ఈసరి సత్యనారాయణ, పసుపుల ప్రశాంత్, సత్యనారాయణ రెడ్డి, బోయ అశోక్ శ్రీనివాస్, యాదయ్య, మల్లేష్, సురేష్, రవి, గోపాల్, సత్యం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నగర్ నరసింహస్వామి ఆలయంలో చోరీకి యత్నం...

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):** మండలంలోని నగర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి మరియు జగదాంబ ఆలయంలోని హుండీని గ్రామానికి చెందిన మీసాల ఎల్లా గౌడ్ అనే వ్యక్తి బుధవారం రాత్రి పగలగొట్టి దొంగతనానికి యత్నించాడని గురువారం ఆలయ పూజారి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడంతో ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# రోడ్డు మధ్యలో పైపులు పగిలి రోడ్డుపై వృధాగా పోతున్న నీళ్లు

## - పగిలి చాలా రోజులు అవుతున్న పట్టించుకోని అధికారులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,14)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామం లో పెరుక రవి ఇంటి పక్కన దంబార్ రోడ్డు పై గ్రామపంచాయతీ నల్లాలకు సంబందించిన పైపులైన్ రోడ్డు మధ్యలో పగిలి నీళ్లు రోడ్డు వెంబడి వృధాగా పారుకుంటూ వెళ్లడం జరుగుతుంది వృధాగా పోయే నీళ్లలో నుండి ఆటోలు, లారీలు, స్కూల్ బస్సులు, ద్విచక్రవాహనాలు, వందల సంఖ్యలో నడుస్తాయి. గ్రామపంచాయతీ నల్ల బంద్ చేసాక తిరిగి ఇవ్వే నీళ్లు మళ్ళీ అదే పైపుల గుండా మళ్ళీ నీళ్లు పెట్టినప్పుడు ఇండ్లలోకి వెళ్లి ప్రజలు ఆ నీటిని వాడడం వల్ల రోగాలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి తక్షణమే దీనిని సరిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కోరేం గ్రామం లో మీకోసం ప్రోగ్రాం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 14) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామంలో ఈ రోజు సాయంత్రం మీకోసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఇట్టి ప్రోగ్రాంకు వేములవాడ రూరల్ సిఐ హాజరైనారు ఇట్టి మీకోసం ప్రోగ్రాం నందు 100 డయల్ గురించి షీ టీం గురించి సైబర్ నేరాల గురించి రోడ్డు యాక్సిడెంట్ ల గురించి మరియు దొంగతనాల గురించి కోరేం గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ సీఐ, బోయినిపల్లి ఎస్ ఐ కోరేం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



నర్సాపూర్ ప్రతినిధి. నవంబర్. 14. (తెలంగాణ దినపత్రిక)పేద విద్యార్థిని విద్యార్థులకు సగర రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు మర్క సురేష్ నవీన దంపతుల సహకారం తో గురువారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కౌడిపల్లి మండలం వెలమ కన్నలోని అంగన్వాడి కేంద్రం 1,2లో చదువుకునే 35 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. సగర సంగం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి రవి సాగర్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయంగా సగర సంగం ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్నా గ్రామస్తులు సాయి నరేష్ ప్రభు మాలేషం , అంగన్వాడి టీచర్లు ప్రవళిక, అఖిల,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పశు వైద్య శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసు కోవాలి

తెలంగాణ పత్రిక నవంబర్ 14 ఝరసంగం మండల పరిధిలోని చిలమామిడి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ , డి డి.స్ . కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యం లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఝరసంగం మండల పశు వైద్యాధికారి డా. హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం వల్ల ఆడ దూడలు పుట్టేలా చేసి పాడి రైతులు ఆదాయం పొందాలి, గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలి పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేసుకోవాలని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్ధక శాస్త్రవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలి అందుకోసం పోషకాలు గల మేత దానా , మినరల్ మిక్చర్ పశువులకు అందించాలి అని అన్నారు ఈ శిబిరం లో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్రిమ గర్భధారణ, దూడలకు నట్టల నివారణ చేసారు పాడి రైతులకు మినరల్ మిక్చర్ పంపిణీ చేసినారు ఈ



కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య మరియు %గాూ% శివ కుమార్ , కృష్ణ, రాములు గోపాలమిత్ర లు రమేష్, శ్రీకాంత్ శివకుమార్ అశోక్ , శ్రీనివాస్ మరియు 80 పాడి రైతులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ ఎన్నిక

మెట్టుపల్లి, 14,నవంబర్, ( తెలంగాణ పత్రిక ). మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఈరోజు నూతన పాలకవర్గ చైర్మన్ గా కూన గోవర్ధన్ బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గ చైర్మన్ కూన గోవర్ధన్ కార్యాలయంకు రాగా వ్యవసాయ కమిటీ కార్యదర్శి ఎం ఇంద్రసేనారెడ్డి పుష్పగుచ్చాలతో ఆహ్వానం పలికారు. అనంతరం పదవి బాధ్యతల సంతకాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన కూన గోవర్ధన్ మాట్లాడుతూ తమ గురువు కల్వకుంట్ల సుజిత్ రావు ఆశీస్సులతో చైర్మన్ బాధ్యత తీసుకున్నానని వారికి జిల్లా చీఫ్ విప్ మరి ఎమ్మెల్సీ ఉమ్మడి జిల్లా మంత్రి కృతజ్ఞతలు తెలుపుతున్నాని, అలాగే ఈ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని రైతులకు నష్టం కాకుండా కార్యాలయ అధికారుల సహకారంతో వ్యవసాయ మార్కెట్ ని అభివృద్ధి చేస్తానని నూతన భవన నిర్మాణానికి కల్వకుంట్ల సుజిత్ రావు సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కూన గోవర్ధన్ ని పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు



ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కార్యాలయ కార్యదర్శి సిబ్బంది మరియు పలువురు సన్మానం చేసి అభినందించారు . ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం ఇంద్రసేనారెడ్డి సూపర్వైజర్ హరికృష్ణ పాలక వర్గ సభ్యులు మానాల లింగారెడ్డి అందె భవిత, రైతు నాయకులు సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కుదుబుద్దిన్ పాషా, కల్లెడ గంగాధర్ నారాయణ, శేఖర్ రెడ్డి, భరత్, వికాస్, శ్రీకాంత్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి అర్బన్ బ్యాంకు ద్వారా చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

మెట్టుపల్లి, 14,నవంబర్, ( తెలంగాణ పత్రిక ) గోదావరి అర్బన్ బ్యాంక్ మెట్టుపల్లి శాఖ వారి ఆధ్వర్యంలో ఎండలో చిరు వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులకు సుధాన్ గోల్డ్ లోన్ గొడుగులు మెట్టుపల్లి మరియు కోరుట్ల



పట్టణంలో పంపిణీ చేయడం జరిగింది. మేనేజర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బ్యాంకు తరఫున చిరు వ్యాపారులకు అంబ్రెల్లాలు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ జోగవీన్ , అన్నపూర్ణ, నవీన్ ప్రదీప్ ,గణేష్ ,రసూల్ పాల్గొన్నారు.

# సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## నవంబర్ 14 నుంచి 20 వరకు 71వ అఖిల భారత సహకార వారోత్సవాల నిర్వహణ

## - సహకార వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-14 (తెలంగాణ పత్రిక) : జిల్లాలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సహకార వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భారతదేశంలో సహకార ఉద్యమం ఒక శతాబ్దానికి పైగా విస్తరించి ప్రపంచంలోనే అతి పెద్ద, అత్యంత ప్రభావవంతమైన సామాజిక ఆర్థిక ప్రయత్నాల్లో ఒకటిగా ఉద్భవించిందని అన్నారు. వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని సహకారం చేయడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నవంబర్ 14 నుంచి నవంబర్ 20 వరకు ప్రతి సంవత్సరం సహకార వారోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రస్తుత సంవత్సరంలో వికసిత్ భారత్ నిర్మించడంలో సహకార రంగం పాత్ర అంశం పై వారోత్సవాలు నిర్వహించాలని అన్నారు. నవంబర్ 14న సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో సహకార మంత్రిత్వ శాఖ చొరవ పాత్ర, నవంబర్ 15న సహకార సంస్థల్లో ఆవిష్కరణ సాంకేతికత సు పరిపాలన, నవంబర్ 16న వ్యవస్థాపకత ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి పోషించడంలో సహకార సంఘాల పాత్ర, నవంబర్ 17న సహకార సంస్థల రూపాంతం, నవంబర్ 18న సహకార సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం, నవంబర్ 19న మహిళలు యువత బలహీన వర్గాలకు కొరకు సహకార సంఘాలు, నవంబర్ 20న స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు మెరుగైన ప్రపంచం కోసం ముందుకు సాగడంలో సహకార సంస్థల పాత్ర వంటి కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు,జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేంపేట మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవం



మెట్టుపల్లి, 14,నవంబర్, ( తెలంగాణ పత్రిక ) బాలల దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి మండలం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో స్వయం పరిపాలన దినోత్సవం, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది,మాజీ ప్రధాని జవహర్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులు అర్పించడం జరిగింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ విద్యాభిమాని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అల్లూరి మహేందర్ రెడ్డి గారు పాల్గొని మాజీ ప్రధాని నెహ్రూ కు చిన్న పిల్లలు అంటే చాలా ఇష్టం అని అందుకే ఈ రోజు బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఏ ఏ పి సి చైర్మన్ శ్రీమతి ఎలాల రమ , ప్రధానోపాధ్యాయులు శ్రీ కోటగిరి నర్సయ్య ,మరియు ఉపాధ్యాయులు శ్రీనివాస్ , కుమారస్వామి ,అంగన్ వాడి టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యక్ష శ్రీ డీజీ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు



మధిర ముదిగొండ, తెలంగాణ పత్రిక న్యూస్ :- ముదిగొండ లో యక్ష శ్రీ డీజీ స్కూల్ లో పండిట్ జవహర్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా గురువారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ కరుణ శ్రీ చిల్డ్రన్స్ డే ప్రాముఖ్యత పిల్లలకు వివరించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ %డ% ప్రిన్సిపాల్ పచ్చిపాల శ్రీనివాస్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం జరుపుకుంటామని చెప్పారు. జవహర్ నెహ్రూ ని అందరూ ముద్దుగా చాచా నెహ్రూ అని పిలుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులుగా పాఠాలు భోదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవము



మెట్టుపల్లి, 14,నవంబర్, ( తెలంగాణ పత్రిక ) లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల ఒకటో తారీకు నుంచి 30 తారీకు వరకు ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మెట్పల్లి పట్టణంలో పలు కూడలలో జరుగుతున్నది ఈరోజు కొత్త బస్టాండ్ వద్ద ఉచిత డయాబెటిక్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిగాయి, ఈరోజు ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు ప్రజలకు నివారణ కరపత్రాలు విడుదల చేశారు అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు ర్యాలీ తీశారు. లయన్స్ డాక్టర్ దిలీప్ రావు 320జి డిస్ట్రిక్ట్ చీఫ్ కోఆర్డినేటర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం డాక్టర్ దిలీప్ రావు మాట్లాడుతూ మెట్పల్లి లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము నవంబర్ ఒకటో తారీకు నుండి 30 తారీఖు వరకు పట్టణంలో పలు ప్రాంతాల్లో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని, ప్రతి ఒక్కరూ షుగర్ నిర్ధారణ పరీక్షలు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని, వచ్చినవారువిచితకాలం మందులు క్రమం తప్పకుండా వాడాలని భయపడే అవసరం లేదని ఆహార జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని రాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ షుగర్ వ్యాధి రాదని ప్రతి ఒక్కరూ దీని పై అవగాహన చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, మాట్లాడుతూ ఉచితంగా నెలరోజులు పాటు జరుగుతున్న డయాబెటిక్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు పట్టణ గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని . లయన్స్ క్లబ్ మెట్పల్లి ద్వారా సంవత్సరం 8.సార్లు కంటి వైద్య శిబిరం రెండుసార్లు గుండె వైద్య శిబిరం చేస్తామని ఇటీవల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని పట్టణ గ్రామీణ ప్రజలు అత్యధిక మంది సద్వినియోగం చేసుకున్నారని మరియు ప్రభుత్వ పాఠశాలలో గాని హాస్టల్లో గాని ఇతర పేదవారికి ఫుట్పాత్ వ్యాపారులకు అంబ్రెల్లాలు లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా అందిస్తుందని పట్టణ గ్రామీణ ప్రజలు లయన్స్ క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గూండా రాకేష్, క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్, గద్దం శంకర్ రెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాస్ , అల్లాడి ప్రవీణ్ ,చాప కిషోర్, ఉషా కిరణ్ ,ప్రోహార్ తుకారాం, గంగుల మురళి ,దొంతుల అంజనేయులు, భాష నర్సింగారావు, వెల్మల శ్రీనివాస్ ,మర్రి భాస్కర్, బొమ్మెన శంకర్ , వాసే, గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు గ పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న దాసరి ఉష...

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-14 (తెలంగాణ పత్రిక): ఓదెల మండలం గుంపుల గ్రామంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో మ్యదగొని అనుష నరేష్ ల వివాహ వేడుకలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆముదాల అరుణ, సంపత్, దాసరి ఉష అభిమానులు మచ్చ రాహుల్, జనగామ చిన్ను, కన్నూరి విజయ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్తులో విద్యార్థులు పాలుపంచుకోవాలి



**- ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పిలుపు.**

రాయికల్ నవంబర్ 14(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తులో విద్యార్థులు పాలుపంచుకోవాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు పునాదులు వేస్తారని, దేశానికి ఉపయోగపడే గొప్ప మేధావులుగా ఎదగాలని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, కష్టమైనా ఇష్టంతో చదవాలని,ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న పాఠశాల విద్యార్థులచే ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె జయ శ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో ములాఖత్,చర్లపల్లి జైల్ వద్ద మీడియా సమావేశం

**- తన్నీరు హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక) రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన మీద, సోకాల్డ్ ప్రజాపాలన మీద ప్రజల తిరుగుబాటు ప్రారంభం అయ్యింది.మా భూముల మాకు కావాలని ఆ ప్రాంత ప్రజలు కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు పిలిచి మాట్లాడటం లేదు.గూండాలతో, పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారు.ఓటు వేసి గెలిపిస్తే బాగు పడతాం అని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొట్టారు, లగచర్ల గ్రామ ప్రజల మీద కర్కశంగా వ్యవహరిస్తున్నావు కట్టుబట్టలతో ఊళ్లు వదిలి పారిపోయేలా చేసినవుప్రతిపక్ష నాయకుడిగా బాధ్యత నిర్వర్తించే ప్రయత్నం నరేందర్ రెడ్డి చేసిండు,కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి అబద్దాలు చెబుతున్నరుపోలీసులు ఒకే ఒక్క సారి ఫోన్ వచ్చిందని చెబుతున్నరు ప్రజా తిరుగుబాటు నుంచి తప్పించుకోలేరు రాష్ట్రంలో ఎవరు తిరుగుబాటు చేసినా బీఆర్ఎస్ కుట్ర అంటున్నడు,అశోక్ నగర్ లో విద్యార్థులు తిరగబడితే బీఆర్ఎస్ కుట్ర అంటరు,రైతులు రోడ్ల మీదకు వస్తే బీఆర్ఎస్ కుట్ర అంటరు పోలీసులు రోడ్లెక్కి ధర్నాలు చేస్తే బీఆర్ఎస్ కుట్ర అంటరుగురుకుల విద్యార్థులు నిరసన చేస్తే బీఆర్ఎస్ కుట్ర అంటరుచివరకు సొంత నియోజకవర్గంలో భూముల కోసం గిరిజనులు పోరాడితే దీని వెనుక బీఆర్ఎస్ కుట్ర ఉందంటరు, ఏ వర్గాలైతే పోరాటం చేస్తున్నయో వారికి అండదండగా ఉండటం ప్రతిపక్షం బాధ్యతమీరు అణిచివేస్తున్న విద్యార్థులు, పోలీసులు, రైతులు, గిరిజనులకు మద్దతు ఇవ్వడం మా బాధ్యతవారి హక్కుల కోసం పోరాటం చేయడం మా బాధ్యత,నువ్వు చేసే తప్పులకు, నేరాలకు, అక్రమాలకు చిడుతలు వాయిస్తూ చెక్క భజన చేయాలా.పీడిత వర్గాలకు అండదండగా నిలబడటమే మా బాధ్యత మాకు ఉద్యమాలు కొత్త కాదు, అరెస్టులు కొత్త కాదు, నన్నో, కేటీఆర్ నో, మా ఎమ్మెల్యేలను అరెస్టు చేయండి కానీ అమాయక గిరిజన రైతులను అరెస్టులు చేయడం సరికాదు,మా భూమి మాకు కావాలి అని పోరాటం చేస్తే వేధిస్తరా,మీరు ఎన్ని రకాలుగా మమ్మల్ని వేధించినా మీ మోసపూరిత వైఖరి మీద బీఆర్ఎస్ చేసే పోరాటం ఆగదు. ఇదేం ప్రజాస్వామ్యం. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం ఇస్తున్న అని చెప్పినవు. ఆరోజు మల్లన్న సాగర్ లో రెండు రోజులు నిరాహార దీక్ష చేసినవు. నీకు రక్షణ ఇచ్చినం కదా, నిన్ను అడ్డుకోలేదు, అరెస్ట్ చేయలేదు. మా లీడర్ ఆఫ్ అపోజిషన్ మా మధుసూదనాచారి గారు లగచర్లకు వెళ్తే అడ్డుకున్నవు,ఆర్ఎస్ ప్రవీణ్, కార్తీక్ రెడ్డి లను అడ్డుకున్నవు ఎంపీ అరుణ వెళ్లకుండా అడ్డుకున్నవుతొమ్మిది నెలల గర్భిణీ మీద చాతి మీద తొక్కుతూ ఇంట్లోకి వెళ్లారుఇదేనా మీరు చేసే పాలన? ఇదేనా ప్రజాపాలన? అక్రమంగా అరెస్టు చేసి నరేందర్ రెడ్డి, కేటీఆర్ మీద కేసులు పెడుతవు కావొచ్చు నిన్ను గద్దె దించడం మాత్రం ప్రజలు మరిచిపోరు హైదరాబాద్ లో 14వేల ఎకరాల్లో భూమి తయారు చేసిండు కేసీఆర్ ఫార్మాసిటీ కోసం ఉన్న భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తడట. పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నడుఆనాడు ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన నేడు రాష్ట్రంలో కనిపిస్తున్నదిఇందిరమ్మ పాలన అంటే ఇదేనా?ఫార్మా సిటీ పెట్టాలంటే గత ప్రభుత్వం సేకరించిన 14వేల ఎకరాల్లో పెట్టుకొడంగల్, జహీరాబాద్ లలో ఫార్మాసిటీ భూముల సేకరణ నిర్ణయం ఉపసంహరించుకో నీ ప్రాధాన్యం అదానీ, నీ ప్రాధాన్యం నీ అల్లుల్లు దళిత, గిరిజన, పేదల పక్షాన మేం పోరాటం చేస్తం. బీఆర్ఎస్ పార్టీ నిలబడుతది, సమాధానం చెప్పలేక కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నవునువ్వు, కోదండరాం, దామోదర్ రాజనర్సింహ ప్రజల్ని రెచ్చగొట్టారు. ఆనాడు మీమీద కేసులు పెట్టలేదుప్రశ్నించే గొంతు కేటీఆర్ మీద కేసులు



పెడతరా రిమాండ్ రిపోర్టులో ఏం రాసారో తెలియదు అన్నారు నరేందర్ రెడ్డి కేటీఆర్ ని కూడా ఇందులో ఇరికించే ప్రయత్నం చేసారు అన్నడుచదివే అవకాశం లేకుండా తప్పుడు రిమాండ్ రిపోర్టులో సంతకం పెట్టించారు అన్నడు నాకే సంబందం లేదు, కేటీఆర్ ను ఎందుకు ఇరికించారు అని చెప్పిండు రిమాండ్ రిపోర్టుపై ఒత్తిడి చేసి సంతకం పెట్టించారు, మేజిస్ట్రేట్ ముందుకు కూడా ఇదే చెప్పాను అన్నడు.నరేందర్ రెడ్డిని జైలులో పెట్టి భూములు గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారు, ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన కొడంగల్ ప్రజల మీద నీ ప్రేమ ఇంతేనా రేవంత్ రెడ్డి, బడా ఫార్మా కంపెనీల మీద, నీ అల్లుడి మీద ప్రేమ ఉంది తప్ప రైతులు, గిరిజనుల మీద లేదు.బడా బడా బాబులకు భూములు కట్టబెడుతరా ముఖ్యమంత్రి ఉన్నది ఇందుకేనా? నరేందర్ రెడ్డి ధైర్యంగా ఉన్నరు, బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది మాకు న్యాయం మీద, న్యాయస్థానం మీద నమ్మకం ఉంది నిర్దోషిగా నరేందర్ రెడ్డి బయటకు రావడం ఖాయం.

## మెట్పల్లి మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి జ్యోతక్క కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ ధర్మపురి అరవింద్

మెట్టుపల్లి, 14,నవంబర్, ( తెలంగాణ పత్రిక ) మెట్పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ ధర్మపురి అరవింద్. కోమిరెడ్డి జ్యోతక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది కోమిరెడ్డి కుటుంబానికి తీరని లోటు అని కొమిరెడ్డి రాములు,కొమిరెడ్డి జ్యోతి మెట్పల్లి ప్రాంతానికి చేసిన సేవలు గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు,పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్,ఏలేటి నరేందర్ రెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాస్, సుంకేటి విజయ్,వెంకట్ రెడ్డి, పన్నాల రాఘవరెడ్డి, మిట్టపల్లి సాయి, భీమనాతి విజయ్, తోకల సత్యనారాయణ,సుంకే అశోక్, బోడ మారుతి,తదితరులు పాల్గొన్నారు.



## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..

సిరిసిల్ల ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 14: రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ముఖ్య అతిథి గా ఎస్పీ అఖిల్ మహజన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడైనా సరే జ్ఞానమే అధికారమని, అది గ్రంథాలయాలతోనే సాధ్యమని, గ్రంథాలయాలను ఉపయోగించుకొని పోటీ పరీక్షలు అనే మెట్లను ఎక్కి విజయ తీరాలను చేరుకోవాలని పాఠకులకు, విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు.నూతనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రంథాలయం శాంతి దేవాలయం అని గ్రంథాలయాల ద్వారానే నైతిక విలువలతో కూడిన బావి భారత పౌరులు తయారవుతారని తెలిపారు అలాగే సిరిసిల్ల జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తానని తెలియజేశారు. ఈరోజు బాలల దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహజన్ , గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, టౌన్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ , నాయకులు సంగీతం శ్రీనివాస్ ఎల్లె లక్ష్మీనారాయణ,గ్రంథ



పాలకులు బి శంకరయ్య కే మల్లయ్య, కే శ్రీనివాస్ మాధవి, కవిత, అనిత, సాయిబాబా, మహేష్ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడి పర్యటన విజయవంతం చేయాలి..

**- ఘనంగా స్వాగతం పలుకుదాం..**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక ) :ఈనెల 16న శనివారం రోజున పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లా పర్యటనకు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ పర్యటనకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. శనివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో జరగనున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా పీసీసీ అధ్యక్షుడు హాజరవుతున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కరీంనగర్ జిల్లాకు మొట్టమొదటిసారి వస్తున్నందున నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా స్వాగతం పలుకుతామని పేర్కొన్నారు. కరీంనగర్ ముఖ ద్వారామైన శనిగరం నుండి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతామని, పెద్ద ర్యాలీతో ఇందిరా భవన్ కు చేరుకుంటామని తెలిపారు. ఇందిరా భవన్ లో జరిగే సమావేశంలో కుల గణన కుటుంబ సమగ్ర సర్వే, రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ తరఫున తీసుకోవాల్సిన చర్యలపై దేశానిర్దేశం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యూహరచనపై సమగ్రంగా చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా చేపట్టాల్సిన పకడ్బందీ చర్యలపై పిసిసి అధ్యక్షుడు దేశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. అలాగే ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశానికి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

## కొత్తగూడలో ఘనంగా పండిత నెహ్రూ జన్మదిన, బాలల దినోత్సవ వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వద్దసారయ్య ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, మన భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఈ కార్యక్రమంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. జయంతి సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి, చిన్నారులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, అధికార ప్రతినిధి వజ్జ సారయ్య మాట్లాడుతూ... దేశానికి దిశానిర్దేశం చూపేది, మన పండిత నెహ్రూ కు పిల్లలు అంటే చాలా ఇష్టం. అందుకే వారి జన్మదినం సందర్భంగా, ఈ రోజును బాలల దినోత్సవం వేడుకను జరుపుకుంటారు. అందుకే బాలలందరికీ జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు. బాల్యం అనేది ఒక అందమైన ప్రయాణం, ప్రతి



చిన్నారి ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, ఆదర్శ రైతు మండల అధ్యక్షుడు గుమ్మడి సమ్మయ్య, కృష్ణ, మౌలానా, సాయి, బిక్షపతి, శ్రీను, ఈరియా యాకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ పనుల కోసం ఎస్టిమేట్ పరిశీలించిన కార్పొరేటర్

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో బదంగ్ పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్ వసంత్ విహార్ ఫేస్-1 కాలనీలో అండర్ డ్రైనేజ్ సదుపాయం కల్పించేందుకు కార్పొరేటర్ మరియు బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ఈ రోజు కొలతలు, ఎస్టిమేట్స్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యెన్నం కిష్టా రెడ్డి, అమడపురం రాజు గౌడ్, వేణు గోపాల్ గౌడ్, కె. శ్రీ హర్ష, నరిమళ్ళ శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, రోహిత్, తిరుమలయ్య, చారి, రామ్ రెడ్డి, శ్రీశైలం, పర్వతయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.కాలనీవాసులు సూర్ణగంటి అర్జున్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి



చేరుకుని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## అనుమానాస్పద రీతిలో దంపతులు మృతి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 14: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దారుణం జరిగింది. భార్యను చంపి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిరిసిల్ల పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శాంతినగర్ కు చెందిన ముదం వెంకటేష్ (40) పట్టణ శివారులో ఉన్న తన పొలం వద్దకు భార్య వసంత (36)ను తీసుకెళ్ళి కర్రలతో కొట్టి చంపాడు. తర్వాత తాను పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అటుగా వెళ్లిన స్థానికులు మృతదేహాలు కనిపించడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా మృతులకు కొడుకు, కూతురు ఇద్దరు పిల్లలు



ఉన్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డ్రైవర్ కూతురును ఆశీర్వదించిన ఆర్టీసీ ప్రభుత్వ విలీన యుద్ధనేత గొలనకొండ వేణు

నర్సంపేట నవంబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట ఆర్టీసీ డిపోలో టిమ్ డ్రైవర్ గా పని చేస్తున్న ఎన్. ఎన్. రావు, శ్రీదేవి దంపతుల ప్రథమ కుమార్తె దీక్షిత - సాకేత్ నూతన దంపతులను ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టి జె ఏం యు) నర్సంపేట డిపో నాయకుడు, ఆర్టీసీ ప్రభుత్వ విలీన యుద్ధనేత గొలనకొండ వేణు, అద్దె బస్సు డ్రైవర్ కాటబత్తిని అరుణ్ కుమార్ ఆశీర్వదించారు. నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామానికి చెందిన నేబర్స్ నరహరిరావు అలియాస్ ఎన్. ఎన్. రావు,



శ్రీదేవి దంపతుల ప్రథమ కుమార్తె దీక్షిత - సాకేత్ దంపతుల వివాహం హన్మకొండ భీమారం సదానంద కాలనీలోనున్న డీ.వీ.ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహానికి హాజరై అక్షింతలు వేసి ఒకరివెంట ఒకరు ఏడు అడుగులు నడిచి ఆరవ ప్రాణంగా, ఐదవతనాన్ని మూట గట్టుకొని, నాలుగు దిక్కుల సాక్షిగా, మూడు ముళ్ల బంధంతో రెండు జీవితాలు ఒకటి కావాలని నిండు మనస్సుతో వారు నూతన జంటను ఆశీర్వదించారు. అనంతరం వారికి జ్ఞాపికను అందజేశారు.

## ఎన్ హెచ్ ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు



సుల్తానాబాద్, నవంబర్-14, (తెలంగాణ పత్రిక): పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని ఎన్ హెచ్ ఎస్ (నేహా హై స్కూల్) స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా చిన్నారులు వివిధ రకాల గెటప్పులతో ఝాన్సీ రుద్రమదేవిగా, భరతమాతగా, నెహ్రూగా, సైనికుడిగా, ఇంజనీర్ గా, డాక్టర్ గా, వివిధ రకాల వేషధారణలతో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ అన్నమనేని స్వప్న మాట్లాడుతూ, నవంబర్ 14 న జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అల్లాడి సుదీర్, ప్రిన్సిపాల్ అన్నమనేని స్వప్న, మేఘవర్షణ, శ్వేత, గౌతమి, సౌజన్య, లావణ్య, శారద, మంగ, సరిత, అజయ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ డమ్ హైస్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన బాలల దినోత్సవ వేడుకలు



నర్సంపేట నవంబర్ 14(తెలంగాణ పత్రిక ప్రతినిధి) విజ్ డమ్ హైస్కూల్ మరియు ప్రీ స్కూల్ లో బాలల దినోత్సవం మరియు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పిల్లలే ఉపాధ్యాయులుగా మారి బోధనలోని మాధుర్యాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ సారయ్య మాట్లాడుతూ... బాల బాలికల్లో నిద్రాణమై ఉన్న శక్తులను వెలికితీయడానికి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు ఇట్టి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు నేరుగా బోధనా పద్ధతులను తెలుసుకోవచ్చని, తద్వారా వారు అన్ని రంగాల్లో రాణించగలుగుతారని వారు తెలిపారు. భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చెప్పినట్లు నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, మన దేశ అభివృద్ధి పిల్లలైన మీ పైనే ఆధారపడి ఉందని, విద్యార్థులు బాల్య దశ నుండే క్రమశిక్షణతో తల్లిదండ్రులు, గురువులు బోధించిన మార్గంలో నడవాలని తద్వారా తమకు ఉజ్వల భవిష్యత్తు సాకార మవుతుందని ఎంఈఓ తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో డిఈఓ గా సిద్రా మాహీన్, ఎంఈఓ గా అన్వేష్, కరస్పాండెంట్ గా సాయికిరణ్, ప్రిన్సిపాల్ గా అర్జున్, వైస్ ప్రిన్సిపాల్ గా సాయి తేజ, అడ్మినిస్ట్రేటివ్ ఇన్చార్జిగా విఘ్నేశ్వరి, డాక్టర్లుగా సిరి, తరుని వైష్ణవి, కీర్తన రెడ్డి, అశ్వక్ లతో పాటు పి ఈ టి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా మారి బోధించిన విధానం ఎంతగానో అలరించింది. అన్ని వృత్తుల కెల్లా అధ్యాపక వృత్తి అత్యుత్తమమైనదని, అన్ని వృత్తులను తయారు చేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సొంతమని బోధనలోని మాధుర్యాన్ని తాము ఎంతగానో ఆస్వాదించినట్లు విద్యార్థి ఉపాధ్యాయులు తెలియజేశారు. 150 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన గావించినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ %ే% ప్రిన్సిపాల్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శ్రీసోమేశ్వర ఆలయంలో "అఖండజ్యోతి

**-హాజరు కానున్న ఉత్తరకాశి పీఠా ధిపతులు, మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**
**-ముస్తాబైన శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం**
**-అఖండ జ్యోతి దర్శనానికి భక్తులు తరలి రావాలి**
**:ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు**





పాలకుర్తి,నవంబర్ 14(తెలంగాణ పత్రిక): కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని దక్షిణ భారతదేశంలో అఖండ జ్యోతిని నిర్వహిస్తున్న మూడవ దేవస్థానం పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీన ర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం 'అఖండజ్యోతి', గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు చేశారు. తిరువన్నామలై అరుణాచలం స్ఫూర్తితో పాలకుర్తి ఆలయ గుట్టపై 8 అడుగుల వెడల్పు, 4 అడుగుల ఎత్తులో ప్రత్యేకంగా రూపొందించిన భారీ ప్రమిదలో ఒక టన్ను నువ్వుల నూనె, ఆవు నెయ్యి, 2 క్వింటాళ్ల ముద్ద కర్పూరంతో అఖండజ్యోతిని వెలిగిస్తారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల సమక్షంలో లక్ష దీపోత్సవం, గిరి ప్రదక్షిణ, అఖండజ్యోతి 5.00 గంటలకు ప్రారంభం అవుతుంది. అఖండజ్యోతిని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా ఉత్తరకాశి పీఠా ధిపతులు శ్రీశ్రీశ్రీ స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరు కానున్నారు. అఖండ జ్యోతికి అవసరమైన నూనె, వత్తులు, కర్పూరాన్ని భక్తుల నుంచి సేకరించారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు బందో బస్తు, అవసరమైన ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు.

## వాణి'వివేకనంద విద్యాలయంలో బాలల దినోత్సవం

**-నేటి బాలలే రేపటి పౌరులు**
**-నేడు దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం**



(తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా నవంబర్ 14) వైరా నియోజకవర్గం కేంద్రంలో వాణి వివేకానంద విద్యాలయంలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు పాఠశాలలోని ఏర్పాటు చేసిన జోహార్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించారు అనంతరం వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణయంగా ఉన్నారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఉండూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ మన దేశ మొదటి ప్రధానమంత్రి జోహార్ నెహ్రూ, పుట్టినరోజు బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషం బాల బాలికలంటే నెహ్రూ కు ఎంత ఇష్టమని నెహ్రూ గారి కిరణీయముతో పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాన్ని ఎదగాలని, నేటి బాల రేపటి పౌరులు అని పిల్లలతో గడపటం తమకెంతో ఇష్టమని తెలిపారు అనంతరం పాఠశాల విద్యార్థుల ఏర్పాటుచేసిన సంస్కృతిక కార్యక్రమంలో ప్రత్యేక అలంకరణ నిలిచింది ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజపల్లి, జనార్ధన ప్రధాన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై రజిత పరమేశ్వర్ రెడ్డి విస్తృత పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ సూర్యనగర్ నగర్ కాలనీ లో సమస్యలు తెలుసుకున్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సూర్యనగర్ వాసులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలపై చర్చించారు. అనంతరం బస్తి లో జరుగుతున్న డ్రైనేజీ పైపు లైన్ నిర్మాణ పనులను రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డ్రైనేజీ పైపు లైన్ నిర్మాణంలో ఏర్పడిన సాంకేతిక సమస్యపై వెంటనే వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి పనులు సజావుగా సాగేలా చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యనగర్ కాలని ప్రధాన కార్యదర్శి ప్రసాద్,మూర్తి ,దీక్షిత్,శర్మ రత్నం లింగం పల్లి రామకృష్ణ ,దేవి రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,అలుగుల అనిల్ కుమార్, కందివేడు శ్రీనివాస్ ,అన్సర్ పాశ ,బోడిగా మల్లేష్ ,భాస్కర్ రెడ్డి , జనగాం రామకృష్ణ ,చింతకింది శ్రీనివాస్ ,ఫకీర్ ,కృష్ణ పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని అక్రమ అరెస్టును తీవ్రంగా కండ్డిస్తున్నాం

**- నరేందర్ రెడ్డి ని రైతులను వెంటనే విడుదల చేయాలి కంచర్ల రవి గౌడ్ డిమాండ్**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 14:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని గురువారం రోజున భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలో గల తెలంగాణ భవన్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.కంచర్ల రవి గౌడ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు . ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజక వర్గంలో రైతులు ప్రజలు తిరగబడితే ఎలాంటి సంబంధం లేని మాజీ బీఆర్ఎస్ ఎంఎల్ఏ నరేందర్ రెడ్డి నీ అమానుషంగా అక్రమంగా ముష్టి లో వచ్చి ఒక టెర్రరిస్టులు నీ తీవ్రవాది నీ అరెస్టు చేసినట్టు ఎలాంటి వారెంట్ ఇవ్వకుండా అరెస్టు చేయడం సిగ్గుచేటు అని అన్నారు, రిమాండ్ లో కేటీఆర్ పేరు కూడా చేర్చడం సిగ్గుచేటు అని ఎప్పటి కప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నీ నిలదీస్తున్నారు అని బి ఆర్ ఎస్ నీ కేటీఆర్ నీ అక్రమంగా అన్యాయంగా కేసులు పెట్టాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు అని పాలన గాలికి వదిలి అరెస్టులు, అక్రమ కేసులు, ముందస్తు నిర్బంధాలు విధిస్తూ రాజకీయ కక్ష తీర్చుకోవడం తప్ప మరోటి లేదని అన్నారు.వచ్చిన పోలాల్లో ఫార్మసిటీ పేరిట చిచ్చు పెట్టడమే మీ ప్రజాపాలనా? నడి రాత్రి రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడమే మీ ఇందిరమ్మ రాజ్యమా? అనిప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు, కేసులు, నిర్బంధాలతో అణిచివేయలేరు. అని మీ బెదిరింపులకు బి .ఆర్. ఎస్ పార్టీ భయపడదు అని ప్రజాక్షేత్రంలోనే మిమ్మల్ని ఎండగడతం. ప్రజల తరఫున నిలదీస్తూనే ఉంటాం అనిఅరెస్టు చేసిన పట్నం నరేందర్ రెడ్డి, రైతులను వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి నుండి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, కాసార్ల మహేందర్ మరియు నాయకులు ముషకే ,అనిల్ గౌడ్,దేవరాజు, మార్గం కార్తికేయ, వెంకటేష్ నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా ప్లేట్స్ పంపిణీ



పాలకుర్తి నవంబర్14(తెలంగాణ పత్రిక): బాలల దినోత్సవం సందర్భంగా చెన్నూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎస్.ఐ పవన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించడంతోపాటు డ్రగ్స్ వినియోగించొద్దని వాటి వలన కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం పుస్కూరి రమేష్ రావు లైన్స్ క్లబ్ చైర్మన్ కారు పోతుల వేణు, కారు పోతుల వెంకటయ్య గౌడ్, మెలుగురి యాకన్న గౌడ్ వి ఆర్ ఫౌండేషన్ అధినేత, కారు పోతుల శ్రీను గౌడ్ మాజీ ఎంపీపీ జంపాల అంజయ్య పుస్కూరి కళింగరావు పుస్కూరి రాజు మాదాసు హరీష్ నారగోని ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 20 లోపు వివిధ పారా మెడికల్ కోర్స్ దరఖాస్తులు సమర్పించాలి::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ -14: డి.ఏ.ఎన్.ఎస్ (డిప్లమా ఇన్ అనస్తీషియా టెక్నికల్ కోర్స్) , డి.ఈ.సి.జి (డిప్లమా ఇన్ ఈసిజి టెక్నీషియన్ కోర్స్) చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 20 లోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో డి.ఏ.ఎన్.ఎస్ కోర్సు కు సంబంధించి 30 సీట్లు, డి.ఈ.సి.జి. కోర్సు కు 30 సీట్లు ఉన్నాయని, ఇప్పటివరకు రెండు కోర్సులకు కలిపి మొత్తం 57 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెండు సంవత్సరాల డిప్లమా కోర్సులు చేసేందుకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. డిప్లొమా కోర్సులకు సంవత్సరం 6000 రూపాయల ట్యూషన్ ఫీ ఉంటుందని, దీనిని ఈ పాస్ ద్వారా రియంబర్స్ చేయడం జరుగుతుందని అన్నారు. సీట్ల కేటాయింపు సమయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తామని, ఈ కోర్సులలో నమోదు చేసుకునేందుకు పారామెడికల్ బోర్డు నవంబర్ 20 వరకు గడువు విధించిందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆఫ్ ప్రకటనలు పేర్కొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఎగ్జిబిషన్

**-పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ.**



సుల్తానాబాద్, నవంబర్-14 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా విభిన్నమైన పెయింటింగ్స్ వేసి వారి కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, పిల్లల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించామని, పిల్లలు చాలా అద్భుతమైన పెయింటింగ్స్ వేశారని అన్నారు. పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 14: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో గురువారం జవహర్లాల్ నెహ్రూ 135 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎంతో సేవ చేయడం జరిగిందన్నారు పంచవర్ష ప్రణాళికలను రూపొందించడంలో ఆయన చేసిన సేవ అమోఘం అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎన్నే సాబేరా బేగం ఉపాధ్యక్షులు గుండాటి రామ్ రెడ్డి మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి నాయకులు వంగ గిరిధర్ మల్లారెడ్డి నంది కిషన్ డైరెక్టర్లు గంట చిన్న లక్ష్మి గణపతి బాలయ్య నాయకులు రవి మధు ఏలూరి రాజయ్య సుధాకర్ గౌడ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి లత శోభ తదితరులు పాల్గొన్నారు

# భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**- బొల్లి సారయ్య తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రానికి చెందిన, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు భగవాన్ బీర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తధానంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వతంత్రానికి పూర్వం బ్రిటిష్ వారితో పోరాడి, దేశ స్వతంత్రానికి ముఖ్య పాత్ర పోషించిన, భగవాన్ బిర్సా ముండా సంతాల తిరుగుబాటు పోరాటానికి నాయకత్వం వహించిన, బ్రిటిష్ తెల్లవారికి బానిసలు గా ఉన్నటువంటి, జార?ండ్ ఆదివాసి గిరిజనులను ఉద్యమకారులుగా తీర్చిదిద్ది, బానిస ఎట్టిసాకిరి వ్యవస్థను నిర్మూలించుటకై, మతమార్పిడులను నిర్మూలించుటకై, ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణ, జాతి కట్టుబాట్లు విద్య ఆర్థిక అభివృద్ధి కొరకు, ఆదివాసి జాతిని ఏకం చేసి బ్రిటిష్ గుండెల్లో నిద్రపోయిన, ఆదివాసి పోరాట యోధులు భగవాన్ బిర్సా ముండా, దేశంలోనే నలుమూలల నుంచి ఆదివాసి సమూహాలన ఐకృత చేస్తూ, దేశ స్వతంత్ర కోసం ఎట్టి సాకిరి నిర్మూలన కోసం, భూమి, భుక్తి, విముక్తి,సంస్కృతి చచ్చిపోతే ఆదివాసి సమూహం సచ్చినట్లే అని భావించి సమ్మోహనంతా, ఏ పనిచేసి బ్రిటిష్ వారిని తరిమికొట్టడం. బ్రిటిష్ సైన్యాలపై, క్యాంపులపై దాడులు నిర్వహించి, ఈ దేశ విముక్తి కొరకు పోరాడి అతి చిన్న వయసులోనే 24 సంవత్సరాల లోనే వీరమరణం పొందిన, భగవాన్ బిర్సాముండాను ప్రతి ఆదివాసి గూడెంలో స్మరించు కుంటూ, గూడెం గూడెంలో భగవాన్ బిర్సా ముండా జయంతిని నిర్వహించాలని, మహబూబాబాద్ జిల్లా తుడుం దెబ్బ అధ్యక్షుడు బొల్లి సారయ్య, ఆదివాసి మహబూబాద్ జిల్లా ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాటి దేవేందర్,పేనక రాజు, ఆగబోయిన నరేష్, పూణెం వీరస్వామి, బొల్లి వెంకన్న,పర్శ రమేష్, ఆగబోయిన చంద్రమౌళి పాల్గొన్నారు.

# ముదిగొండలో ఘనంగా సహకార వారోత్సవాలు



మధిర/ ముదిగొండ తెలంగాణ పత్రిక న్యూస్:- గురువారం నుంచి సహకార వారోత్సవాలు ప్రారంభమవుతుండగా ఈ నెల 20 వరకు నిర్వహించనున్నాయి. అందులో భాగంగా 71వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా సహకార సంఘం ఆవరణలో సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించి సహకార సంఘం జెండాను ఆవిష్కరించిన ముదిగొండ మండల సొసైటీ అధ్యక్షులు తుపాకుల ఎలగొండ స్వామి ఈ సందర్భంగా తుపాకుల ఎలగొండ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులకు పంటలకు సంబంధం లేకుండా పంట రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బట్టు పురుషోత్తం, సీఈఓ వెంకటరత్నం,డైరెక్టర్లు వనం ప్రదీప్తా, రాయల శ్రీనివాసరావు,రైతులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ దేవాలయం మాస్టర్ ప్లాన్



వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 14: అభివృద్ధి కార్యకలాపాల పై దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సమావేశం కొనసాగుతున్నది..మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమీషనర్ హనుమంతు, వేములవాడ ఈవో వినోద్, పలువురు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు టీకాలు సకాలంలో ఇప్పించి ఆరోగ్యవంతమైన జిల్లాగా మార్చాలి

**- నేడు భారత దేశం పోలియో రహిత దేశంగా అవతరించినందుకు ప్రతి ఒక్కరం గర్వపడాలి**

**- పిల్లలకు పోలియోతో పాటు టీకాలు సకాలంలో క్రమం తప్పకుండా ఇవ్వాలి**

**- వనపర్తి జిల్లాకు కలెక్టరు గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వైద్య రంగానికి మొదటి ప్రాధాన్యత**

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 తెలంగాణ పత్రిక పుట్టిన బిడ్డకు సమయానుసారంగా ఇవ్వాల్సిన టీకాలు అన్ని వేయించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలి కనీస వ్యాయామం పరిమిత భోజనం, ముందస్తు జాగ్రత్తలు పాటించి మధుమేహం వ్యాధి రాకుండా రక్షణ పొందాలి.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నవంబర్ 14న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవం అదే రోజు ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నర్సింగాయ పల్లి దగ్గర ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య,జిల్లా సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పుట్టిన పిల్లలకు టీకాలు ఎంత అవసరం,వాటిని నిర్లక్ష్యం చేస్తే ఎంతటి అనర్థాలు వస్తాయి అనేది వైద్య కళాశాల విద్యార్థులు చిన్న నాటిక ద్వారా అక్కడ వచ్చిన పిల్లల తల్లులకు వివరించారు.చిన్న పిల్లల ద్వారా కలెక్టర్ కేక్ కట్ చేయించి వారికి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ నేడు భారత దేశం పోలియో రహిత దేశంగా అవతరించినందుకు ప్రతి ఒక్కరం గర్వంగా చెప్పుకుంటున్నామని అందుకు ప్రధాన కారణం పోలియో చుక్కల కార్యక్రమాన్ని దేశంలో విజయవంతం చేయడమే అని అన్నారు.పిల్లలకు పోలియోతో పాటు ప్రాణాంతక ఎన్నో వ్యాధుల నుండి టీకాలు సకాలంలో క్రమం తప్పకుండా ఇవ్వడం వల్ల ఆరోగ్యవంతులుగా మార్చవచ్చని చెప్పారు.నిమోనియా అనే వ్యాధి దేశంలో ఉందని నిమోనియా వ్యాధి నివారణకు వాడే టీకా ఖరిదైనప్పటికి ప్రభుత్వ ప్రాథమిక కేంద్రంలో పిల్లలకు టీకా ఉచితంగా ఇస్తున్నట్లు గుర్తు చేశారు.బిడ్డ పుట్టినప్పటి నుండి సమయానుసారంగా ఇవ్వాల్సిన టీకాలు సకాలంలో ఇప్పించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా మార్చాలని సూచించారు.నవంబర్ 14 న ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సైతం ఉందని తెలిపారు. దేశంలో రోజురోజుకు మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని,మధుమేహం వ్యాధి కలిగిన వారు ప్రపంచంలో భారతదేశం 2వ స్థానంలో ఉందని,భారత దేశంలో తెలంగాణ 3వ స్థానంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి రోజూ కొద్దిపాటి వ్యాయామం చేసుకొని పరిమితమైన ఆరోగ్యవంత మైన ఆహారపు అలవాట్లు చేసుకుంటే మధుమేహం వ్యాధిబారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.వనపర్తి జిల్లాలో మధుమేహం వ్యాధి నివారకు 30 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికీ మధుమేహ పరీక్షలు ఇంటింటికి వెళ్లి నిర్వహించే కార్యక్రమం కొనసాగుతుందని త్వరలో పూర్తి చేసి మధుమేహం బారిన పడిన వారికి చికిత్సలు ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని సూచించారు.అనంతరం సాంస్ అనే ఊపిరితిత్తుల వ్యాధిపై అవగాహనకు సంబంధించిన పోస్టరును వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు.వనపర్తి జిల్లాకు కలెక్టరు గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వైద్య రంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఒ.పి. బయట పెట్టించడం వల్ల చాలా మేలు జరిగిందని,దూర ప్రాంతాల నుండి వచ్చే గర్భిణీ,బాలింతలకు 50 స్టీల్ బెంచ్ లు, లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు, ఆసుపత్రిలో సరిపడ మరుగుదొడ్లు,సరైన ఎదుగుదల లేని పిల్లలకు ప్రత్యేకమైన వైద్యం అందించేందుకు ఎన్.ఆర్.సి. కేంద్రం ఏర్పాటు చేయించినందుకు జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కలక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో మధుమేహ పరీక్షలు చేయించుకున్న కలెక్టర్ ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తిరిగి పరిశీలించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కంటి శస్త్ర చికిత్స ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్లో ఉండాల్సిన అన్ని వైద్య పరికరాలు పెట్టించి త్వరలో ప్రారంభం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు,జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ,ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సాయినాథ్ రెడ్డి,రాంచందర్ రావు, పరిమళ,మెడికల్ ఆఫీసర్,వైద్యులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి...

**- ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**- పరీక్షల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ**

**- ఉదయం 09.30 గంటల తరువాత అనుమతి లేదు**

**- మధ్యాహ్నం 02.30 గంటల తరువాత అనుమతి లేదు**

**- మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ -14 ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లాలోని అన్ని కేంద్రాల్లో గ్రూప్ -3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గ్రూప్ -3 పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అబ్జర్వర్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, చీఫ్ సూపర్ఇంటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ కు గురువారం శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, టీజీ పీఎస్సీ ఆదేశాల మేరకు జిల్లాలో 17-11-2024 ఆదివారం ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00 నుంచి 05.30 వరకు, 18-11-2024 సోమవారం ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నమని తెలిపారు. పరీక్షకు మొత్తం 7062 మంది పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. మహిళలు 3359, పురుషులు 3701, ట్రాజెండర్స్ 02 పరీక్షలు రాయనున్నారని వివరించారు.ప్రతి అభ్యర్థిని తప్పనిసరిగా తనిఖీ..పరీక్ష కేంద్రంలో అధికారులు నిర్వర్తించాల్సిన, నిర్వర్తించకకూడని విధులపై వివరించారు. ప్రతి అభ్యర్థిని తప్పనిసరిగా క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే కేంద్రంలోనికి అనుమతించాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్.. అభ్యర్థులు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకుంటారని, ముందుగానే కేంద్రానికి చేరుకుంటే సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సమయం తెలుసుకునేందుకు బెల్ ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలు.. ఉదయం 09.30 గంటల తరువాత, మధ్యాహ్నం 02.30 గంటల తరువాత అభ్యర్థులకు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం సిరిసిల్ల నియోజకవర్గం లో 18 కేంద్రాలు, వేములవాడ నియోజకవర్గం లో 7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఐదు ప్రభుత్వ పాఠశాలలు, ఏడు ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలాల్లో రెండు చొప్పున, అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల, అగ్రహారం డిగ్రీ కళాశాల, ఏడు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. మొత్తం అబ్జర్వర్స్ 25, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 25 చీఫ్ సూపర్ఇండెంట్స్ 25, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ 05, దివ్యాంగుల కేంద్రాలు 02 ఉన్నట్లు పేర్కొన్నారు. పరీక్షకు ఒక రోజు ముందు అన్ని పరీక్ష కేంద్రాల్లో గదులు, ఇతర ఏర్పాట్లు తనిఖీ చేయాలని సూచించారు.సమన్వయంతో పనిచేయాలిఅన్ని పరీక్ష కేంద్రాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది మందులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్ లు వేయాలని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఆయా కేంద్రాల్లో పరిశుభ్రత పనులు, తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద జీరాక్స్ సెంటర్లు మూసి ఉంచుతామని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి అధికారి, సిబ్బందికి ఐడీ కార్డు ఉంటుందని తెలిపారు. ఒక్కో కేంద్రానికి ఎస్ఐ నీ కేటాయించామని చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ దీపాలు, ఫ్యాన్స్ ఉండేలా చూసుకోవాలని ఆర్ సీ ఓ కు సూచించారు.పరీక్ష మొదలైన తర్వాత ముగిసే వరకు ఎవరూ బయటికి వెళ్ళడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాన్ని సరి చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు చంద్రయ్య, శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్సీఓ, జేఎన్టీయూ అగ్రహారం కళాశాల ప్రిన్సిపాల్స్ , జిల్లా అధికారులు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలను ఆదర్శంగా తీసుకొని విజయాలను అందుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక): విజేతలను ఆదర్శంగా తీసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి విజయాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి యువతకు సూచించారు. గురువారం సిద్దిపేట గ్రంధాలయంలో గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ హాజరై కార్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి జిల్లాలో గ్రంధాలయల ద్వారా చుదువుకోవడం వలన యువత సాధించిన ఉద్యోగాల గురించి తెలియజేసి దుబ్బాక, మిరుదొడ్డి నుండి కాంపిటేషన్ ఎగ్జామ్స్ కోసం ప్రిపేర్ అవడానికి సిద్దిపేట గ్రంధాలయానికి రోజు రావడానికి యువతకు ఇబ్బంది కలుగుతుందని అక్కడి లైబ్రరీలో సౌకర్యాలు పెంచాలని, సిద్దిపేట లైబ్రరీలో రీడర్స్ కోసం అదనపు గది, టాయిలెట్స్, ప్రహరీ గోడ నిర్మించాలని, పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో గోల్ పెద్దగా పెట్టుకుని ప్రణాళిక బద్దంగా ప్రతిరోజూ చదివితే ఉన్నత స్థానానికి ఎదుగుతారని అన్నారు. బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ ను ఉదహరిస్తూ కష్టపడి చదువుకొని సమాజానికి ఉపయోగపడేలా ఉన్నతంగా ఎదిగిన వారిని ఆదర్శనంగా తీసుకోవాలన్నారు. టిజీపిఎస్సి గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులతో పాటు అన్ని ప్రభుత్వ ఎగ్జామ్స్ చక్కగా రాయాలన్నారు. యుపిఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష కోసం తాను ఎలా చదివి మొదటిసారే ఎలా విజయం సాధించింది తెలిపి సివిల్ సర్వీస్ మూడు విడుతల పరీక్ష కోసం ఏయే బుక్స్ చదువలో, ఎలా సిద్దపడాలో మోటివేషన్ చేశారు. అలాగే విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా లైబ్రరీలో అవుసరమైన వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, గ్రంధాలయ అధికారులు, విద్యార్థులు, రీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టర్ పై దాడిని
# ఖండిస్తూ ఉద్యోగుల నిరసన..

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 14: వికారాబాద్ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ప్రభుత్వ సిబ్బందిపై జరిగిన దాడిని నిరసిస్తూ గురువారం ప్రభుత్వ ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, సిబ్బందిపై ప్రజలు దాడి చేయడం అత్యంత హేమనీయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించేందుకు బాధ్యతగా పనిచేసే ప్రభుత్వ ఉద్యోగుల పైన దాడి చేయడం సరికాదు అని,ప్రభుత్వ ఉద్యోగుల పైన దాడులు చేస్తే సహించేది లేదని అన్నారు.ప్రజల మేలు కోసం పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులపైన దాడులు చేయడం సమాజంలో సరి కాదని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పైన దాడులు చేసిన ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించి పిడి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తహసిల్దార్ విజయరెడ్డిని పెట్రోల్ పోసి హత్య చేసిన వారిపై ఇప్పటివరకు సరైన శిక్షలు విధించ లేదన్నారు. ఇక ముందు ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే కఠిన శిక్షలు విధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వికారాబాద్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, సిబ్బందిపై దాడి చేసిన వారిపై విచారణ చేసి దాడుల్లో ప్రమేయం ఉన్న ఎంతటి వారి పైన అయినా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి గాజుల సుదర్శన్, ట్రెసా జిల్లా అధ్యక్షుడు జయంత్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి రియాజ్ పాషా, కలెక్టర్ కార్యాలయం ఏవో రాంరెడ్డి, సమర్పన్ రెడ్డి, బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మార్వాడి గంగరాజు, నాలుగోవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష %ద% కార్యదర్శులు కుమారస్వామి, జీవన్ ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



# బాలలు అన్ని రంగాల్లో రాణించాలి...

**- కలెక్టర్ ఎం.మనుచౌదరి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక): బాలలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆకాంక్షి%శీ%చారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో గురువారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లలందరూ కలిసి మెలిసి సంతోషంగా ఉండాలన్నారు. బాలల సంరక్షణ కోసం అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. బాలలు విభిన్న రంగాల్లో సత్తా చాటాలని సూచించారు. బాలలంతా తమ చిన్ననాటి నుంచే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించడానికి కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. పిల్లలు తమకు నచ్చిన రంగాలలో రాణించాలని సూచించారు. ఇలాంటి విషయాల్లో వారికి ఏ సహాయమైనా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బాలల సంరక్షణ కేంద్రాల్లో చిన్నారులకు వ్యాసరచన చిత్రలేఖనం పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం బాలలను సంరక్షిస్తామని అధికారులు సంతకాలు చేశారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించినటువంటి బాల్యవివాహాల పైన నాటిక మరియు ఆటపాటలను ఉద్దేశించి ఆ పిల్లల్ని ప్రత్యేకంగా అభినందించారు. వీరితోపాటు అంగన్వాడికి సంబంధించిన పిల్లలు కూడా ప్రదర్శించిన పాటలను అభినందించారు. అనంతరం జిల్లాలో ఉన్న పిల్లల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధ్వర్యంలో శిశు సంరక్షణ కేంద్రాల పిల్లలతో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా సంక్షేమ అధికారిని శారద, అదనపు డిసిపి మల్లారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని దేవకీదేవి, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి శ్రీనివాస్, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు నరసింహులు, మంజుల, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, రిలయన్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సాయి, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు బాలల పరిరక్షణ విభాగం అధికారులు మరియు పిల్లల సంరక్షణ కేంద్రాల చిన్నారులు నిర్వాహకులు పాల్గొన్నారు.



# ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులందరికీ..
# టై, బెల్టు, ఐడి కార్డ్స్ అందించారు

**- కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తాడేపు కొమురయ్య**

(ముస్తాబాద్ నవంబర్ 14 తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల్ నామాపూర్ గ్రామంలో ప్రైమరీ స్కూల్లో తాడేపు కొమురయ్య గొప్ప మనసుతో పంపిణీ చేశారు.ఇక ముందు కూడా ఎలాంటి సహాయం అయినా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని,ఒక ఇంటి నిర్మాణానికి పునాది ఎంత అవసరమో అలా ఒక విద్యార్థి భవిష్యత్ కు ఈ ప్రైమరీ స్కూల్ విద్య కూడా అంతే అవసరం అన్నారు. ఈ విద్య కోసం విద్యార్థులకు ఏం అవసరం ఉన్న మేము అందరం కలిసి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి ,గ్రామశాఖ అధ్యక్షులు గన్నె భాను, దీకొండ దశరథం,పోతారం నవీన్,పోతారం వంశీ, కొట్టూరి నవీన్,గుండవేని కుమార్,నల్లం మారుతి,బండిపెల్లి నవీన్,మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు....



# స్వచ్ఛధనం,పచ్చ ధనం పై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

బోయినిపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్ 14. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. చెట్లు మానవజాతి మనుగడకు మూలం కావున ప్రాణవాయువును అందించే చెట్లను పెంచాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి,ఐట్ట సంచులను వాడాలని,మన ఇంటి చుట్టూ వున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని,అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి టీం లీడర్ పొత్తూరి రాజు కళాకారులు గడ్డం దేవయ్య, పూదూరు సంజీవ్, అంతడుపుల రూప్సీ, అంతడుపుల లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష మరియు గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో వైద్యుల నియామకం

ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 14: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ, ఎల్లారెడ్డిపేట ఆసుపత్రులలో వివిధ నిపుణులైన వైద్యులను నియమించడం జరిగిందని జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. పెంచలయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. పెంచలయ్య మాట్లాడుతూ... కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నిర్ణయం మేరకు జిల్లా లోని వంద పడకల వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రుల్లో లో ముగ్గురు స్త్రీ వైద్య నిపుణురాల్లు, ఒక శస్త్ర చికిత్స నిపుణుడు మరో స్త్రీ వైద్యురాలిని,ఎల్లారెడ్డిపేట 30 పడకల ఆసుపత్రి లో చిన్న పిల్లల వైద్య నిపుణున్ని నియమించినట్లు తెలిపారు.జిల్లా ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగించుకోవాలని, వేములవాడ ప్రజలకు స్కానింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు, పోస్ట్ మార్టం సేవలు కూడా అందుబాటులోకి తీసుకు వచ్చామని అన్నారు.ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యాలు కలిగిన తనను సంప్రదించాలని సూచించారు. కలెక్టరు సందీప్ కుమార్ ఝా,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు



# నేడు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**-శ్రీ పాటి మీది ఆంజనేయ స్వామి ఆలయంలో**

పాలకుర్తి,నవంబర్14 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ పాటిమీద ఆంజనేయ స్వామి ఆలయంలో నవంబర్15 (శుక్రవారం) రోజున కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని 'సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు' మరియు సాయంత్రం 5గంటలకు 'దీపోత్సవం' కలదు.వ్రతంలో పాల్గొనే భక్తులు ఫోన్ నెంబర్ 9963863862 ను సంప్రదించగలరు.



# సిఎంఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక ) డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 26 లక్షల 08 వేల 500 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నీ అందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన అన్నారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చెక్కులను తొందరగా వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ , గంధం నాగేశ్వర్ రావు , మహేష్ గౌడ్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ పై ఘోర రోడ్డు ప్రమాదం..

**- వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో తీవ్ర విషాదం**

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 14:హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పై జరిగిన రోడ్డు ప్రమాదంలో రోషిని అనే వివాహిత మృతి.వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన కొలిపాక రోషిని (26) అనే వివాహిత.లింగంపల్లికి చెందిన కొల్లిపాక సుమన్ కు సిరిసిల్లకు చెందిన రోషినితో వివాహం కాగా వృత్తి రీత్యా హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు.ఈ మూడు రోజుల క్రితం వేములవాడ, కోరుట్లలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొనడానికి రోషిని కుటుంబం హైదరాబాద్ నుంచి వచ్చారు.వివాహ వేడుకల్లో ఎంతో సంతోషంగా గడిపిన అనంతరం బుధవారం ఉదయం సిరిసిల్ల నుంచి సుమన్ భార్య రోషిని, కుతూరు వైష్ణవితో కలిసి కారులో హైదరాబాద్ పయనమయ్యారు.. హైదరాబాద్ లోని హౌటర్ రింగ్ రోడ్డులో వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు లారీని ఢీకొంది.ఈ ప్రమాదంలో భర్త సుమన్, కూతురు వైష్ణవి స్వల్ప గాయాలతో బయటపడ్డారు.రోషిని మాత్రం బలమైన తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో మృతి చెందిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.. దీంతో రోషిని మృతితో లింగంపల్లి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.కాగా రోషిని అంత్యక్రియలను లింగంపల్లిలో నేడు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు..





# అడవి మామిడిపల్లి రైల్వే బ్రిడ్జి
# పనుల సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు..

**- ప్రయాణికులు ఇబ్బంది పడకుండా పోలీస్ శాఖ సూచించిన మార్గాలలో ప్రయాణించాలి...**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 14 ఈనెల 10వ తేదీ నుండి వచ్చే నెల 15వ తేదీ వరకుఅడవి మామిడిపల్లి రైల్వే బ్రిడ్జి పనులు జరుగుతున్న వాహనదారులు, కొన్ని భారీ వాహనాలు, ఇతర వాహనాలు రైల్వే పని జరుగుచున్న బ్రిడ్జ్ వరకు తెలియకుండా చేరుకొని ఇబ్బంది పడుచున్నారు అని నిజామాబాద్ ట్రాఫిక్ సహాయ కమిషనర్ నారాయణ బుధవారం తెలిపారు. భారీ వాహనదారులకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పోలీస్ శాఖ సూచించిన, తెలిపిన మార్గాల ద్వారా తమ ప్రయాణాలు సాగించగలరని కోరుతున్నామన్నారు. భారీ వాహనాలు నిజామాబాద్ నుండి ఆర్మూర్ భారీ వాహనాలు, డిచ్పల్లి హైవే (%చీస%-44) పైనుండి ఆర్మూర్ చేరుకోవాలి, అలాగే ఆర్మూర్ నుండి నిజామాబాద్ వచ్చే భారీ వాహనాలు డిచ్పల్లి హైవే (%చీస%-44) పైనుండి నిజామాబాద్ నగరానికి చేరుకోవాలి అని తెలియజేశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులు మాత్రము ఆర్మూర్ వెళ్లడానికి చిన్నాపూర్, కల్లెడి, ఆలూర్ గ్రామాల మీదుగా ఆర్మూర్ చేరుకో వాలని, అలాగే ఆర్మూర్ నుండి నిజామాబాద్ వచ్చే ఆర్టిసి బస్సులు యదావిధిగా నిజామాబాద్ నగరానికి చేరుకోవాలి తెలియజేశారు. కావున వాహనదారులు విషయాన్ని గమనించి ప్రయాణాలను పోలీస్ లు సూచించిన మార్గాలలో కొనసాగించాలని కోరారు.



# కేటీఆర్ కు కొవ్వు తగ్గలేదు...

**- నిజామాబాద్ ఎంపీ అరవింద్**

జగిత్యాల పట్టణం నవంబర్ 14( తెలంగాణ పత్రిక)బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించిన ఆ పార్టీ నేత కేటీఆరకు కొవ్వు తగ్గలేదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కుమార్ విమర్శించారు.లగచర్లలో కలెక్టర్ పై కుట్రలో కేటీఆర్ హస్తముందన్నారు.ఈసంపల్లిలో నాపై జరిగిన దాడిపై కూడా కేటీఆర్ ప్రమేయం ఉందని, దీనిపై పార్లమెంటు ప్రివిలైజేషన్ కమిటీకి కూడా ఫిర్యాదు చేశానన్నారు. ఎన్నికల్లో 38సీట్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయాల్సిన అవసరముందన్నారు. ఎన్నికల్లో ఓడినా కేటీఆర్ కు ఇంకా కొవ్వు తగ్గలేదని అందుకే కలెక్టర్ మీద దాడి చేయించాడని విమర్శించారు.కేటీఆర్ ఢిల్లీకి వెళితే తెలంగాణ ప్రకంపనలంటూ ట్వీట్ చేసిన తీరు ఆయనలోని అహంకారానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వాలు, పార్టీలను ప్రజలు ఐదేళ్లకు ఎన్నుకుంటారని, పని చేయకపోతే ప్రజలే దించేస్తారని, దాడులు ఎందుకని ప్రశ్నించారు. లగచర్ల, ఈసంపల్లి ఘటనలో ఎంక్వయిరీ పక్కాగా చేసి కేటీఆర్ ను జైలులో వేయాలన్నారు. చెల్లి కవితను వేసినట్లుగానే కేటీఆర్ ను జైలులో వేసి, కొవ్వు కరిగించాలని అర్వింద్ ప్రభుత్వానికి సూచించారు



## మునుపెన్నడూ చూడని కొత్త అవతారంలో అల్లరి నరేశ్




అల్లరి నరేశ్‌లో కామెడీ కంటే సీరియస్‌నే ఎక్కువ ఇష్టపడుతున్నారు ప్రేక్షకులు.నటుడిగా ఆయనకు మంచి పేరు తెచ్చిన సినిమాలన్నీ సీరియస్ రోల్సే కావడం అందుకు ఉదాహరణ. అల్లరి నరేశ్‌లో కామెడీ కంటే సీరియస్‌నే ఎక్కువ ఇష్టపడుతున్నారు ప్రేక్షకులు. నటుడిగా ఆయనకు మంచి పేరు తెచ్చిన సినిమాలన్నీ సీరియస్ రోల్సే కావడం అందుకు ఉదాహరణ. త్వరలోనే 'బచ్చల మల్లి'గా మరో సీరియస్ రోల్‌లో కనిపించనున్నారు అల్లరి నరేశ్. సుబ్బు మంగదేవి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రానికి రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మాతలు. ప్రమోషన్‌లో భాగంగా విడుదల చేసిన ఈ సినిమా ప్రచార చిత్రాలకు మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. సెప్టెంబర్‌లో సినిమా విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా ఈ సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు మొదలయ్యాయి. నరేశ్ కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని మాస్ కేరక్టర్ ఇందులో చేస్తున్నారని, మునుపెన్నడూ చూడని కొత్త అవతారంలో నరేశ్‌ని డైరెక్టర్ సుబ్బు ప్రజెంట్ చేస్తున్నారని నిర్మాతలు తెలిపారు. అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావురమేశ్, అచ్యుత్‌కుమార్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: రిచర్డ్ ఎం.నాథన్, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, నిర్మాణం: హాస్య మూవీస్.

# ఇండియా చేతిలో మరో బ్రహ్మాస్త్రం!

బెంగళూరు: ప్రపంచంలో భారత్ ప్రభావవంతమైన శక్తిగా ఎదుగుతోంది. అంతర్జాతీయ వేదికలపై భారత్ అభిప్రాయానికి వేయిటేజీ కూడా పెరుగుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. అగ్ర దేశాలు కూడా భారత్ అంటే ఆచి తూచి అడుగేస్తున్నాయి. చివరికి, సుదీర్ఘంగా కొనసాగుతున్న యుద్ధాన్ని సైతం భారత్ ఆపగలదనే అభిప్రాయానికి వచ్చేశాయి అన్ని దేశాలు. ఇలాంటి వాతావరణం మధ్య భారత్ తన సొంత రక్షణ వ్యవహారాలపై కూడా సీరియస్‌గానే ఉంది. ఇది యుద్ధాల యుగం కాదని సూచిస్తున్నప్పటికీ.. పక్కలో బల్లెం లాంటి పాకిస్తాన్, చైనాలను తేలికగా తీసుకోలేని పరిస్థితి ఉంది. కాబట్టి, సరిహద్దుల్లో చొరబాట్లను, శత్రువులను అడ్డుకోడానికే కాక.. వివిధ ఆపరేషన్లలో దేశ విద్రోహులను కూడా అరికట్టాల్సిన అవసరం ఉంది. దీని కోసం భారత్ సైన్యానికి మరింత ఆయుధ సహకారం అవసరం ఉంది. ఇప్పటికే, భారత్ స్వయంగా తయారు చేస్తున్న రైఫిళ్లు ఉండగా.. అంతకుమించిన అవసరం ఉండగా.. తాజాగా అమెరికా నుండి 73 వేళ సిగ్ సాయర్ 716 రైఫిళ్లను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదిరింది.ఫిబ్రవరి 2019లో రూ.700 కోట్ల ఒప్పందం కింద సేకరించిన 72 వేల 400 ఎస్ఐజీ-716 అస్సాల్ట్ రైఫిల్స్‌లో 66 వేల 400 తుపాకులను భారత్ సైన్యం ఇప్పటికే అందుకుంది. అయితే, అమెరికాకు చెందిన సిగ్ సాయర్ కంపెనీ నుండి మరో 73 వేల ఎస్ఐజీ 716 రైఫిల్స్ కోసం రెన్యువల్ ఆర్డర్‌పై భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఇటీవల సంతకం చేసింది. ఈ కొత్త కొనుగోలుకు సంబంధించిన డెలివరీలు 2025 చివరి నాటికి పూర్తవుతాయని తెలుస్తోంది. అయితే, ఈ ఒప్పందం 2024 జూన్‌లోనే ఖాయమయ్యింది. కాగా, కాంట్రాక్ట్ ముగిసిన 18 నెలలలోపు డెలివరీ చేయాల్సి ఉంది. భారత సైన్యాన్ని ఆధునీకరించే ప్రయత్నంలో మరిన్ని కోనుగోళ్లకు భారత్ ఆసక్తి చూపిస్తున్న తరుణంలో ఈ డీల్ చాలా ప్రత్యేకంగా నిలుస్తోంది. భారత రక్షణ మంత్రిత్వ శాఖలో ఆధునీకరణ లక్ష్యాల వల్ల ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద సైన్యంగా ఉన్న భారత్‌కు వీటిని విక్రయించడం గర్వంగా ఉందని సిగ్ సాయర్ కంపెనీ ప్రెసిడెంట్, సీఈఓ రాన్ కోహెన్ వెల్లడించారు. 716 మోడల్ రైఫిల్స్, ఇప్పటికే పలు సంఘర్షణ ప్రాంతాల్లో తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నాయి. పాకిస్తాన్‌తో ఉన్న లైన్ ఆఫ్ కంట్రోల్ నుండి చైనాతో ఉన్న వాస్తవ నియంత్రణ రేఖ వరకు.. అలాగే, జమ్మూ కశ్మీర్‌లో తిరుగుబాటు నిరోధక కార్యకలాపాలలో కూడా ఇవి కీలకంగా పనిచేశాయి. ఇక, తాజాగా ఆర్డర్ చేస్తున్న 73 వేల అదనపు రైఫిళ్లతో భారత సైన్యంలోని మొత్తం సిగ్ సాయర్ రైఫిల్స్ సంఖ్య సుమారు లక్షా 45 వేల 400కి చేరుకుంటుంది. ఇది భారతదేశ ఫ్రంట్‌లైన్ సైనికుల ఫైర్‌పవర్‌ను గణనీయంగా పెంచుతుంది. అయితే, మరిన్ని సిగ్ సాయర్ రైఫిల్‌లను కొనుగోలు చేయాలనే నిర్ణయం కేవలం సంఖ్యకు మాత్రమే సంబంధించినది కాదు. ఇది ఎస్ఐజీ 716 ఆయుధం పనితీరు, విశ్వసనీయతకు కూడా సంబంధించినదని భారత రక్షణ దళాలు చెబుతున్నాయి.ఇక, ప్రస్తుతం వాడుకలో ఉన్న స్వదేశీ తుపాకి ఇన్సాస్ రైఫిల్స్‌ను మరో ఆధునిక రైఫిల్‌తో భర్తీ చేయాలని సైన్యం చాలా కాలంగా అనుకుంటోంది. ఇందులో భాగంగానే, ఇటీవల 66 వేల 400 ఎస్ఐజీ 716 రైఫిళ్లను సైన్యం అందుకుంది. ప్రస్తుతం, వీటిని తిరుగుబాటు నిరోధక కార్యకలాపాలలో పాల్గొన్న ఫ్రంట్‌లైన్ దళాలకు అందించారు. అలాగే, రష్యన్ ఏకే -203 రైఫిల్స్‌కు సంబంధించి బుల్ లైసెన్స్ తయారీకి అవసరమైన భారీ అవసరం ఉన్న తరుణంలో.. ఏకే-203 ఒప్పందంలో ఎక్కువ జాప్యం జరుగుతున్నందు వల్ల, సైన్యం ఎస్ఐజీ-716 రైఫిళ్లను తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంది. ఎస్ఐజీ 716 రైఫిల్స్ కొంత మేరకు ఉండటం సైన్యానికి బలం చేకూరస్తుందనే ఆలోచనలో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది.సిగ్ 716 రైఫిల్స్ ప్రపంచవ్యాప్తంగా అనేక ఇతర సైనిక దళాలు కూడా ఉపయోగిస్తున్నాయి. యూఎస్ మిలిటరీ, స్పెషల్ ఆపరేషన్స్ ఫోర్సెస్‌తో సహా చాలా దేశాలు వాడుతున్న ఈ సిగ్ సాయర్ రైఫిల్ వాటి ఖచ్చితత్వం, నాణ్యత, విశ్వసనీయతను తెలియజేస్తున్నాయి. పోర్చుగల్, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాల్లోని భద్రతా దళాలు కూడా సిగ్ సాయర్ రైఫిల్స్‌ను ఇష్టపడుతున్నాయి. ఇలాంటి రైఫిల్ కంపెనీతో భారత్ చేసుకున్న ఈ భాగస్వామ్యం.. సిగ్ సాయర్ బ్రాండ్‌పై ప్రపంచ నమ్మకాన్ని నొక్కి చెప్పడంతో పాటు భారత సైన్యం అంతర్జాతీయ సైనిక ప్రమాణాలను కలిగిఉండటాన్ని హైలైట్ చేస్తుంది. ఇక, భారత్ అమెరికాతో తన రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం కొనసాగిస్తున్న తరుణంలో.. ఈ అదనపు రైఫిల్స్ కొనుగోలు కేవలం వ్యూహాత్మక నిర్ణయంగా మాత్రమే కాకుండా.. ప్రపంచ వేదికపై భారత్ కీలక ప్లేయర్‌గా తన స్థానాన్ని బలోపేతం చేసే వ్యూహాత్మక చర్యగా తెలుస్తోంది.ఇటీవల అమెరికా పర్యటన నుండి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తిరిగి వచ్చిన తర్వాత ప్రకటించిన ఈ కొనుగోలు అంశం కీలకమైన సమయంలో జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్‌లో అమెరికాను సందర్శించనున్న తరుణంలో.. ఎస్ఐజీ-716 రైఫిల్స్ కొనుగోలు నిర్ణయం భారత్, అమెరికా మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తున్నాయని రుజువు చేస్తోంది. ఇరు దేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం.. భవిష్యత్ సహకారాలకు మార్గం సుగమం చేస్తుంది. అలాగే, భారత్ చుట్టూ పెరుగుతున్న భద్రతా సవాళ్ల నేపథ్యంలో భారతదేశం సైనిక పరంగా పూర్తిగా సంసిద్ధతతో ఉండటాన్ని సూచిస్తోంది. అయితే, అమెరికా నుండి కొంటున్న ఎస్ఐజీ -716 రైఫిల్స్? గతంలో రష్యా నుండి కొనుగోలు చేసిన ఏకే-203తో సరితూగుతాయా అన్నది మాత్రమే ఇప్పుడు కొంత చర్చకు దారితీసింది.

# మెగా హీరోపై రూ.125 కోట్ల బడ్జెట్..!



సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ రానుం డగా.. హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతోరో హిత్ కేపీదర్శకుడిగా పరిచయంఅవుతున్నాడు. రీసెం ట్‌గా ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కాగా.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ మూవీ బడ్జెట్‌కు సంబంధించి ఒక సాలిడ్ రూమర్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమ కోసం హనుమాన్ దర్శకుడు నిరంజన్ రెడ్డి ఏకంగా రూ.125 కోట్ల బడ్జెట్ పెట్టబోతున్నట్లు సమాచారం. అయితే సాయి ధరమ్ తేజ్‌తో రూ.125 కోట్ల బడ్జెట్ ఏంటి అని సినిమా విశ్లేషకులతో పాటు ప్రేక్షకుల షాక్ అవుతున్నారు. ఎందుకంటే సాయి ధరమ్ తేజ్ సినీ కెరీర్ లో ఇప్పటివరకు హయ్యెస్ట్ కలెక్షన్స్ చూసుకుంటే విరుపాక్ష చిత్రం రూ.90 కోట్ల గ్రాస్. అదికూడా సాయి ధరమ్ తేజ్ నటన కంటే దర్శకుడి ప్రతిభ వలన ఆ మూవీకి అన్ని కలెక్షన్లు వచ్చాయి. అలాంటిది సాయి ధరమ్ తేజ్ ఇంత బడ్జెట్ పెట్టడం అంటే నిరంజన్ రెడ్డి రిస్క్ చేస్తున్నాడని అది కూడా కొత్త దర్శకుడితో ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌ను తీయడం రిస్క్ తో కూడుకున్న పని అనుకుంటున్నారు. ఇక ఈ సినిమాకు 'సంబరాల ఏటి గట్టు'(అనే టైటిల్ పెట్టాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. 1947 హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. ఇలాంటి టైటిల్ అయితేనే మూవీకి సరిపోతుంది అని చిత్రబృందం అనుకున్నట్లు టాక్. ఈ మూవీలో సాయి తేజ్ఒక యోధుడి పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా ఎస్‌డీటీ 18 రూపొందుతోంది.

## ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలివే..!

ఆహారంలో తగినంత ఫైబర్ తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ సాఫీగా సాగడంతో పాటు మలబద్ధకం నివారించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇక ఫైబర్ పుష్కలంగా ఉండే ఆహార పదార్థాల విషయానికి వస్తే ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఓట్స్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను నియంత్రించడంతో పాటు బ్లడ్ షుగర్‌ను కంట్రోల్ చేస్తుంది. ఓట్స్ తరచూ తీసుకోవడం ద్వారా హృద్రోగ ముప్పును తగ్గించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే పప్పు ధాన్యాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. పప్పు ధాన్యాలు తింటే ప్రేవుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. పప్పు ధాన్యాల్లో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి, ఆరోగ్యకర జీర్ణవ్యవస్థకు ఊతమిస్తుంది. చియా గింజల్లో కూడా ఫైబర్ అధికంగా ఉండటంతో వీటిని తీసుకోవడం ద్వారా బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గడంతో పాటు అధిక బరువు సమస్యను అధిగమించవచ్చు. వీటిలో ఉండే ఫైబర్ షుగర్, కొలెస్ట్రాల్ రక్తంలోకి వెళ్లే ప్రక్రియ నిదానమవుతుంది.



ఇది జీవక్రియల ఆరోగ్యాన్ని మెయింటైన్ చేయడంలో కీలకంగా పనిచేస్తుంది. ఇక ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను పరిశీలిస్తే.. ఓట్స్ పప్పు ధాన్యాలు చియా సీడ్స్ అవకాడో బెర్రీస్- బ్రకోలిజి క్వినోవా- బాదం స్వీట్ పొటాటో యాపిల్

## సమతులాహారంతో ఆరోగ్యానికి మేలు

ఆహారానికి సంబంధించి మనలో ఎన్నో అపోహలున్నాయి. గుడ్డు తింటే ఆరోగ్యానికి మేలని కొందరు చెబుతుంటే ఎగ్‌తో కొలెస్ట్రాల్ పెరుగుతుందని మరికొందరు చెబుతుంటారు. గుడ్డులో అధిక ప్రొటీన్‌తో ఆరోగ్యానికి మేలని కానీ పరిమితంగా తీసుకుంటే మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఆహారంలో మంచీ, చెడు అంటూ ఉండవని ఏమైనా మితంగా, సమతూకంతో సమతులాహారం తీసుకోవాలని న్యూట్రిషనిస్ట్ మామి అగర్వాల్ సూచిస్తున్నారు. ఇన్‌స్టాగ్రాంలో తన లేటెస్ట్ వీడియోలో ఆహారానికి సంబంధించిన అపోహలను క్లియర్ చేసే వివరాలను

ఆమె పంచుకున్నారు. ఈవీడియోలో నాలుగు ఆహార పదార్థాల గురించి ఆమె ప్రస్తావించారు. పోషకాలతో కూడిన నెయ్యిని సూపర్ ఫుడ్‌గా చెబుతుంటా రు. అయితే మోతాదు మించితే మంచి ఆహారమైనా చెడుగా మారుతుంది. నెయ్యిని అధికంగా వేడి చేస్తే అనారోగ్యకర పదార్థాలు పేరుకుపోయే ప్రమాదం ఉంది. నెయ్యిని డీప్ ఫ్రై చేయకుండా ఆహారం రుచి కోసం ఓ టేబుల్ స్పూన్ వాడటం మేలని, మితంగా దీన్ని తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని మామి అగర్వాల్ చెబుతున్నారు.

ఇక రోజువారీ ఆహారంలో భాగమైన రైస్‌ను పూర్తిగా దూరం పెట్టాల్సిన అవసరం లేదు. బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ప్రొటీన్, ఫైబర్‌తో బ్యాలెన్స్ చేసేలా చూసుకోవాలి. రైస్‌ను పరిమితంగా తీసుకుంటే ఆరోగ్యానికి జరిగే హాని ఏమీ లేదని చెప్పారు. ఇక ప్రొబయాటిక్స్, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండే పచ్చళ్లను కూడా పరిమిత మోతాదులో తీసుకోవచ్చు. వీటిలో సోడియం



అధికంగా ఉండటంతో మితంగా తినడం మేలని ఆమె సూచిస్తున్నారు. ఇక కొబ్బరి కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని, ఇందులో ఉండే ఆరోగ్యకర కొవ్వులు, ఎంసీటీలు మంచివని పేర్కొన్నారు. ఇందులో పోషకాలు అధికంగా ఉన్నా క్యాలరీలు కూడా ఎక్కువే కావడంతో దీన్ని మితంగా తీసుకోవాలి. సమతులాహారంలో భాగంగా కొబ్బరిని పరిమిత మోతాదులో తీసుకుంటే చాలు. ఏఆహారం తీసుకున్నా అన్ని రకాల పోషకాలు ఉండేలా సమతులాహారం తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పుకొచ్చారు.

# ఈ డ్రింక్‌తో అసిడిటీకి చెక్



మలబద్ధకం, అసిడిటీ, మూత్రనాళ ఇబ్బందులు, ఇమ్యూనిటీ ఇబ్బందులు వంటివి సహజంగా అన్ని వయసుల వారినీ వేధిస్తుంటాయి. మలబద్ధకం దీర్ఘకాలం కొనసాగితే కడుపుబ్బరం వంటి సమస్యలు తలెత్తి రోజువారీ పనుల్లో సమస్యలు ఎదురవుతుంటాయి. అసిడిటీ తరచూ గుండెలో మంట, అజీర్తి వంటి అనారోగ్యాలకూ దారితీస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనమై పలు ఇన్ఫెక్షన్లు, అస్వస్థతల బారినపడే ముప్పు అధికమవుతుంది. ఇక మందుల వాడకం, విస్తృత చికిత్సల జోలికి వెళ్లకుండానే మన వంటింటిలో లభ్యమయ్యే పదార్ధాలతో సులభంగా అసిడిటీ బారినుంచి తప్పించుకోవచ్చని న్యూట్రిషనిస్ట్ పాలక్ నగ్పాల్ చెప్పుకొచ్చారు. రోజూ క్రమం తప్పకుండా సబ్జా గింజలు కలిపిన నీటిని తీసుకుంటే మెరుగైన ఫలితాలు లభిస్తాయని ఇన్‌స్టాగ్రాం రీల్స్‌లో పాలక్ చెప్పుకొచ్చారు. బరువు తగ్గేందుకు, మలబద్ధకం, కడుపుబ్బరం సమస్యలకు చెక్ పెడుతూ ఇమ్యూనిటీ పెరిగేందుకు ఇది దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. టేబుల్ స్పూన్ సబ్జా గింజలను లీటర్ నీటిలోవేసిఅందులో కొద్దిగా నిమ్మరసం,తేనె కలిపి ఆరసాన్ని రోజూ తీసుకుంటే మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుందని తెలిపారు.

## వెజిటేరియన్లు అయిన పిల్లలకు ప్రొటీన్ ఎలా?

# ఎలాంటి ఆహారం పెట్టాలి?

పిల్లల ఎదుగుదలకు ప్రొటీన్ చాలా అవసరం. కానీ శాకాహారులకు సాధారణ ఆహారంలో అది సరిపడినంత దొరకడం కష్టం అంటారు కదా! మరి వెజిటేరియన్లు అయిన పిల్లలు చక్కగా ఎదగాలంటే ఎలాంటి ఆహారం పెట్టాలి. జీడిపప్పు, బాదం లాంటి ఖరీదైనవి కాకుండా మామూలు ఆహారం తినేవాళ్లకు కూడా సరిపోయేలా ఏమైనా పదార్థాలు ఉన్నాయా? తెలుపగలరు. నిర్మాణంలోనూ, దాని పనితీరులోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుంది. మన శరీరంలోని సగానికిపైగా ప్రొటీన్ కండరం రూపంలో మిగతాది ఎముక, మజ్జ, చర్మాల్లో ఉంటుంది. 20 దాకా అమైనో యాసిడ్ల సమ్మేళనంగా ఇది తయారైక్కని పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు అత్యావశ్యకం. అందులోనూ శరీర నిర్మాణానికి ప్రొటీన్ చాలా అవసరం. ప్రతి కణంతే, అందులో 9 ముఖ్యమైన వాటిని మనం ఆహారం ద్వారా తీసుకోవలసిందే. సాధారణంగా మాంసంలో దొరికే ప్రొటీన్‌లో ఇవన్నీ ఉంటాయి. శరీరం దాన్ని బాగా శోషించుకుంటుంది కూడా. కానీ శాకాహారం విషయంలో ఇలా ఉండదు. ఈ పదార్థాల్లో కొన్ని రకాల అమైనో యాసిడ్లు తక్కువగా దొరుకుతాయి. తృణధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుల సమ్మేళనంగా మన ఆహారాన్ని మలచుకుంటే ఇవన్నీ దొరకడం కష్టమేం కాదు. ఇందుకోసం, 3:1 నిష్పత్తిలో ధాన్యాలు, పప్పులు కలిపి తీసుకోవాలి. రోజూ పావు లీటరు పాలు దీనికి జోడించాలి. కందులు, పెసలు, ఉలవలు, మినుములు, బఠాణీలు, శనగలు, బొబ్బర్లు, బీన్స్‌లాంటి చిక్కుడు జాతి గింజల్లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. అలాగే బాదం, పిస్తా, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, గుమ్మడి, అవిసె గింజల్లో కూడా ఇది అధిక మోతాదులో దొరుకుతుంది. విభిన్న రకాలరుచికరమైన వంటల



రూపంలో వీటిని ఆహారంలో భాగం చేయడం ద్వారా మనం పిల్లలకు కావలసిన ప్రొటీన్‌ని అందించగలుగుతాం. ఉడికించిన శనగలు, అలసందలు, బొబ్బర్లతో గుగ్గిళ్లు చేసి పెట్టొచ్చు. పెసరట్టు పప్పుల చట్నీ, పెసలు కందులు వేసిన కిచిడీలు,బిసిబేళాబాత్, పచ్చిశనగపప్పు గోధుమపిండితోచేసే పోలెలు కూడా మంచివే. పనీర్‌పులావ్, సోయా పులావ్ లాంటివీ బాగుంటాయి. మొలకెత్తిన గింజలతో చేసే స్టీమ్డ్ టిక్కా, సున్నుండల్లాంటివి బలాన్నిస్తాయి. ఇడ్లీ, దోశల్లోనూ ప్రొటీన్ దొరుకుతుంది. బతుకమ్మ పండుగకు చేసే రకరకాల సత్తుపొడులు,శనగపప్పు కలిపి చేసే సర్వపిండి కూడా ఈ కోవలోవే. పండ్లలో గింజల్ని కలిపి ఇవ్వచ్చు. దానిమ్మ గింజల్లో గుమ్మడి, పుచ్చ లేదా సన్‌ఫ్లవర్ గింజల్లాంటివి కలిపి పెట్టొచ్చు.

# సీసీఎల్ ప్రోడక్ట్స్‌కు తగ్గిన లాభాలు

ఇన్‌స్టెంట్ కాఫీ తయారీ సంస్థ అయిన సీసీఎల్ ప్రోడక్ట్స్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.730కోట్ల ఆదాయాన్ని, రూ.65.22 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. త్రైమాసిక ఈపీఎస్ రూ.4.90గా నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.522 కోట్లు, నికరలాభం రూ.85.29 కోట్లుగా నమోదయ్యాయి. దీంతో పోలిస్తే ప్రస్తుత నాలుగో త్రైమాసికంలో ఆదాయం పెరిగినప్పటికీ నికరలాభం తగ్గడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం (2023-24) పూర్తి కాలానికి సీసీఎల్ ప్రోడక్ట్స్ ఆదాయంరూ.2,660 కోట్లు కాగా, దీనిపై రూ.250 కోట్ల నికరలాభం, రూ.18.80ఈపీఎస్ నమోదయ్యాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.2,074 కోట్లు, నికరలాభం రూ.283 కోట్లు, ఈపీఎస్ రూ.21.35గా ఉన్నాయి.



గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో, పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఆదాయం పెరిగినప్పటికీ, నికరలాభం

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# వెల్లివిరిసిన మతసామరస్యం...

## గుండె నొప్పితో యువకుడు మృతి



మేడిపల్లి, భీమారం. నవంబర్ 13 (తెలంగాణ పత్రిక) భీమారం మండలంలోని మోత్కరావుపేట గ్రామంలో కమ్మరిపేట గ్రామానికి చెందిన వన్నెల సంజయ్ (23) అనే యువకుడు, తన మేనమామ కొడుకు పెండ్లి సందర్భంగా పెండ్లి అనంతరం బారాత్ డీజే చప్పులలో డాన్స్ చేస్తూ ఒక్కసారిగా గుండె నొప్పితో కుప్ప కూలిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే హాస్పిటల్ కు తరలించగా పరీక్షించిన వైద్యులు సంజయ్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

## డిచ్పల్లి 7వ బెటాలియన్ సిబ్బందికి వైద్య పరీక్షలు



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 14 డిచ్పల్లిలోని 7వ బెటాలియన్ సిబ్బందికి శీనునాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్‌లోని సుమారు 100 మంది కానిస్టేబుళ్లకు పరీక్షలు చేశారు. దంత సంరక్షణపై వైద్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డెంటల్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### - అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం యువకుడు
### - అన్నదాత సుఖీభవ" అంటూ నిండు మనస్సుతో ఆశీర్వదించిన అయప్ప స్వాములు
### - గత మూడేళ్లుగా ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో భిక్ష ఏర్పాటు చేస్తున్న ముస్లిం యువకుడు






పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో మత సామరస్యం వెల్లివిరిసింది. హిందూ-ముస్లిం ఐక్యతకు అద్దం పట్టే ఘటన ఇది. ఓ ముస్లిం సోదరుడు.. అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించి, మత సామరస్యాన్ని చాటుకున్నాడు. మతాలు వేరైనా.. మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లాలోనీ కొత్తగూడ మండల కేంద్రంలో చోటుచేసుకొంది. మండల కేంద్రానికి చెందిన ఎస్.కె.సల్మాన్ పాషా అనే ముస్లిం యువకుడు గురువారం నాడు, మండల కేంద్రంలో నీ గాంధీనగర్ లో ఉన్న అయ్యప్ప గురు స్వామి యాదగిరి, గోవర్ధన్ కుటీరంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి, స్వయంగా సల్మాన్ వడ్డించి మతసామరస్యాన్ని ఘనంగా చాటాడు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోనే గత మూడేళ్ల నుండి అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్ననాని, అదే విధంగా ఈ సంవత్సరం కూడా భిక్షను ఎర్పాటు చేసినట్లు సల్మాన్ తెలిపారు. భిక్ష ఏర్పాటు చేసిన సల్మాన్ ను గురు స్వామి యాదగిరి గోవర్ధన్ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ అంటూ నిండు మనస్సుతో సల్మాన్ ను ఆశీర్వదించారు. భగవంతుని దృష్టిలో అందరూ సమాన మేనని, హిందు, ముస్లింలు కలిసిమెలిసి మెలగాలన్నదే తన అభిమతమని, అందుకే భిక్షను ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా ఉండాలని సల్మాన్ ఆకాంక్షించారు. తన మతంపై ప్రేమ ఉందని, అదే సమయంలో ఇతర మతాలపైనా గౌరవం ఉందని సల్మాన్ తెలిపారు. కులాలు, మతాల పేరుతో ఘర్షణకు దిగి మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్న ఈ సమాజంలో, సల్మాన్ చేసిన ఈ పని మంచి సందేశాన్ని పంపింది. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా హిందువులు, ముస్లింల మధ్య సామరస్య సందేశాన్ని అందించింది అని పలువురు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి యాదగిరి గోవర్ధన్, వాసం వీరాస్వామి, యాదగిరి కిరణ్ కుమార్, మల్లెల వీరాస్వామి, వాట్టం సుదర్శన్, సురేష్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ డయాబెటిస్ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



జగిత్యాల పట్టణం, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) : ప్రపంచ డయాబెటిస్ డే 2024 పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎమ్ఏ) జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్ పరీక్షలు, డయాబెటిస్ పై జగిత్యాల జిల్లా పట్టణంలోని ఐఎమ్ఏ భవన్ లో అవగాహనా కార్యక్రమంలో పాల్గొనీ డయాబెటిస్ అవగాహన కార్యక్రమం పుస్తకాన్ని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా డయాబెటిస్ రాకుండా అదుపుచేయవచ్చని, మంచి జీవన విధానం, వ్యాయామం, ఆహారం తీసుకోవడం ముఖ్యమని తెలిపారు. జగిత్యాల నేడు వైద్యానికి హబ్ గా మారిందని, రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జగిత్యాల నియోజకవర్గంలో 28 పల్లె, బస్తీ దవాఖానా లు మంజూరు అయ్యాయని అన్నారు. జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీ, సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి తో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఐఎమ్ఏ ఆధ్వర్యం లో పల్లెల్లో, దూర ప్రాంతాల్లో ప్రజలకు ఉచిత క్యాంపులు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నూతన ఐఎమ్ఏ కార్యవర్గ సభ్యులు సేవా కార్యక్రమాలు, ఉచిత క్యాంపులో ముందువరుసలో ఉండడం అభినందనీయం అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఐఎమ్ఏ అధ్యక్షులు డా. హేమంత్, ప్రధాన కార్యదర్శి డా. ఆకుతోటా శ్రీనివాస్, ట్రెజరర్ సుధీర్ కుమార్, డా. రాజేశ్వర్ రావు, డా. చక్రధర్, డా. శ్రీధర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వేషాధారణలో చిన్నారి వేదాన్ష



జగిత్యాల పట్టణం నవంబర్ 14( తెలంగాణ పత్రిక) బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారి వేదాన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వేషాధారణ పలువురిని ఆకట్టుకుంది. కాంగ్రెస్ నాయకుడు ముంజాల రఘువీర్ గౌడ్ తనయుడు వేదాన్ స్థానిక బచ్పన్ స్కూల్లో యూకేజీ చదువుతున్నాడు. బాలల దినోత్సవం సందర్భంగా వేషాధారణ ఉండగా ఎమ్మెల్సీని కలిసి కాసేపు ముచ్చటించారు. ఎమ్మెల్సీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతిపక్షలుగా ప్రభుత్వానిపై బురద చల్లడం తప్ప పసలేని ఆరోపణలు

### - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 14నిజామాబాద్ నగర కాంగ్రెస్ భవన్ లో గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించుకోగానే ఏం చేయాలో అర్థం కాని బిజెపి టీఆర్ఎస్ నాయకులు తోక కాలిన కోతుల లాగా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిస్తే అందులో మూడు నెలలు ఎలక్షన్ల సమయం గడిచిందని మిగిలిన సమయంలో ఇచ్చిన హామీలను మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గాని ,ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచడం గాని, రైతు రుణమాఫీ చేయడం గానీ, ఉచితగా సిలిండర్ అందించడం లాంటి హామీలను నెరవేర్చిందని మిగిలిన వాటిని కూడా తొందరలో నెరవేరుస్తుందని ఆయన అన్నారు. రుణమాఫీ కానీ వారికి రుణమాఫీ చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళిక పరంగా ముందుకు వెళుతుందని, 2 లక్షల పైన ఉన్న వారికి పైన మిగిలిన డబ్బులు చెల్లిస్తే రుణమాఫీ అవుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగిందని ,టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు పేరుతో అనర్హులైన వారికి రైతుబంధువేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో అలా కాకుండా అర్హులైన వారికి రైతుబంధు ఇచ్చే విధంగా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తున్నందున రైతుబంధు ఆలస్యం అవుతుందని ప్రజలు గ్రహించారాని ఇది టిఆర్ఎస్ నాయకులు,బిజెపి నాయకులు ఎప్పుడు గ్రహిస్తారో ఆలోచించాలని ఆయన అన్నారు. ఏం మాట్లాడాలో అర్థం కాని స్థితిలో ఉనికి కాపాడుకోవడానికి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ,అసలు ప్రజలకు గాని పార్టీలో గాని అరవింద్ అసలు కనిపించడం లేదని ,తనను ఎవరు పట్టించుకోవడంలేదని ఉనికి నిలబెట్టుకోవాలని నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అదే విధంగా రాష్ట్రస్థాయిలో కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితమైందని కేటీఆర్ హరీష్ రావు ఇష్టం వచ్చినట్టు అబద్ధాలు చెప్తున్నారని ఆయన అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ,ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పి ఇప్పటివరకు వేయలేదని, ఇటీవల తెలంగాణలో వరదలు వచ్చినప్పుడు తెలంగాణకు కనీసం 100 కోట్ల వరకు నష్టపరిహారం తేని బిజెపి ఎంపీ అరవింద్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడడం విడ్డూరంగా ఉంది అని ,అదేవిధంగా గతంలో ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్న ప్రశాంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాకు ఏం చేశాడో చెప్పాలని కనీసం తన నియోజకవర్గంలో పేద వాళ్ళందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేని ప్రశాంత్ రెడ్డి ఈరోజు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉంది అని ,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు ప్రశాంత్ రెడ్డి ఒక్కసారి తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులను ఆత్మ ఆలోచన చేసుకోవాలని, ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామని పేదవాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ,దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన ప్రశాంత్ రెడ్డి ఈరోజు ఏ ముఖం పెట్టి మాట్లాడుతున్నాడో చెప్పాలని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులు మాత్రమే పైనకు కనిపిస్తున్నాయని కానీ దాదాపు రెండు సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ గాని ,కళ్యాణ లక్ష్మి గాని, సర్పంచులకు చెక్కులు గాని, సీఎంఆర్ఎఫ్ చెక్కులు గాని వివిధ కాంట్రాక్టుల బిల్లులు గాని దాదాపు 70 లక్షల కోట్లు పెండింగ్లో పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో టిఆర్ఎస్ చేసిన పాపాలను కడుగుతూనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని, ఇన్ని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విజయోత్సవాలు చేసుకోకూడదో చెప్పాలని అరవిందును ప్రశాంత్ రెడ్డినీ మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. ప్రశాంత్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాకు మంచి చేయకుండా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడడం విడ్డూరంగా ఉంది అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. టిఆర్ఎస్ బిజెపి నాయకులు ప్రజలకు అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఒక్కసారి వారు ఆత్మ ఆలోచన చేసుకొని తమ ప్రభుత్వాలు ప్రజలకు ఏం చేశాయో ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చాయో చూసుకోవాలని ఇచ్చిన హామీలను దాదాపు 80 శాతం పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమని మానాల మోహన్ రెడ్డి అన్నారు.

# గ్రూప్-3 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలి

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి





నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో ఈ నెల 17, 18 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి డి.జి.పి. జితేందర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్, ఇతర ఉన్నతాధికారులు, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం నుండి టి.జి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గ్రూప్-3 పరీక్షల నిర్వహణ, వరి ధాన్యము కొనుగోలు ప్రక్రియ, పత్తి కొనుగోలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రంలో పరీక్ష నిర్వహణ కొరకు 1 వేయి 401 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, దాదాపు 5.03 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని, బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిరంతరంగా విద్యుత్ సరఫరా జరుగాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 58 స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 15వ తేదీ సాయంత్రం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష సంబంధిత సామాగ్రి రీజనల్ స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకుంటుందని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరికి పరీక్షా కేంద్రంలోకి మొబైల్ అనుమతించబడదని, మహిళల కొరకు ప్రత్యేక తనిఖీ ఏర్పాట్లు చేయాలని, ఇన్విజిలేటర్లకు అన్‌లాగ్ చేతిగడియారం అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కొనసాగుతున్న సమయం అభ్యర్థులకు తెలిసేలా గంట ఏర్పాట్లు చేయాలని, ఉదయం 9.30 గం?లకు, మధ్యాహ్నం 2.30 గం?లకు పరీక్ష కేంద్రం గేట్లు మూసి వేయడం జరుగుతుందని, తరువాత ఎవరినీ అనుమతించడం జరుగదని, కళాశాల సిబ్బంది, మీడియా ప్రతినిధులకు పరీక్షా కేంద్రం లోనికి అనుమతి ఉండదని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, రైతుల సౌకర్యార్థం ఆయా కొనుగోలు కేంద్రాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని, నిబంధనలకు లోబడి రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. వరి కోత సమయంలో హార్వెస్టర్ ఆర్.పి.ఎం. నిబంధనలు పాటించాలని, సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని సక్రమంగా గుర్తించాలని, దినపత్రికలు, ఛానళ్ళలో వచ్చే ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలు కొరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి 2.5 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు అంచనా కాగా ఇప్పటి వరకు 76 వేల మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు చేయడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా 300 కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక్క విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో పొందుపరిచిన అంశాలన్నింటినీ స్పష్టంగా సేకరించాలని అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సర్వే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సాఫ్ట్‌వేర్ సిద్ధం చేయడం జరిగిందని, సర్వే పూర్తయిన తరువాత వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీ నుండి శిక్షకులకు సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ గ్రూప్-3 పరీక్షల కొరకు జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 15 వేల 38 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు స్ట్రాంగ్ రూమ్, పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారుల పర్యవేక్షణలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్ల ద్వారా వారికి కేటాయించిన బ్లాక్‌లలో కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో స్పష్టంగా సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గణాంక అధికారి సత్యం, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణాపురం గ్రామంలో విద్యుత్ శాఖ- పొలంబాట కార్యక్రమం

మధిర / ముదిగొండ తెలంగాణ పత్రిక న్యూస్ :-సువర్ణాపురం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ- పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ ముదిగొండ ఏఈ యం. శ్రీనివాస్,లైన్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి లైన్మెన్ భరత్,రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కెపాసిటర్ యొక్క ఉపయోగాలు తెలిపి కెపాసిటర్లు వాడాలని చెప్పారు. అలాగే విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తు ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నట్టయితే విద్యుత్ శాఖ దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని విద్యుత్ శాఖ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి తమ యొక్క సేవలను అందజేస్తారని ఈ యొక్క సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మేరిమేకల



నాగయ్య, లింగయ్య రావూరి రమేష, సింగం అప్పారావు, కుంచం నర్సింహ రావు, మరియు పలువురు రైతులు పలువురు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి

నర్సంపేట నవంబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలోని శంకరం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాజేంద్రప్రసాద్ -ఉష దంపతుల కుమారుడు చిన్నారి నైనీష్ నాయక్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేశ్ తప్పేట రమేశ్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ లింగ గిరి మాజీ సర్పంచ్ భాస్కర్ రాంచంద్ మేగ్య మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు హనుమ నాయక్




రాజేందర్ మహేందర్ రాజు శివ వీరు రవి శ్రీను సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# మహమ్మదాబాద్ కేజీబీవీ స్కూల్ లో ఘనంగా,బాలల దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక ప్రతినిది 15 నవంబర్ మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల,పరిధిలోని కంచనపల్లి కస్తూరిబా గాంది స్కూల్లో బాలల దినోత్సవం మరియు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పిల్లలే ఉపాధ్యాయులుగా మారి బోధనలోని మాధుర్యాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి ఎస్ ఓ లక్ష్మీబాయి బాలికల్లో నిద్రాణమై ఉన్న శక్తులను వెలికితీయడానికి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు ఇట్టి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు నేరుగా బోధనా పద్ధతులను తెలుసుకోవచ్చని, తద్వారా వారు అన్ని రంగాల్లో రాణించగలుగుతారని తెలిపారు. భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చెప్పినట్లు నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, మన దేశ అభివృద్ధి పిల్లలైన మీ పైనే ఆధారపడి ఉందని, విద్యార్థులు బాల్య దశ నుండే క్రమశిక్షణతో తల్లిదండ్రులు, గురువులు బోధించిన మార్గంలో నడవాలని తద్వారా తమకు ఉజ్వల భవిష్యత్తు సాకార మవుతుందని కేజీబీవీ కళాశాల మరియు హై స్కూల్ టీచర్లు స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాలను విద్యార్థుల ఆటపాటలు మరియు డ్యాన్సులు తో ఘనంగా జరుపుకున్నారని తెలియజేశారు. పిల్లలు బోధించిన విధానం ఎంతగానో అలరించింది. అన్ని వృత్తుల కెల్లా అధ్యాపక వృత్తి అత్యుత్తమమైనదని, అన్ని వృత్తులను తయారు చేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సొంతమని బోధనలోని మాధుర్యాన్ని తాము ఎంతగానో ఆస్వాదించినట్లు విద్యార్థులు తెలియజేశారు. ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం...

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 14: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు బాలలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరించారు మధ్యాహ్న భోజనము ఆరోగ్యము హాస్టల్స్ ఉచిత యూనిఫామ్ ఉచిత పుస్తకాలు ఉచిత బస్సు సౌకర్యం లాంటి అంశాలను వివరించారు అలాగే షీ టీంలు భరోసా 1098 హెల్ప్ లైన్ చైల్డ్ ప్రొటెక్షన్ విభాగాల గురించి బాలల హక్కులు బాలల హక్కుల రక్షణ గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ అంజయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిడిపిఓ సౌందర్య ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ రోజా చైల్డ్ ప్రొటెక్షన్



ఆఫీసర్స్ శ్రీనివాస్ లక్ష్మణ్ చైల్డ్ హెల్ప్ లైన్ పరమేశ్వర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు...

# మండల వ్యవసాయ అధికారినికి ఘన సన్మానం

తెలంగాణ పత్రిక పోతంగల్ నవంబర్ 14. పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి నిషితను ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రైతులకు తెలంగాణ ప్రభుత్వం 100% సబ్సిడీ ద్వారా పొద్దు తిరుగుడు( సన్ ఫ్లవర్ ) విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు. రైతులు సకాలంలో విత్తనాలను నాటి సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ అర్జున్ రావు ఏఈఓ శంకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండలం లోని బొద్దుగొండ గ్రామంలో, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం. గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంనకు ముఖ్య అతిథిగా స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ రాము, డాక్టర్ శ్రీనాథ్ లు హాజరై, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెమెన్ అందుబాటులో ఉన్నది. దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనికి సంబందించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 92పశువులు రాగా 40ఎదకు రాని, 32 దూడలకు నట్టల నివారణ మందులు, 12 గర్భకోశ వ్యాధులు, 1కృత్రిమ గర్భధారణ చికిత్సలు




జరిపి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంనకు గోపాల మిత్ర సూపర్వైజర్ ఎండి. జహంగీర్, గోపాల మిత్రులు ఎ. వెంకన్న, ఎ. భాస్కర్, ఎం.సురేష్, గ్రామ రైతు సోదరులు హాజరైనారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు...





**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 14:నల్గొండ కేంద్ర లైబ్రరీ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ గా తనవంతు సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు జరగనున్న జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం పోటి పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ముఖ్యంగా ఈనెల 17 18 తేదీలలో జరగనున్న గ్రూప్-3 పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులు జాగ్రత్తగా పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందాలని అన్నారు. నిర్దేశించిన సమయం కంటే ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, గ్రూప్-3 పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థుల కోసం బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థులు ఓ ఎం ఆర్ షీట్లు జాగ్రత్తగా నింపాలని, ముందే మాదిరి పరీక్ష రాయాలని, అలాగే ఓఎంఆర్ సీట్ లో వృత్తాలను 75 శాతానికి పైగా నలుపుగా చేయాలని, అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలని, ఒకటికి రెండుసార్లు ఆలోచించి జవాబులు పెట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి చీటీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకువెళ్లకూడదని అన్నారు. పరీక్షా సమయం వృథా చేసుకోకుండా పరీక్ష పైన దృష్టి సారించి మంచి మార్కులు పొంది ఉద్యోగం పొందాల్సిందిగా ఆమె సూచించారు. అనంతరం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ వినోద్ రెడ్డి ,గ్రంథాలయ సెక్రటరీ బాలమ్మలు కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి సహకారం అందించాలని కోరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసే విషయంలో తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్,గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ జే .శ్రీనివాస్, లైబ్రేరియన్ నాగయ్య ,తదితరులు ఉన్నారు.

# మామిడి రైతుల సమస్యలు పరిష్కరిస్తాం...

**-మామిడి సీజన్ లో మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకి కనీస వసతులు కలిపిస్తాం%శ్రీ %-మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి**

అబ్దుల్లాపూర్మెట్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):-వచ్చే మామిడి సీజన్లో మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకి సమస్యలు లేకుండా చూస్తామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం రోజు బాటసింగారం పండ్ల మార్కెట్ కి నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మామిడి రైతులు విచ్చేసి సీజన్ లో వారు ఎదుర్కొనే సమస్యలను చైర్మన్ కి విన్నవించడం జరిగింది. పాలకవర్గం పై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను




త్వరగా పరిష్కరిస్తానని చిలుక మధుసూదన్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత...

**-బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్జలుద్దిన్**

బెల్లంపల్లి, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో మంచిర్యాల డిసిపి పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసీపీ సూచనల మేరకు బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్ లో తెల్లవారుజామున బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్జలుద్దిన్ ఆధ్వర్యంలో సర్కిల్ ఎస్సైలు, సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో బాగంగా తనిఖీలు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలను 3 ఆటో సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఉండే అనుమానాస్పద ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్ తో పరిశీలించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలని అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల





సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన తమకు సమాచారము ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్ , తాళ్ళగురిజాల ఎస్సై రమేష్ , నేన్నెల ఎస్సై ప్రసాద్, సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాల దినోత్సవ వేడుకలు

నర్సంపేట నవంబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నల్లబెల్లి మండలం ఇటుకలపల్లి గ్రామం యందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం రోజున జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి పోతురాజు రమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులై స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యార్థతల అధికారి ఆరెల్లి స్నేహాల్, మండల విద్యాధికారి గా తాళ్లపల్లి నికిత ప్రధానోపాధ్యాయులుగా ఎండి చాందిని, మరియు 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుని ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తాము నేర్చుకున్న క్రమశిక్షణ విద్య తమ తోటి విద్యార్థులతో పంచుకోగా తమ నైపుణ్యాన్ని వెలుబుర్చారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పోతురాజు రమాదేవి మాట్లాడుతూ చదువుల్లో రాణించడమే కాకుండా తమ విజ్ఞానంతో రేపటి ఉత్తమ పౌరులుగా సమాజ సేవతో దేశ అభివృద్ధి భవిష్యత్తు కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ



సిబ్బంది జి.కిరణ్, ఏ. రవీందర్, బి. కల్పన, ఫాతిమా, కె. డానియల్ పాల్ , పి సుధాకర్ ఎస్ ప్రతాప్ బి రఘుపతి ఏ ప్రభాకర్ పి వెంకటయ్య జి ఆండాలు ఎం అరుణ డి శ్రీలత ఎస్ వేణు లు పాల్గొనగా ఏఏపిసి చైర్ పర్సన్ పొన్నమహేశ్వరి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏక్ పేడ్ మా కె నామ్ లో భాగంగా చెట్లు నాటిన బూరుగుపల్లి యువకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 14) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామం లో ఈ రోజు కేంద్ర ప్రభుత్వం " ఏక్ పేడ్ మా కె నామ్ "లో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఈరోజు బూరుగుపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగిపల్లి స్వామి కుమార్, శేఖర్ గౌడ్, అనిల్, అజయ్, గంగయ్య, రాజశేఖర్, సాయికుమార్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల ధర్నా

**ములుగునవంబర్14 తెలంగాణ పత్రిక** (ములుగు జిల్లా ప్రతినిధి )విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ని, అడిషనల్ కలెక్టర్ లింగయ్య నాయక్ ని మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ని మరియు ఇతర ఉద్యోగుల మీద తేదీ 11 :11: 2024న వికారాబాద్ లో జరిగిన దాడిని ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ కలెక్టర్ పైన జరిగిన దాడిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అందరి పైన జరిగిన దాడిగా అభివర్ణిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉద్యోగులకు భరోసానిస్తూ ప్రభుత్వం బాధ్యత తీసుకొని భద్రత కల్పించాల్సిందిగా వారు కోరారు. దాడిలో పాల్గొన్న దోషులను కఠినంగా శిక్షించాలని, ఉద్యోగుల జోలికి వస్తే సహించేది లేదని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జెఎసి బాగాసామ్య సంఘాల నాయకులైన లిపోలురాజు టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు, ఎమ్ సంపత్ రావు, టీజీవో ములుగు జిల్లా అధ్యక్షులు, వేం యాకుబ్ రెడ్డి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, రవికాంత్ సిపిఎస్ అసోసియేషన్ అధ్యక్షులు,




మేడి చైతన్య టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి, కె.జీవన్ కుమార్ టి జి ఓ అసోసియేషన్ కార్యదర్శి, ఆర్ రామకృష్ణ టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్, బి అప్పలనాయుడు , పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు పిట్టల రవి, ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్షులు టీ ప్రదీప్, నాలుగవ తరగతి ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు గుగులోతు రమేష్, మరియు టీఎన్జీవో ఉపాధ్యక్షుడు ఏ కుమారస్వామి, గడ్డం రమాదేవి, కే యుగేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రావు, రాంగోపాల్, మేఘన, జయసింత సౌమ్యారెడ్డి, శ్రీవాణి, ఇందిరా, కవిత, జయ, శైలజ, ఇందిరా ప్రియదర్శిని, రబ్బానీ భాష, ప్రశాంత్, నాగార్జున, శ్రీనివాస్ స్వామి, యశ్వంత్ కుమార్, రఘు ప్రసాద్ రాజు, రాజ్ మహమ్మద్, శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు. ఉద్యోగులకుభద్రత కల్పించాలిధర్నాఅనంతరంఉద్యోగులంతా కలిసి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ భద్రత కల్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్, దివాకర టిఎస్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

## జెడ్.పి. పి. ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** గురువారం రోజున మానుకోట జిల్లా పర్యటనలో భాగంగా, గూడూరు మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఐ టి డి ఓ., మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్ర వీరస్వామి, మండల రెవెన్యూ తహసిల్దారు సంగు శ్వేతా, ఇతర ఉన్నత అధికారులతో కలిసి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలకు కావాల్సిన కనీస వసతుల గురించి, విద్యార్థుల సమస్యల గురించి, పాఠశాల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలల దినోత్సవ వేడుకల్లో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. తధానంతరం జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. బాలలంటే జవహర్లాల్ నెహ్రుకు అమితమైన ప్రేమ కాబట్టే, ఆయన జన్మదినం రోజునే బాలల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాల్లు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీకి సొంత కార్యాలయం ఉండాలి

-మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ జయంతికి జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభించాలి

-పార్టీ కార్యాలయం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచనలు

-బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 తెలంగాణ పత్రిక** వనపర్తి జిల్లా కేంద్రం నాగవరం శివారులో నిర్మాణంలో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ



నడ్డా నిర్ణయంలో భాగంగా ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీకి సొంత కార్యాలయం ఉండాలని వనపర్తి జిల్లా కేంద్రంలో నాగవరం శివారులో పార్టీ కార్యాలయం నిర్మాణ పనులను మొదలు పెట్టడం జరిగిందని నిర్మాణం 75/% పూర్తి అయ్యిందని డిసెంబర్ లో 25 న పార్టీ వ్యవస్థాపకులు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా నూతన జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేసుకునే విధంగా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లా పార్టీ నిర్మాణ పనులను పరిశీలించిన వారిలో జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమణ, వెంకటేశ్వర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మయూరినాథ్ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు ఎద్దుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 14** తంగళ్ళపల్లి మండలం తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో గురువారం జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం పరిపాలన కార్యక్రమం లో భాగంగా విద్యార్థులే ఒక్క రోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. ఇట్టి వేడుకలలో స్థానిక వెంకటరమణా రావు (జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్) మరియు సిరిసిల్ల లో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ తడుక సాయి కుమార్, స్థానిక ఉపాధ్యాయులు మీస రవి ముఖ్య అతిథులుగా విచ్చేసి పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి వారిని అభినందించారు. తదనంతరం ఎస్ ఏ 1 తరగతి వారి టాపర్స్ కి పాఠశాల తరపున బహుమతులు అందజేశారు. అనంతరం వెంకట రమణారావు మాట్లాడుతూ. .పిల్లలందరూ మంచి భావి పౌరులుగా ఎదగడానికి చదువుకి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, దానికి పూర్తి స్థాయి సహాయ సహకారలు అందిస్తామని తెలుపుతూ, పాఠశాల కళా వేదికకి పైన కప్పు వేయించి జనవరి 26 వ తేదీ వరకు పూర్తి చేయించుటకు పూర్తి సహకారం అందిస్తామని అలాగే వారి నాన్న గారి జ్ఞాపకార్థం మండలం లో



పదవ తరగతి లో మొదటి స్థానం సంపాదించిన వారికి 5000 రూపాయలు ప్రోత్సాహక బహుమతి అందిస్తామని ప్రకటించారు. డాక్టర్ తడుక సాయి కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికీ కి మంచి ఆరోగ్యం అతి ముఖ్యమని అందుకు ప్రతి విద్యార్థి పౌష్టిక ఆహారం తీసుకుంటూ చక్కగా శ్రద్ధ గా చదువుకుని, గొప్ప లక్ష్యం పెట్టుకొని జీవితం లో ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బూర రవీందర్, కే.వేణు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులుగా నిలిచిన వడ్ల కొనుగోలు కాంటలు..

చోద్యం చూస్తున్న అధికారులు..

మాజీ ఎంపీటీసీ కోటయ్య రాజేందర్ రెడ్డి ఆరోపణ

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 14**..రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రాల్లో వడ్ల కాంటాలు నిర్వహించక నాలుగు రోజులు గడుస్తున్నా చోద్యం చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు.... ఆరుగారాలు పండించిన పంటను అమ్ముకోవడానికి ఎండనకా పగలనకా వడ్ల ఎండ పోసి ఆరబెట్టి రోడ్ల పైన పడి కాపులు కాస్తుంటే చోద్యం చూస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం...... ముఖ్యమంత్రి అయితే పేపర్లలో టీవీల్లో కొనుగోలు విషయాల్లో నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తే అధికారుల పైన చర్యలు తీసుకోవాలని చెప్పడం తప్ప అది ఆచరణలో కనబడడం లేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.... అసలు సిరిసిల్ల జిల్లాలో అధికారులు ఉన్నారా లేరా అనే విధంగా ఉన్నది అంటూ రైతులను నానా గోసలు పెడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ వడ్ల కొనుగోలు కేంద్రాలే నిదర్శనం ఐకెపి కానీ ఫ్యాక్స్ గాని ఎక్కడైనా వడ్ల కొనుగోలు



కేంద్రాలుకు స్థలాలు కేటాయించార వడ్లను జాలి పట్టడానికి యంత్రాలు సమకూర్చారా మరి అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారు ఇకనైనా అధికారులు గంభీరావుపేట కేంద్రాలలో క్వాంటాలు నిర్వహించకపోతే రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుంది ఇకనైనా పట్టించుకుని వడ్ల కాంటలు తొందర అయ్యేలా కృషి చేయాలని రాజేందర్ అధికారులను కోరారు

## డీఈఓ ఎంఈఓ లను పట్టించుకోండి

-విద్యార్థి సంఘాల నాయకులకు సమాధానం ఇవ్వని మండల విద్యాశాఖ అధికారి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14. తెలంగాణ పత్రిక**తెలంగాణ స్టూడెంట్ పరిషత్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావూరం శ్రీకాంత్ కామారెడ్డి జిల్లా జుక్కల్ కాంసెన్సీ మద్నూర్ మండల పరిధిలోగల పెద్ద ఎక్లరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించడం జరిగింది ఈ ఉన్నత పాఠశాలలో అరకొరగా వసతులు నాణ్యమైన భోజనం మాకు కరువైపోయిందని విద్యార్థుల మొర సరైనటువంటి వాష్రూమ్స్ లేవని పడిపోయిన రేకుల షెడ్ లోని వంట వండుతున్నారని అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా వచ్చినటువంటి



రూపాయలను సరైనటువంటి పూర్తి పనులకు వినియోగించలేదని విద్యార్థి సంగం నాయకుల దృష్టికి రావడంతో గురువారం రోజున తెలంగాణ స్టూడెంట్ పరిషత్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావరం శ్రీకాంత్ మద్యన భోజనాన్ని పరిశీలించాలని వెళ్తే ఆ పాఠశాలలో ఉన్నటువంటి ఎం నాగయ్య అనే ఉపాధ్యాయులు మా ఎంఈఓ పర్మిషన్ లేనిదే ఏ విద్యార్థి సంఘం నాయకులకు మేం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసే అవకాశం ఇవ్వమని చెప్పారని ఓ పత్రిక ప్రకటనలో మావురం శ్రీకాంత్ విద్యార్థి సంఘం నాయకులు తీవ్ర ఆవేదనను మండల విద్యాశాఖ అధికారిపై వ్యక్తం చేశారు

## కాంగ్రెస్ నాయకుడు సమాద్ నవాబ్ కుమారుడి

## వివాహ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

- వివాహానికి హాజరైన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ..
- 7వేల మందికి అద్భుతమైన విందు ఏర్పాట్లు..

**చిగురుమామిడి,నవంబర్ 14(తెలంగాణ పత్రిక)**:కాంగ్రెస్ పార్టీ టీపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏం ఏ సమాద్ నవాబ్ కుమారుడు,ఎంఏ అహాద్ నవీద్ సోదరుడు ఎం ఏ హలీం నవాజ్ వివాహ రిసెప్షన్ వేడుకలు కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ హాల్లో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు విజయ రమణారావు,వడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ రిసెప్షన్ లో దాదాపు 7వేల మందిని పిలిచి అద్భుతమైన విందు ఏర్పాట్లు చేశారు. ఈ విందులో పలు పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భావి భారత నిర్మాతలు నేటి విద్యార్థులే

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరిప్రసాద్ రెడ్డి



**తెలంగాణ పత్రిక నవంబర్ 14** గురువారం నాడు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం మరియు బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరిప్రసాద్ రెడ్డి పాల్గొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్లలో సైన్స్ ల్యాబ్ ప్రారంభం చేసారు. ఎస్ఐ మాట్లాడుతూ మన దేశ భావి భారత నిర్మతలు నేటివిద్యార్థులే అన్నారు, నేను కూడా చిన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. చదువు ద్వారనే మనం ఉన్నతస్థితికి ఎదుగుతాము అన్ని మరియు తల్లిదండ్రులు తమ్మ పిల్లలు ఎల్లా చదువుతున్నారో కూడా తెలుసుకోవటానికి తప్పని సరిగా పేరెంట్స్ మీటింగ్ హాజారు కావాలి



అన్నారు. తల్లిదండ్రులు తప్పని సరిగా పిల్లలతో రోజు మాట్లాడాలని వారితో గడపాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు కోలాటం, నృత్యాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్దలను ఆకట్టుకునాయి. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెల్పొందిన విద్యార్థులకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరిప్రసాద్ రెడ్డి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ అధ్యక్షత వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ, రైతు సంఘం నాయకులు స్వరాజ్యం బాబురెడ్డి, ఉపాధ్యాయులు, వెంకటేశ్వర్లు, ఈశ్వర్ రెడ్డి, బాలమ్మ, ఇందిర, రమేష్, విద్యా వాలంటీర్లు. కవిత, శివాని, తల్లిదండ్రులు మరియు పెద్దలు పాల్గొనారు.

## హబ్సిగూడ గాంధీ నగర్ లో ప్రియాంక చెక్కా ఐఏఎస్ పర్యటన,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)**ప్రియాంక చెక్కా, ఐఏఎస్ డిప్యూటీ సెక్రటరీ ఎం ఏ యూ డి , తెలంగాణ ప్రభుత్వ మేడమ్ గాంధీ గిరిజన బస్తీ కాలనీ, హబ్సిగూడలో ఎస్ ఈ ఈఈ పి సి యు



ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు ప్రక్రియ ఫారమ్‌లను తనిఖీ చేసిన అనంతరము భద్రంగా ఉంచారు డిప్యూటీ కమిషనర్, ఉప్పల్ సర్కిల్–, ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులతో పాటు పర్యవేక్షక అధికారులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ చదువుకుని మంచి జీవితాన్ని పొందాలి

## గ్రంథాలయం చదువల నిలయం ప్రతి రోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి పేదవారీగా పుట్టినందుకు సంతోషించాలి పిల్లల దినోత్సవానికి ప్రత్యేక ఉంది జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు నవంబర్14 తెలంగాణ పత్రిక** (ములుగు జిల్లా ప్రతినిధి )గ్రంథాలయం చదువల నిలయంఅని, ప్రతి రోజూ పుస్తకాలు చదవడంఅలవాటు చేసుకోవాలనీ, జవహర్లాల్ నెహ్రూపుట్టినరోజు సందర్భంగా పిల్లల దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేకత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకొని మంచి జీవితాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లైబ్రరీ కార్యాలయంలో 57వ జాతీయ గ్రంథాలయం దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు బానోతు రవిచంద్ర తో కలిసి జ్యోతి ప్రజలను చేసి వారోత్సవాలను ప్రారంభించారు. జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారి కుటుంబంలో పుట్టినందుకు పిల్లలు సంతోషించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలనీ సూచించారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయంలో దేశంలోని ప్రజలు కడుపేదరికంలో ఉంటూ తినడానికి తిండి దొరకక అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జవహర్లాల్ నెహ్రూపిల్లలుచదువుకోవడానికి వలు కార్యక్రమాలను ప్రారంభించడంతో ఈరోజు పిల్లలదినోత్సవం జరుపుకోవడంజరుగుతుందని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు 22 సంవత్సరాల లోపు ఉన్నత చదువులు చదివి మంచి జీవితాన్ని ఎంచుకోవాలని, చిన్నతనంలో ఎవరికి ఏమి తెలియదని పుస్తక పటన ద్వారానే అన్ని విషయాలు తెలుసుకోగలుగుతారని సూచించారు. మంచి అవకాశాలను వృధా చేసుకోకుండా మంచి మనిషిగా మెదులుతూ పదిమందికి సహాయపడే కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు తమ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని అన్నారు. తాను సైతం ఒక చిన్న పల్లెటూరు గ్రామంలో జన్మించాలని తమ తల్లిదండ్రులు పూజ సామాగ్రి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న సమయంలో పాత పుస్తకాలను ముందు వేసుకుని పలు విషయాలు తెలుసుకొని నేడు ఈ స్థాయికి చేరుకున్నానని పిల్లలకు గుర్తు చేశారు. తమ తల్లిదండ్రులు సైతం పెద్దగా చదువుకోలేదని తాను చిన్నప్పటి నుండే ఇంగ్లీష్ మాట్లాడుకోవడం నేర్చుకున్నానని, మంచి చదువులు చదివితే ఏదైనా సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. తాను చదువుకుంటున్న సమయంలో విద్యా బోధన చేయడానికి ఇలాంటి అవకాశాలు



లభించకపోయేదని, నేడు ఉన్నత చదువులు చదువుకోవడానికి అనేక అవకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు.

జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం నూతన హంగులతో నిర్మించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అలివేలు, ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది, యువతి, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 14( తెలంగాణ పత్రిక)నవంబర్ 14** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రామ్ నరసయ్య నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కూచూరు ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి 15 నవంబర్. మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని కూచూర్ ఎంపీటీసీ బోజాచారి అన్న వడ్ల కుమారస్వామి నిన్న గురువారం అకాల మరణం చెందారు. మరణ వార్త విన్న టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి కూతురు గ్రామానికి కుమారస్వామి గ్రామస్తుల తో కలిసిమెలిసి ఉండేవారని దైవ కార్యక్రమాల్లో ముందుండి చురుకుగా నడిపించేవాడని, గుర్తు చేసుకున్నారు. అకాల మృతిని చింతిస్తూ భోజయ్య ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని తెలిపి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమం లో కూచూర్ నాయకులు సంజీవరెడ్డి, నాగిరెడ్డి బైరు రవీందర్ టి గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 14( తెలంగాణ పత్రిక): గురువారం కేసముద్రం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ నందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్,బండారు దయాకర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,దమరకొండ ప్రవీణ్,మార్కెట్ డైరెక్టర్ ఆయుబ్ ఖాన్, మాజీ ఉప సర్పంచ్ భనోత్ వెంకన్న,మైనార్టీ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,తరాల సుధాకర్,ఎండీ తాజొద్దీన్,పోకల శ్రీనివాస్,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వేంకట్ రెడ్డి,జల్లె యకబ్రం, ప్రతాప చారి,ఎండీ రషీద్ ఖాన్, బదవత్ శంకర్,ఎండీ నవాజ్ అహ్మద్,వెలిశాల కమల్, బదవత్ సుమన్,నయీం,రామచందర్,బల,హనుమ,ఎండీ అలీం, మద్ది శ్రీనివాస్ రెడ్డి,కళాధర్,బాధ్య,బల్మోహన్, ఉప్పునుతల శ్రీను,గొట్టం రమేష్,సురేష్,ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఆర్అండ్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 14, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండలంలోని ఆర్అండ్ఆర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందని, కావున తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలకే పంపి మరింత బలోపేతం చేయాలని కోరుతూ పద్య, గద్య పఠనంలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులని అందజేసి పాఠశాల పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో కలెక్టర్ నిధులచే కొనుగోలు చేసిన సైన్స్ పరికరాల ల్యాబ్ ను ప్రారంభించారు. మల్లన్నసాగర్ లో అన్నీ కోల్పోయి వచ్చిన తమ పిల్లల భవిష్యత్తుకు ఈ పాఠశాల అనతి కాలంలోనే బంగారు బాటగా రూపుదిద్దు కోవడంలో ప్రధాన పాత్ర



పోషిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరీముద్దీన్ ను గ్రామ పెద్దలు తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్'కు ఘన సన్మానం. చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి



వాజేడు మండల ప్రతినిధి తెలంగాణ పత్రిక న్యూస్ నవంబర్ 14 వాజేడు మండల కేంద్రంలో పేరూరు పోలీస్ స్టేషన్'కి నూతనంగా వచ్చిన ఎస్సై కృష్ణ ప్రసాద్' ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా'తో సన్మానించి హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్. ఈ కార్యక్రమంలో వాజేడు మండల తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు ముత్తబోయిన ప్రసాద్, బొల్లె రమేష్, కాళేశ్వరపు సంతోష్, గారె విక్రమ్, తోలెం సంతోష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలి ఘనంగా అభయ ఆంజనేయస్వామి శంకుస్థాపన




ఏటూరునాగారం నవంబర్14తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ఏటూరునాగారంమండలంలోఅన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ప్రజల శ్రేయస్సు కొరకు 45 ఫీట్ల విగ్రహాన్ని జాతీయ రహదారి వెంట నిర్మించే తలపెట్టామన్నారు జాతీయ రహదారి 163 రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరిగి వాహనదారులు మరణించడం ప్రమాదాల బారిన పడటం జరుగుతుంది. అవన్నీటికి నిర్మూలించా లని ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది . ఆంజనేయ స్వామి: సనాతన ధర్మం యొక్క బలమైన ప్రతిబింబంఆంజనేయ స్వామి, సనాతన ధర్మంలో అత్యంత ప్రజాదరణ పొందిన దేవతల్లో ఒకరు. హనుమాన్‌గా కూడా పిలువబడే ఆయన, శ్రీరామచంద్రుని అత్యంత భక్తుడు మరియు అనుచరుడు. ఆయన శక్తి, బలం, భక్తి మరియు తెలివితేటలకు ప్రతీక. ఆంజనేయ స్వామి, సనాతన ధర్మం యొక్క అనేక ముఖ్యమైన విలువలను ప్రతిబింబిస్తారు. ఆంజనేయుడు స్వామి ఎందుకు ప్రత్యేకం? భక్తి యొక్క ప్రతిరూపం: ఆంజనేయ స్వామి తన ఈశ్వరుడైన శ్రీరామచంద్రునిపై అపరిమితమైన భక్తిని కలిగి ఉన్నాడు. ఆయన భక్తి, సనాతన ధర్మంలో భక్తి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. శక్తి మరియు బలం: ఆంజనేయుడు స్వామి అపారమైన శక్తి మరియు బలానికి ప్రతీక. ఆయన తన శక్తిని ఎల్లప్పుడూ ధర్మాన్ని కాపాడటానికిఉపయోగించాడు. తెలివితేటలు: ఆంజనేయ స్వామి అత్యంత తెలివైన వ్యక్తి. ఆయన వేదాలు, శాస్త్రాలు, ఆయుర్వేదం వంటి అనేక శాస్త్రాలలో ప్రావీణ్యం సంపాదించాడు.

సేవా భావం: -ఆంజనేయుడు స్వామి ఎల్లప్పుడూ ఇతరులకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటాడు. ఆయన సేవా భావం, సనాతన ధర్మంలో సేవ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఆంజనేయుడు స్వామి సనాతన ధర్మంలో ఏమి నేర్పుతాడు? భక్తి యొక్క శక్తి: - భక్తి ద్వారా ఏదైనా సాధించవచ్చు అని ఆంజనేయుడు స్వామి నేర్పుతాడు. ధర్మాన్ని కాపాడాలి: -ధర్మం మన జీవితంలో అత్యంత ముఖ్యమైన విషయం అని ఆంజనేయుడు స్వామి నేర్పుతాడు. శక్తిని సానుకూలంగా ఉపయోగించుకోవాలి: తన శక్తిని ఎల్లప్పుడూ ధర్మాన్ని కాపాడటానికిఉపయోగించినట్లు, మనం కూడా మన శక్తిని సానుకూలంగాఉపయోగించుకోవాలి. జ్ఞానం అనేది శక్తి: జ్ఞానం అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం అని ఆంజనేయుడు స్వామి నేర్పుతాడు. సేవ చేయడం ఆనందం:ఇతరులకు సేవ చేయడం అనేది అత్యంత పవిత్రమైన కార్యం అని ఆంజనేయుడు స్వామి నేర్పుతాడు. అని లక్ష్మణ్ బాబు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆంజనేయ స్వామి మాల దారులు ప్రజా ప్రతినిధులు మహిళలు భక్తులు పాల్గొనడం జరిగింది.

## మద్దతు ధర పెరిగే.. రైతు మురిసె

భానుపురి:కేంద్ర ప్రభుత్వం వివిధ పంటల మద్దతు ధర పెంచింది. వరితోపాటు 14 రకాల పంటలకు మద్దతు ధరలను పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. వరికి రూ.117, మొక్కజొన్నకు రూ.135, నువ్వులకు 632, పత్తికి 501, వేరుసెనగకు రూ.406 ధరలు పెంచి సాగును ప్రోత్సహించింది. గతంతో పోల్చుకుంటే ఈసారి మద్దతు ఎక్కువగానే కేంద్రం పెంచింది. ఉమ్మడి జిల్లాలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో ఏటా 12 లక్షలకు పైగా అన్నదాతలు వరిసాగు చేస్తుంటారు. 25 నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంది. ఇందులో 90 శాతం మేర భారత ఆహార సంస్థ సేకరిస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా వరి సాగు చేపడతారు. ఆ తర్వాత పత్తిను ఎక్కువగా సాగు చేస్తున్నారు.

దీంతో మద్దతు ధర పెంచటంతో కర్షకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సన్న ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ ఇస్తామనడంతో రైతుల ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వరి సాగు చేసే రైతులకు కేంద్రం పెంచిన మద్దతు ధరతో ప్రయోజనం కలుగనుంది. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో ఎక్కువగా వరి సాగుపై ఆధారపడతారు. మద్దతు ధర పెరగటం, రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇవ్వనుండటంతో రైతు లాభాల బాటలో పయనించనున్నారు.

## టిటిడబ్ల్యూ అసిస్టెంట్ డైరెక్టర్ కి వినతి పత్రం



నర్సాపూర్ప్రతినిధి. నవంబర్14 (తెలంగాణ దినపత్రిక) కౌడిపల్లి. గత తొమ్మిది సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, జీతాలను పెంచమని గత ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన ప్రయోజనం లేకపోయిందని గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ బాధను గుర్తించి నెలవారీగా జీతాలు చెల్లిస్తూ సి ఆర్ టి లుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇందిరా కి ఉపాధ్యాయులు నరేందర్,మంజుల,రాజేశ్వరి,సత్య గౌడ్,వినోద పునీల్ కుమార్,వెన్నెల వినతి పత్రాన్ని అందజేశారు

## రైతు వేదిక బాగుంది.. నిర్వహణే భారమైంది !

పరకాల:వ్యవసాయ శాఖ సేవలను రైతులకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో రైతు వేదికలు ప్రారంభించారు. 2020లో మూడు, నాలుగు గ్రామాలకు కలిపి ఒకచోట ఏర్పాటు చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 334 నిర్మించారు. ఒక్కో దానికి రూ.30 లక్షలకుపైగా వెచ్చించారు. ప్రస్తుతం వీటి నిర్వహణ ఆర్థికంగా భారమవుతోంది. ఏడాది నుంచి నిధులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏఈవోలు ఈ వేదికల్లో అందుబాటులో ఉండి పంటల సాగులో ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వడమేగాక రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల అమలు, వాటిపై దరఖాస్తుల స్వీకరణ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి. ప్రతి మంగళవారం రైతు నేస్తం, శుక్రవారం రైతులకు శిక్షణ ఇవ్వాలి. ఇంత వరకు బాగానే ఉండగా నిర్వహణకు నిధులు రాకపోవడంతో ఆర్థికంగా కష్టాలు మొదలయ్యాయి. రైతు వేదిక నిర్వహణ ఖర్చుల కింద ప్రతి నెల రూ.9 వేలు ఇస్తారు. వీటిని విద్యుత్తు ఛార్జీలు, తాగునీరు, గదులను శుభ్రం చేయడం, స్టేషనరీ, జిరాక్స్, శానిటరీ, మినీ లైబ్రరీ, చిన్న చిన్న మరమ్మతులు, రైతు శిక్షణలకు వినియోగించాలి. ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వడమేగాక రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల అమలు, వాటిపై దరఖాస్తుల స్వీకరణ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్" అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి లకు నేషనల్ అవార్డు

### నేడు హైదరాబాద్ లోని సిటీ కల్చరల్ సెంటర్ ఆడిటోరియంలో.. డాక్టరేట్ పట్టా, భారతీయ స్ఫూర్తి సేవ రత్న జాతీయ అవార్డు ప్రధానం

మంగపేట, నవంబర్14 (తెలంగాణ పత్రిక ): ఏ.ఎస్.ఐ.ఏ వేదిక ఇంటర్నేషనల్ కల్చర్, రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు మంగపేట మండల కేంద్రంగా11 సంవత్సరాల పాటుగా "జ్వాలా చారిటబుల్ ట్రస్ట్" వారు చేస్తున్నటువంటి వివిధ సామాజిక,విద్య,వైద్య, ఆర్థిక, పలు రకాల సేవలను గుర్తించి "జ్వాలా చారిటబుల్ ట్రస్ట్"వ్యవస్థాపక చైర్మన్ కోడెల నరేష్, ట్రస్ట్ ప్రధానకార్యదర్శి మునిగల రాకేశ్ లకి "భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డు,డాక్టరేట్ పట్టా ను ప్రధానం చేసేందుకు బుధవారం ప్రకటించారు. ఈమేరకు నేడు (శుక్రవారం) హైదరాబాద్ లో గల సిటీ కల్చరల్ సెంటర్ ఆడిటోరియంలో డాక్టరేట్ పట్టా, భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డ్‌ను వారికి ప్రధానం చేయనున్నారు.కోడెల నరేష్ ,మునిగాలా రాకేశ్ లు మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ డాక్టరేట్ కి సెలక్ట్ కావడం ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని జ్వా లా ట్రస్ట్ కి సహకరించిన వారందరికి పేరుపేరునా శిరసు వంచి పాదాభివందనం తెలియజేస్తు ఈ డాక్టరే ట్ ఈ అవార్డ్ మా సొంతం కాదు ఇది



మన అందరిదీ మమ్మల్ని ఎంతగానో ఆదరించి మాపై నమ్మకం తో సహాయం చేసి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చి ముందుకు నడిపించిన అందరికీ ముక్యం గాపాత్రికేయులకు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా వారికి అన్ని డిపార్ట్మెంట్ అధికారులకు అన్ని పార్టీల నాయకులకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మీ అందరిని ఎప్పటికీ మర్చిపోమని ఇక ముందు కూడా మాకు ఎల్లవేళలా తోడు ఉండాలని ఒక కుటుంబంలా కలిసిమెలిసి మాతో ఇలాగే ప్రయాణం చేయాలని ఆ ఆపదలో ఉన్నవారికి మన జ్వాలా ట్రస్ట్ తరుపున ఎంతోమంది కి సహాయం అందించాలని కోరారు.

## తీవ్ర అనారోగ్యంతో వ్యక్తి మృతి



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 14( తెలంగాణ పత్రిక) అనారోగ్యంతో రక్త వాంతు చేసుకొని కేసముద్రం రైల్వే స్టేషన్ ఆవరణంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్సైమురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం గూడూరు మండలం రాజానపల్లి గ్రామం కాలనీ తండా కు చెందిన ధరావత్ రవీందర్ (27)అను వ్యక్తి గత కొంత కాలంగా టీబీ జబ్బు తో బాధపడుతు గుంటూరు లో ఒక హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటు న్నాడు. ఇదే క్రమంలో 13.11.2024 రోజున ఉదయం సమయంలో గుంటూరు వెళ్లి చికిత్స చేయించుకొని వస్తూ గురువారం రోజున ఉదయం సమయంలో కేసముద్రం రైల్వే స్టేషన్ లో దిగి అస్వస్థతో బాధపడు తూ స్టేషనులో రక్త వాంతులు వస్తుండగా బయటకి వచ్చి కూర్చొని రక్తం కక్కుకొని అక్కడే మరణించాడు. ఇట్టి విషయం బంధువుల ద్వారా మృతుడి భార్య అయిన అనుష తెలుసుకొని వచ్చి పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయనైనదనీ మురళీధర్ రాజ్ తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 14( తెలంగాణ పత్రిక) మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు స్కూల్ యూనిఫామ్ ధరించి, పుస్తకాలు చేతబట్టి పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయుల వేషాధారణతో పాఠశాలకు వచ్చి విద్యార్థులకు విద్యాబోధన చేయడం ఎంతో ఆకట్టుకుంది. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, చాచా నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని, పిల్లల హక్కుల కోసం ఎంతో కృషి చేశారని, అందుకు ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో డీఈవోగా జాటోత్ నందిని, కరస్పాండెంట్ గా చీకటి ప్రేమ్ కుమార్, ప్రిన్సిపల్ గా కాసాని హరీష్, ఎంఈఓ గా ఎడవల్లి రిత్విక్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గడ్డమీద నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం : పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ వి.పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఈ బాలల దినోత్సవం పిల్లలను ఉత్సాహపరచడానికి, వారిని గౌరవించటానికి అంకితం చేసిన రోజు. పిల్లలను ఎంతో ప్రేమించే పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం ఈ బాలల దినోత్సవం మనమందరం వైభవంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు. ఈ ప్రత్యేకమైన రోజున ప్రతి పిల్లలకు ప్రేమ, గౌరవం, వారు భవిష్యత్తులో ఎదగడానికి అవకాశాలు ఇవ్వాలని,వారి కలలను నిజం చేసేందుకు పెద్దలుగా మన వంతు సాయాన్ని చేయాలని, బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని,సమాజంలో పిల్లల ప్రాముఖ్యతను చెప్పే సందర్భమని,ఈ దేశ భవిష్యత్తు పిల్లలు మీదే ఆధారపడివుందని ఆయన అన్నారు.పిల్లలు వేరే వారితో పోల్చుకోకూడదని, ప్రతి పిల్లల్లో ఏదో ఒక నైపుణ్యం ఉంటుందని, వాటిని గుర్తించి ఆయా రంగాలలో అభివృద్ధి చెందటానికి తగిన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పిల్లల్లో సృజనాత్మకతను తల్లిదండ్రులు వెలికి తీయాలని అన్నారు. మన జిల్లాలో ఎంతో నైపుణ్యం కలిగిన పిల్లలు ఉన్నారని, ఈమధ్య ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన ఆటల పోటీల్లో ఐటీడీఏ వారు ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్నారని, వారిని చూసినప్పుడు నాలో ఎంతో ప్రోత్సాహం కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన బాల్యంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల గురించిన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు. పిల్లలు స్వతంత్రంగా జీవించే విధంగా మనం అందరం చర్యలు చేపట్టాలని తెలిపారు. పెద్ద పెద్ద కోచింగ్ సెంటర్లలో చదివితేనే విజయం సాధిస్తాం అనేది అపోహ మాత్రమే అని దానికి ఉదాహరణ నేను అని కలెక్టర్ తెలిపారు. మనకు వున్నా సౌకర్యారాలను అందిపుచ్చుకొని విజయాలను సాధించాలన్నారు. ప్రస్తుతం గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయని, నెహ్రూ తన కూతురికి రాసిన లేఖలను చదవడం ద్వారా వారికి దేశం మీద ఉన్నటువంటి అభిమానం మరియు తనకున్న దేశభక్తి మనకు తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఒకప్పుడు వచ్చినటువంటి చందమామ కథలు, చంపక్ కథలు వంటి పుస్తకాలు ఇప్పుడు మనకు ఎక్కడ దొరకటం లేదని, కాబట్టి విద్యార్థినీ,విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లి మంచి పుస్తకాలను చదవటం ద్వారా మంచి జ్ఞానాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఐటీడీఏ మనో వికాస్ పాఠశాల అంగవైకల్యం కలిగిన విద్యార్థినిలు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం జిల్లాలో వివిధ రంగాలలో



ప్రావీణ్యం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు, పుస్తకాలు మరియు బహుమతులు అందించారు. బీఎస్సీ నర్సింగ్ చేయడానికి గాను తోటకూర రమేష్ (ఎన్నారై ) 1,00,000 చేసిన ఆర్థిక సహాయం చెక్కును కలెక్టర్ ద్వారా కుసుమ కుమారి విద్యార్థినికి అందించారు. అనంతరం "ది ఇన్నర్ వరల్డ్ ఆఫ్ చిల్డ్రన్ "అనే పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనినా, సి డబ్ల్యూ సి చైర్మన్ భారత రాణి, సి డబ్ల్యూ సి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, అంబేద్కర్, వివిధ పాఠశా లల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పిల్లలుమరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ గడ్డపై భవిష్యత్తులో శాశ్వతంగా బీజేపీ ప్రధానిగా అధికారం ఉంటుంది

- రాష్ట్ర పార్టీ లక్ష్యం మేరకు సభ్యత్వ నమోదులో వనపర్తి నియోజకవర్గం ముందంజ
- మహారాష్ట్రలో బిజెపి సారధ్యంలో ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం
- హిందువులంతా భారతీయ జనతా పార్టీని భారత దేశ పార్టీగా సొంతం
- బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్





వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 తెలంగాణ పత్రిక భారతీయ జనతా పార్టీ వనపర్తి రూరల్ మండల సంస్థాగత మరియు స్థానిక ఎన్నికలపై వర్క్ షాప్ మండల అధ్యక్షులు సంద వెంకటేష్ అధ్యక్షతన లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ లక్ష్యం మేరకు సభ్యత్వ నమోదులో వనపర్తి నియోజకవర్గం ముందంజలో ఉండడం అందులో వనపర్తి రూరల్ మండలం అత్యధిక సభ్యత్వాలు చేయించడం పార్టీ సంస్థాగత బలాన్ని పెంచేందుకు దోహదపడిందని ఇదే ఉత్సాహంతో పోలింగ్ బూత్ కమిటీలు మండల కమిటీలు పూర్తిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలు అమలుకై ఖర్చు పెట్టాల్సిన తెలంగాణ ఖజానాను మహారాష్ట్ర ఝూర?ండ్ ఎన్నికల్లో ఖర్చు పెడుతూ రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశాడని, రాష్ట్రంలో 6 హామీలు అమలు చేశామని మహారాష్ట్రలో రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మరని మహారాష్ట్రలో బిజెపి సారధ్యంలో ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో ఒక ఎంపీ గెలుపు 2019 ఎన్నికల్లో నలుగురు ఎంపీలు 2024 లో అది 8 కి చేరుకుందని 2029 ఎన్నికల్లో 16 ఎంపీలను బిజెపి గెలుస్తుందని ఢిల్లీ గడ్డపై 2029 లోనే కాదు భవిష్యత్తులో శాశ్వతంగా బీజేపీ ప్రధాని అధికారంలో ఉంటారని హిందువులంతా భారతీయ జనతా పార్టీని భారత దేశ పార్టీగా సొంతం చేసుకోబోతున్నారని తద్వారా హిందువుల సంఘటితంతో బిజెపి చరిత్ర సృష్టించబోతుందని కాంగ్రెస్ కనుమరుగు కానున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మండల సంస్థగత రిటర్నింగ్ అధికారి,మాజీ జడ్పీ చైర్ పర్సన్ ఆర్.లోకనాథ్ రెడ్డి అసెంబ్లీ సభ్యత్వ కన్వీనర్ మున్నూరు రవీందర్, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర రెడ్డి,ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మయూరినాథ్ జిల్లా అధికార ప్రతినిధి%ఆ%మీడియా ఇన్చార్జి పెద్దిరాజు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్,మండల ప్రధాన కార్యదర్శిలు పోతు శ్రీనివాసులు వాకిటి సుదర్శన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పోలేమోని బాలరాజ్,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి,అంజి,వెంకటేష్, నాయక్ చిన్నయ్య,యాదవ్ బీసీ రెడ్డి, మంద సోమన్న,సత్యనారాయణ, రావు వారాల రాఘవేందర్,మహేష్, తిరుమలేష్,తదితరులు పాల్గొన్నారు.

# వెంపటి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

తుంగతుర్తి : నవంబర్ 14. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: తుంగతుర్తి నియోజకవర్గంషేక్ జానీ. తుంగతుర్తి మండలంలోని వెంపటి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు బాలల దినోత్సవంను పురస్కరించుకొని. మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ మాట్లాడుతూ బాలల దినోత్సవం అనేది పిల్లల అమాయకత్వం, ఉత్సుకత, శక్తి, ఉత్సాహాన్ని జరుపుకునే రోజని. బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, బాలల హక్కులు, వారి సంక్షేమం మరియు వారి భవిష్యత్తు భద్రత గురించి ఆలోచించడానికి సమయం దొరికిన సందర్భం అని,అలాగే స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించడంతో పాటు, భారతదేశాన్ని పునర్నిర్మించడంలో, ప్రజాస్వామ్యాన్ని స్థాపించడంలో ఇంకా బలోపేతం చేయడంలో పండిట్ నెహ్రూ పోషించిన పాత్రను భారతదేశం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని. బాలల హక్కులు, వారి సంక్షేమం,



వారి సంతోషం గురించి సమాజానికి అవగాహన కల్పించడమే బాలల దినోత్సవం ముఖ్యఉద్దేశం అని అన్నారు. విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో, పాటలతో, నృత్యాలతో,ఏకపాత్రాభినయాలతో, నాటికలతో వేదిక మీద ప్రదర్శించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృం దం పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మనబోయిన నవీన, కుమార్,మిట్ట గడుపుల విక్రం, గుండ్ల ఆంజనేయులు, శీలోజ్ రమాదేవి, జీడి అనిల్ ,అబ్బగాని మంజులలు తదితరులు పాల్గొన్నారు

# వాజేడు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏర్పాటు

- మండల సీనియర్ నాయకులు చెన్నం స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర అధికారప్రతినిధి, బుర్రి సతీష్ మాదిగ





తెలంగాణ పత్రిక వాజేడు నవంబర్ 14: ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ కేంద్రాలుగా మారాలి. స్వార్థపూరిత మాలలు మీ దొందవైఖరి మానుకోవాలి

ఉమ్మడి రిజర్వేషన్ల జనాభా దా మాస్క ప్రకారం పంచుకుందాం. మాలల మేధావులారా దమ్ముంటే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారితో చర్చకు రావాలి. మీ తాట చెప్పులకు భయపడే జాతి మాదిగ జాతి కాదు... ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ. వాజేడు ప్రతినిధి తెలంగాణ పత్రిక న్యూస్ నవంబరు 14 వాజేడు మండల కేంద్రంలో గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ నూతన మండల కమిటీకి ముఖ్య అతిథులుగా బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ గౌరవనీయులు శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు డిసెంబర్ 21న హైదరాబాదులో మాదిగల ధర్మయుద్ధ మహాసభను నిర్వహిస్తున్నాం అందు నిమిత్తము వాడవాడలో గ్రామ గ్రామాల్లో ఉన్న ప్రతి మాదిగ బిడ్డ లు మాదిగల ధర్మయుద్ధ రథయాత్రను నిర్మించడం జరుగుతుంది అందుకు ప్రతి మాదిగ బిడ్డ ఈ మహాసభకు వచ్చి విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ. పేరాల బాలరాం మాదిగ ఏనుగాదుల మొగిలి మాదిగ. నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్నం స్వామి. ఎం ఎస్ పి మండల అధ్యక్షులు చిట్యాల రాకేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బలుసు పాటి స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది,

# గంజాయి కేసులను చేదించిన తూప్రాన్ సిఐ రంగ కృష్ణ గౌడ్ కు రివార్డ్ అందజేసిన మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి





వెల్దుర్తి నవంబర్14 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లాలోని తూప్రాన్ మరియు మనోహరాబాద్ మండలాల్లో 10 కిలోల గంజాయి కేసులు చేదించిన తూప్రాన్ సిఐ రంగ కృష్ణ, గౌడ్ మనోరబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, ఐడి పార్టీ స్టాప్ నర్సింలు, సత్యం,ప్రసాద్ గౌడ్ ముకుందం, శ్రీనివాస రాథోడ్, ప్రశాంత్ రాజులకు గంజాయి కేసు చేదించినందుకుగాను రివార్డ్ అందజేసిన మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

# గుమ్మడం నరసింహకు సీఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు

తెలంగాణపత్రిక నవంబర్ 14నాడు వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామంలో గుమ్మడం సవరయ్య కొడుకు నరసింహకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు కార్యక్రమంలో ఆర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అంటే ప్రజా పాలనలోనే సాధ్యమని నియోజకవర్గంలో లబ్ధిదారులు ఆఫీసులో చుట్టూ తిరగకుండా ఎమ్మెల్యే ప్రత్యేకచొరవ తీసుకొని లబ్ధిదారుల ఇంటికే చెక్కులు పంపించడం సంతోషంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, నాని చిన్నగౌడ్, నరేష్ శెట్టి, కర్ణకర్, మూర్తి, అజ్జుశకిల్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరామర్శ

## 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసిన సమ్మిగౌడ్ ఫౌండేషన్

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 14( తెలంగాణ పత్రిక) కేసముద్రం విలేజ్ గ్రామం లో చైతన్య నగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ముత్తమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ చిలువేరు... ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,కొమ్ము రాహుల్, రవి,జల్లంపల్లి,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల



పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్,గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎన్నమాల మహేందర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర రమేష్,పెండ్యల లక్ష్మణ్,కీర్తి సుధాకర్,పందుల సారయ్య,ఎస్.కె యాకూబ్,ఎండి మైబూబ్,వల్లందాసు మురళి,కొమ్ము రామకృష్ణ,కొమ్ము మధు,కొమ్ము భరత్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు

ఏటూరునాగారం నవంబర్14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కును పర్వతాల లాలయ్య కి అందజేసిన ము లుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు కుమార్,సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, భూక్య జంపన్న,మాజీ ఎంపీపీ అంతటి విజయ నాగరాజు,ప్రదీప్ బాబు,తాడూరి రఘు, వలి బాబా, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు,చిన్ని కృష్ణ,షఫీ ,వావిలాల పోషాలు, జాడి భోజరావు,కాకులమర్రి భాస్కర్ బాబు, కన్నెబోయిన రాజు యాదవ్ ,మాదరి రామయ్య , ఖాతా యాదగిరి సత్యం దడిగల సమ్మయ్య, నాగ సాగర్,తీగల సమ్మయ్య, ఎం పెల్లి రాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొనడం జరిగింది.



# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**






నంగునూరు, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆరోపించారు.సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామం లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి, వడ్లు పండించిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు.. కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం, రైస్ మిల్లుల టైయ్యప్ చేయడం, డబ్బులు ఆలస్యంగా ఇవ్వడం వంటి కారణాల వల్ల సగానికి సగం ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్మి నష్టపోయారన్నారు. రూ.2,300ల మద్దతు ధర ఉంటే..రైతులు రూ.1,900లకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.రూ.500 వందల బోనస్ బోగస్ అయిపోయిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వానకాలం రైతు బంధు వేయలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా.. అన్నింటిని ఎదుర్కొని రైతులకు పెట్టుబడి సాయం చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వడ్లు కొనుగోలు చేయకపోతే అధికారులను ఎవ్వరిని అడగట్లేదు కానీ మద్యం అమ్మకాలు చేయకపోతే ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐలను బదిలీ చేశాడని చెప్పారు. మద్యం అమ్మకాలు చేయకపోతే చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వడ్లు కొనుగోలు చేయకపోతే ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. తెలంగాణాను రేవంత్‌రెడ్డి తాగుబోతులను చేసి, ఆడబిడ్డల పుస్తెలు తెంపాలని,ఇస్తున్న ప్రాధాన్యత రైతులకు ఇవ్వట్లేదని వాపోయారు. యాసంగికి ముందే రైతులకు రైతుబంధు, రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన ప్రకారం రైతులకు రూ.500ల బోనస్ ఇవ్వాలి డిమాండ్ చేశారు. రైతులు అప్పులు తెచ్చి, భార్య మెడలోని బంగారం తాకట్టు పెట్టి మరీ బ్యాంకుల్లో రుణాలు కట్టారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలైనా రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. బోనస్ ఇవ్వకుండానే మహారాష్ట్రకు వెళ్లి తెలంగాణలో రైతులకు రూ.500ల బోనస్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాడు కానీ ఎక్కడ అది ఇవ్వడం లేదని విమర్శించారు. తెలంగాణ రాకముందు సిద్దిపేట జిల్లాలో 50వేల మెట్రిక్ టెన్నుల ధాన్యాన్ని మాత్రమే ఇక్కడ రైతులు పంటలు పండించే వారని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం నుంచి తరలించిన నీటితో చెరువులు నింపి, 24గంటల కరెంటు ఇచ్చి, మండలానికి ఓ మార్కెట్ కట్టడంతో, రైతులు 5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండిస్తున్నారని చెప్పారు. సిద్దిపేట జిల్లాలో ఇప్పటి వరకు ఎక్కడ సన్న వడ్లు కొనుగోలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సన్న వడ్లకు సున్న.. దొడ్డు వడ్లకు గుండుసున్న పెట్టిందని చెప్పారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, వడ్లు కొనుగులో చేయాలని, మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ షరతులు లేకుండా పూర్తి రుణమాఫీ చేయాలని, రైతుబంధు డబ్బులు వేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు సిద్దిపేట జిల్లాలో రూ.5లక్షలకు ఎకరం ఉంటే, కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎకరం భూమి రూ.50లక్షలకు పెరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భూములకు విలువ తగ్గి, రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయిందని, భూములు కొనే దిక్కు లేకుండా పోయిందని వాపోయారు.

## మహిళపై ఏలుగుబంటి దాడి



హుజురాబాద్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) :మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఎలుగుబంటి దాడిలో ఓ మహిళకు తీవ్రంగా గాయాల పాలయ్యింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% గురువారం గ్రామానికి చెందిన గంగాధరి వనమ్మ అనే మహిళ తన పొలంలో పనులు చేస్తుండగా ఎలుగుబంటి



ఒకసారిగా ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. గుర్తించిన స్థానికులు వెంటనే మహిళను హాస్పిటలకు తరలించారు. గ్రామస్తులు అడవి శాఖ అధికారులకు సమాచారం అందించగా వారు వెంటనే సంఘటనానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. కానీ గ్రామస్తులు ఎలుగుబంటి ఎప్పుడు వచ్చి ఎవరిపై దాడి చేస్తుందోనని భయాందోళనలకు గురవుతున్నారు.

## అపరిశుభ్రంగా డాల్ఫిన్ బేకరీ తయారు కేంద్రం

### పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 14:మిర్యాలగూడలో పేరుకే ఫేమస్ డాల్ఫిన్ బేకరీ తయారీ కేంద్రంలో ఈగలు దోమలు అపరిశుభ్రత. పట్టణంలో రైస్ మిల్లులకు సమీపంలో ఇండ్లు కట్టుకోవాలన్నా ఆలోచించాల్సిన పరిస్థితి పంట పొలాలు పర్యావరణం నాశనమైపోతుంటే మిర్యాలగూడ లో రైస్ మిల్లుకు ఆనుకొని ప్రక్కనే డాల్ఫిన్ బేకరీ తయారీ కేంద్రం స్వీట్స్ తయారీ అనేక రకాల తినుబండారాలు తయారు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న డాల్ఫిన్ బేకరీ యజమాన్యం,తయారీ కేంద్రంలో పరిశుభ్రత లేకుండా ఈగలతో నిండిపోయింది. నిత్యం రైస్ మిల్లుల నుండి వచ్చే బూడిద డైరెక్ట్ గా తయారు చేస్తున్న తినుబండారాలపై కప్పేస్తుంది వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న డాల్ఫిన్ యజమానంపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాల కు 36 వేల రూపాయల. 40 స్టడీ కుర్చీ లు అందించిన -ధనలక్ష్మి రైస్ మిల్ కొడెం విష్ణు



ముస్తాబాద్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):ముస్తాబాద్ మండలం నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ధనలక్ష్మి రైస్ మిల్లు కొడం విష్ణు , 10 వ తరగతి విద్యార్థులకు 40 స్టడీ కుర్చీ లు 36 వేల రూపాయల విలువగల కుర్చీలు పాఠశాలకు అందించారు . పాఠశాలకు 36వేల విలువగల కుర్చీలను అందించిన కోడెం విష్ణు కు పాఠశాల తల్లిదండ్రులు, పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ కొత్తపెల్లి నారాయణ కృతజ్ఞత లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఉపాధ్యాయులు హనుమంతరెడ్డి., లక్ష్మి ,సుధాకర్, భాస్కర్ లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్ వాడి కేంద్రంలో బాలల దినోత్సవం వేడుక ఘనంగా

నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) :చేగుంట మండలం పోలంపల్లి గ్రామం గురువారం అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా అంగన్ వాడి టీచర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీటీచర్ మమత మాట్లాడుతూ. జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటునారు ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలతో కలిసి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక అంగన్వాడీ టీచర్ కొండి మమత,ఆయమ్మ రజిత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గురువారెడ్డి చొరవతో కొలిక్కి వచ్చిన కర్కపట్ల మైసమ్మ ఆలయం భూవివాదం.!

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 14, (తెలంగాణ పత్రిక): సిద్దిపేటజిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల ఎమ్మార్వో కార్యాలయంలో కర్కపట్ల గ్రామ మత్తడి మైసమ్మ దేవాలయం స్థలం వివాదం గురించి గ్రామస్తులు, టీజీఐఐసీ జోనల్ అధికారులు, జోడాస్ కంపెనీ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, అఖిలపక్షం నేతలతోగురువారం సమావేశం ఏర్పాటు చేశారు. పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి మాట్లాడుతూ కర్కపట్ల మత్తడి మైసమ్మ దేవాలయం రెండు ఎకరాల స్థలాన్ని యధావిధిగా కేటాయించాలని, దేవాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని గాని, దేవాలయ సమీపంలోని ఇతర ఖాళీ స్థలాన్ని కేటాయించాలని కోరారు. రెవెన్యూ అధికారులు గానీ ఇండస్ట్రియల్ జోనల్ అధికారులు గానీ గ్రామస్తుల కోరికను కాదని తొందరపడి నిర్మాణాలు చేయరాదని చెప్పారు.

## చేప పిల్లల పంపిణీలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యం మత్స్య శాఖ, అధికారులు, కాంట్రాక్టర్ పై ఆగ్రహం

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**





తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 14:అడవిదేవుల పల్లి టైల్ ఫౌండ్ రిజర్వాయర్ నందు చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కార్యక్రమం ప్రారంభించిన అనంతరం చేప పిల్లలలో నాణ్యత లేదని గ్రహించి వెంటనే చేప పిల్లలు వదలకుండా నిలిపివేయాలని ఆదేశించారు. అనంతరం మత్స్య శాఖ అధికారులతో మరియు కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ చేప పిల్లలలో నాణ్యత లేదని అలాగే చిన్న పిల్లలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం మత్స్య కారులకు అండగా ఉండేందుకు చాప పిల్లలను విడుదల చేసే కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మీరు ఇలా నాణ్యత లేని చేపలను విడుదల చేయడం వలన ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. ఇది రైతు ప్రభుత్వం , అధికారులు ఇలా నిర్లక్ష్యం చేసి రైతులకు నష్టం జరిగేలా చేయకూడదని అన్నారు.తక్షణమే చేప పిల్లలు అన్నిటినీ రిటన్ పంపించి నాణ్యమైన చేప పిల్లలు తెప్పించి మరో రోజు కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు.డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకుడు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఈ కార్యక్రమం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చీకుర్తిలో ఘనంగా బాలల దినోత్సవం




తెలంగాణ పత్రిక నవంబర్ 14న్యాల్ కల్. మండల పరిధిలోని చీకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పిల్లల దినోత్సవం జరుపుకోవడం జరిగిందని హెచ్ఎం రేష్మ యాస్మిన్ తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జవహర్లల్ నెహ్రూ గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినిలు రేణుక, లక్ష్మి, నిర్మల, నాగేశ్వరి, ఫిర్దోస్ తమ డ్యాన్సులతో అలరించడం జరిగింది. ఉపన్యాసంలో భాగంగా మీరాజాస్మిన్, సమీరా పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో పాఠశాల హెడ్ బాయ్ కాశీనాథ్, హెడ్ గర్ల్ నందిని ఆధ్వర్యంలో కొనసాగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూపారాణి, హంస ,రాజేశ్వరి, నీలకంఠయ్య స్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఆకస్మిక తనిఖీ చేసిన డి ఆర్ డి ఓఅప్పారావు



తుంగతుర్తి : నవంబర్ 14. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ. తుంగతుర్తి మండల కేంద్రానికి గురువారం నాడు డిఆర్డడి ఓ మండలి సమాఖ్య అభివృద్ధి సంక్షేమ శాఖకు ఆకస్మిక తనిఖీ చేసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘం మీటింగ్ కి హాజరు అయ్యారు. ఈ సమావేశంలో కంపనీ లాభాలలోకి రావడానికి ప్రణాళికలు రూపొందించి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సభ్యుల సహాయంతో లాభాలకి తీసుకెళ్ళాలని మెంబర్ షిప్ సభ్యులను పెంచుకోవాలని రైతుల తరుపున మార్కెటింగ్ చేసి కొంత కమిషన్ సంపాదించాలని రైతులకు కావలసిన ఎరువులు, పిచికారి మందులు, విత్తనాలు అందుబాటులో ఉంచి వ్యాపారం పెంచి దాని ద్వారా లాభాలు గండిచాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమార్, ఏపీఎం కొమ్ము రాంబాబు, డిపిఎం కంపనీ చైర్మెన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, మెంబర్లు, సీఈవో సీసీ లు సి ఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు.

## 'దందా మిల్లర్స్ ను పక్కన పెట్టాం..

### రూ.2లక్షల రుణమాఫీ,500 బోనస్ ఇస్తున్నాం..

**ఎమ్మెల్యే మురళి నాయక్**



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 14:బిఆర్ఎస్ ప్రభుత్వంలో జీరో దందాకు పాల్పడి వడ్లను అమ్ముకున్న మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెట్టామని,ప్రస్తుతం సరైన మిల్లర్లనే ఎంపిక చేసి వడ్ల కొనుగోలు కు అనుమతిస్తున్నామని ఎమ్మెల్యే డా.మురళి నాయక్ అన్నారు.మాట ఇచ్చి అమలు చేసేది మా కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే డా.మురళి నాయక్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు రూ.500 బోనస్,రూ. 2.లక్షల రుణమాఫీ, గ్యారెంటీల అమలు చేస్తుందన్నారు. మండలంలోని చిన్ననాగారం లో నెల్లికుదురు సెర్ప్ ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు సెంటర్ ను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పరిశుభ్రంగా ఉండి 17% మాయిశ్చర్ ఉన్న ధాన్యం తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. కార్యక్రమంలో నెల్లికుదురు ఎంపీడీవో బాలరాజు, ఏపీఎం వరదయ్య,ఇనుగుర్తి డిటి ఆకుల రవి,ఎ ఒ మహేందర్ మహిళా సంఘాల ప్రతినిధులు చెడుపాక కవిత గాయపు విజయలక్ష్మి నాయిని కోమలత బైరు శ్రీమతి నాయకులు కూరెల్లి సతీష్ సత్యపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి బైరు అశోక్ గౌడ్ బాలాజీ నాయక్ తుమ్మనపల్లి సతీష్ బైరు వెంకటయ్య ప్రకాష్ రాజేష్ కొ య్యడి యాకాంతం శేఖర్ చెడుపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ కి టీజేఎస్ నేతల వినతి త్వరలో లైబ్రరీలను సందర్శించి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ హామీ**



దుబ్బాక ప్రతినిధి,నవంబర్14 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం లో ఉన్న గ్రంధాలయాలను అభివృద్ధి చేయాలని జిల్లా గ్రంధాలయా ల చైర్మన్ లింగమూర్తి కి దుబ్బాక నియోజకవర్గం నాయకులు యువత గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా టీజేఎస్ పార్టీ జిల్లా కో కన్వీనర్ సుకూరి ప్రవీణ్,జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కీసర స్వామి మాట్లాడుతూ మిరుదొడ్డి,దుబ్బాక లైబ్రరీలను అభివృద్ధి చేసి మౌళిక వసతులను కల్పించాలని, డిజిటల్ లైబ్రరీలుగా మార్చాలని విన్నవించారు. చైర్మన్ సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో మాట్లాడారు కలెక్టర్ స్పందించి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారని త్వరలోనే మిరుదొడ్డి, దుబ్బాక లైబ్రరీలను సందర్శించి అధికారుల,నాయకుల దృష్టికి తీసుకువెళ్లి యువతకు, నిరుద్యోగులకు అన్ని కాంపిటీటివ్ బుక్స్,నెల,నెలా వచ్చే విజేత మాసపత్రికలు తదితర బుక్స్ అందుబాటులో ఉండేట్లు చూస్తామని చైర్మన్ లింగమూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటి ఓబీసీ అధ్యక్షుడు వడిచెర్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి పట్టణంలో నీటి కొరత తో తల్లా డిల్లు తున్న గ్రామ ప్రజలు




తుంగతుర్తి : నవంబర్ 14. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ. తుంగతుర్తి పట్టణంలో 20 రోజుల నుండి త్రాగునీరు లేక ఇక్కట్లు.నీటి సమస్యను పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బంది. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి పట్టణానికి త్రాగునీటి సమస్యను తీర్చాలని సాదు వెంకన్న డిమాండ్ చేశారు.తుంగతుర్తి పట్టణంలో గత 15, 20 రోజుల నుండి. త్రాగు నీరు రావడం లేదని ఎన్నోసార్లు గ్రామ పంచాయతీ సిబ్బందికి మొర పెట్టుకున్నప్పటికీ భగీరథ పైపులు ఖరాబై నవని అక్కడి నుంచి నీరు రావడం లేదని గ్రామ పంచాయతీ సిబ్బంది భూకాయిస్తున్నారు. ఇకపోతే గత 30 సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీ తరపున ఊరు బయట ఉన్న బోర్లు బావులతో ఎన్ని సంవత్సరాల నుండి నీళ్లు ఇచ్చారు ఇప్పుడు మాత్రం ఆ పైపులు కూడా ఖరాబ్ అయినాయి అని తోమి పెట్టారు ఇలా ఒకేసారి అన్ని దిక్కుల నుండి వచ్చే త్రాగు నీటిని బంధు చేయడంతో గ్రామ ప్రజలు 10 రూపాయల త్రాగునీటినీ కొనుక్కొని స్థానాలు చేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎన్నోసార్లు గ్రామములో కొన్ని వీధులలో నీటి సమస్యలు వస్తున్నాయని ఇంకా మేము ఎన్ని సంవత్సరాలు ఇలా నీటి సమస్యతో కొట్టుమిట్టాడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.తక్షణమే జిల్లా అధికారులు స్పందించి తుంగతుర్తి పట్టణంలో త్రాగునీటి సమస్యను లేకుండా చేయాలని గ్రామంలోని పలు వార్డులలోని ప్రజలు కోరుతున్నారు లేనియెడల మెయిన్ రోడ్డు పై ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



దుబ్బాక ప్రతినిధి,నవంబర్14(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామానికి చెందిన కానిస్టేబుల్ పెంబర్తి నవీన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసి రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చెర్మన్ బక్కి వెంకటయ్య గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ యువ కానిస్టేబుల్ నవీన్ మరణించడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ రంగకృష్ణ గౌడ్ కు రివార్డ్ అందజేసిన మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి




వెల్దుర్తి నవంబర్ 14 తెలంగాణ పత్రిక: మెదక్ జిల్లాలోని తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో 10 కిలోల గంజాయి కేసులు చేయించిన తూప్రాన్ సిఐ రంగ కృష్ణ, గౌడ్ మనోరబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, ఐడి పార్టీ స్టాప్ నర్సింలు, సత్యం,ప్రసాద్ గౌడ్ ముకుందం, శ్రీనివాస రాథోడ్, ప్రశాంత్ రాజులకు గంజాయి కేసు చేదించినందుకుగాను అందజేసిన అభినందించి మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రికార్డును అందజేశారు.

## మర్కోడు కరకగూడెం క్రాస్ దగ్గర టూవీలర్ వాహనాలను తనిఖీ.: ఎస్సై రతీష్ కుమార్ ఆధ్వర్యంలో

తెలంగాణ పత్రిక:నవంబర్:14:ఆళ్లపల్లి : మండలం లోని మర్కోడు గ్రామపంచాయతీ కరకగూడెం క్రాస్ దగ్గర విస్తృతంగా వెహికల్ల తనిఖీ చేసినా పోలీస్ సిబ్బంది. మండలంలోని వెహికల్ దారులు మందు తాగి వెహికిలను నడుపుతే సహించమని మీ కుటుంబ సభ్యులను ఆలోచించి ఏ వెహికల్ అయినా జాగ్రత్తగా నడుపుకోవాలని లేదంటే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్టేషన్ ఎస్సైరతీష్ కుమార్, హెచ్చరించారు మూలమలుపుల దగ్గర జాగ్రత్తగా వెళ్లాలని మీ ఇంట్లో భార్య పిల్లలను కుటుంబ సభ్యులను గుర్తుంచుకొని నడపాలని హెచ్చరించారు మండలంలో వేహికల్ దారులు ఎవరైనా రాంగ్ రూట్లో వెళ్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం




పాలకుర్తి, నవంబర్14(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో చాచా నెహ్రూ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. సుధా టెక్నో స్కూల్ లో బాలల దినోత్సవం సందర్భంగా "స్వయం పాలన దినోత్సవం"విద్యార్థులే ఉపాధ్యాయులుగా నటించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విలువైన, ఉత్తమమైన ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాధాన్యతను గ్రహించామని విద్యార్థులు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ బాలల దినోత్సవం యొక్క విశిష్టతను, స్వయం పాలన సందర్భంగా ఉపాధ్యాయుల యొఉ కష్టాన్ని ప్రతి విద్యార్థి గమనించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిని ఉపాధ్యాయ బృందం తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం-దాతలకు సన్మానం..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 14:మండలంలో నరసింహుల గూడెం యు పిఎస్ లో బాలల దినోత్సవం హెచ్ఎం పద్మావతి అధ్యక్షతన గురువారం నిర్వహించారు.పాఠశాలకు గ్రీన్ బోర్డు బహుకరించిన దాతలు సిహెచ్ వెంకటేశ్వర్లు, బి ఉప్పలయ్యలను సన్మానించారు . అనంతరం హెచ్ ఎం పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన విద్యా భ్యాసం ద్వారా భవిష్యత్ ఉజ్వలంగా వుండి అభివృద్ధి పథంలో నడుస్తారన్నారు. విద్యార్థులు వివిధ వేషదారణలో భరతమాత, సంస్వతి, నెహ్రూ, క్రిష్ణుడు రుద్ర మ దేవి, గోపికమద్రలు, ఇందిరా గాంధీలుగా అలరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హరినాథ్బాబు,శ్రీనివాస్, సుకన్య,రమేష్, సంగశ్రీనివాస్,సయ్యద్,మమత పాల్గొన్నారు.



## మిత్రుడిని పరామర్శించిన తోటి స్నేహితులు - ఆర్థిక సహాయం అందజేత

మంగపేట,నవంబర్,14 (తెలంగాణ పత్రిక)ములుగు జిల్లా మంగపేట మండల సినిమా హాల్ వీధిలోని చిప్ప లక్ష్మీనారాయణ తండ్రి చిప్ప సాంబయ్య ఈ మధ్య కాలంలో గుండెపోటుతో మరణించగా అతని కుటుంబానికి సహాయంగా సాంబయ్య కుమారుడైన చిప్ప లక్ష్మీనారాయణ తన చిన్ననాటి తోటి స్నేహితులు వారి కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఈసంపల్లి సురేందర్ , వడ్లకొండ పూర్ణచందర్ , మహమ్మద్ సత్తార్ ఛేది కంకటి శరత్ కుమార్ , అంబటి సాయికుమార్, కోడం నరేష్, కోడం సాయి చరణ్ రెడ్డి పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన లంబాడి బిడ్డలపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

**- ఫార్మా కంపెనీ పేరుతో లంబాడి భూములను గుంజుకోవద్దు-ప్రజా అభిప్రాయ సేకరణ పేరుమీద అధికారులు లంబాడి తండాలపై దాడులు ఆపాలి:సేవాలాల్ సేన డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, భూక్యా రవి రాథోడ్ సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 14(తెలంగాణ పత్రిక) :కొడంగల్ నియోజకవర్గం గ్రామాలు రోటిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు తండాలు మరియు లగచర్ల పీర్లపల్లి తదితర గ్రామాల ప్రజలకు భూములను ఫార్మా కంపెనీ పేరుతో గుంజుకోవాలనుకోవడం ప్రభుత్వానికి తగదు ప్రజల అభిప్రాయం లేకుండా ఫార్మా కంపెనీలకు భూములను కట్టబెట్టాలి అనే కుట్రను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ముందు నుంచి డిమాండ్ చేస్తున్నది ఈరోజు అక్కడి ప్రజలకు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కాడ అధికారి , తహసీల్దార్,500 మంది పోలీసులతో ప్రజాభిప్రాయ సేకరణ పేరుమీద అక్కడి రైతుల పైన విపరీతంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా అధికారులు వివరించిన తీరును తీరంగా ఖండిస్తున్నాం, కావాలనే అక్కడి ప్రజలను రెచ్చగొట్టి అధికారులు వారి పైన కేసులు పెట్టాలని ఒక దుర్భివృద్ధితో వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం జిల్లా అధికారులు పోలీసులతో ముక్కుమూడిగా మీ ఫార్మ కంపెనీలకు మి భూములు ఇవ్వాల్సిందే అని అనడంతో అక్కడి ప్రజలు ఆఫీసర్ల పై తిరుగుబాటు చేశారు, కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాంతం నుండి ఫార్మా కంపెనీలను వెనక్కి తీసుకోవాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది, దాడి నెపంతో అక్కడ ఉన్న ప్రజలపై రైతులపై లంబాడి ప్రజలపై యువకులపై తప్పుడు కేసులను నమోదు చేసి ఈ ఫార్మా కంపెనీలకు భూములులను ను కట్టబెట్టాలని చూస్తున్నది, ఇలాంటి



దుశ్చర్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి విజ్ఞప్తి చేస్తున్నది, వెంటనే ఈ ప్రాంతం నుండి ఫార్మా కంపెనీలను వెనక్కి తీసుకొని శాంతియుత వాతావరణంలో ప్రజలను సముదాయించి ఆ ప్రాంతాన్ని సందర్శించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతున్నాం మీ సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గంలో ఇలాంటి గొడవలను అధికారులు సృష్టించడం అక్కడి రైతులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం తగదని కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇలాంటి ప్రజా వ్యతిరేక అభిప్రాయ సేకరణలు చేయకూడదని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధిబానోతు నాగరాజు నాయక్,జిల్లా కార్యదర్శి బాధవత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నేతకానిలను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర యువజన అధ్యక్షుడు దూగుట వెంకటేష్



బెల్లంపల్లి నవంబర్. 14. (తెలంగాణ పత్రిక):తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నేతకానీలను చిన్నచూపు చూస్తున్నారని యువజన అధ్యక్షుడు దుగుట వెంకటేష్ విలేకరుల సమావేశంలో ఆరోపించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రెండు లక్షల 20 వేల మంది నేతకానిలు అలాగే తెలంగాణ వ్యాప్తంగా 18 లక్షల నేతకానీలు ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇంత మేర నేతకానీలు ఉన్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నేతకానిలను పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. గతంలో తెరాస 2009, బీజేపీ 2018 సంవత్సరంలో గోమాస శ్రీనివాస్ కు ఎమ్మెల్యే,2023లో బీజేపీ ఎంపీ టికెట్లు కేటాయించి గౌరవించిదన్నారు. అదేవిధంగా తెరాస 2009,2014, 2019, 2023లలో దుర్గం చిన్నయ్యకు ఎమ్మెల్యే టికెట్ ను కేటాయించింది అన్నారు. కానీ నేతకానిలను చిన్నచూపు చూస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని నేతకాని హక్కుల పోరాట సమితి యువజన అధ్యక్షుడు దూగుట వెంకటేష్ అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నేతకానిలను పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కూడా నేతకాలను ప్రాధాన్యం ఇవ్వనట్లయితే నేతకాల్లో ఆగ్రహం కాంగ్రెస్ ప్రభుత్వం రుచి చూడవలసి వస్తుంది అని అన్నారు. లేనియెడలనేతకానిలందరూటిఆర్ఎస్ వైపు చూసే అవకాశం ఉంది అని తెలిపారు.ఇదే నిజమైతే రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని తెలిపారు. గత ప్రభుత్వం నేతకానిలను గుర్తించింది కానీ.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కూడా నేతకాలను విస్మరించినట్లయితే నేతకానిల ఆగ్రహం కాంగ్రెస్ ప్రభుత్వం రుచి చూడవలసి వస్తుందని హెచ్చరించారు.

## అక్షర పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి (జగదేవపూర్), నవంబర్ 14, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండల కేంద్రంలో గల అక్షర పాఠశాలలో బాలల దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవంలో భాగంగా విద్యార్థుల అటా, పాటలు పలువురిని ఆకర్షించాయి. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను యాజమాన్యం అందజేశారు. బాలల దినోత్సవం ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేశారు. మంచి చదువులు చదివి భవిష్యత్తులో రణించాలని సూచించారు. అంతకు ముందు విద్యార్థులు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శివలింగం ఆకారంలో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రామస్వామి, ప్రిన్సిపాల్ సంతోషి జ్యోతి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్, ఇంచార్జి రేణుక ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**- శ్రీ చైతన్య సెయింట్ పీటర్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు**







గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి (జగదేవపూర్), నవంబర్ 14, (తెలంగాణ పత్రిక): నేటి పౌరులే రేపటి పౌరులని నెహ్రూ బాటలో ప్రతిఒక్కరు నడవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహా రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలంలోని స్థానిక శ్రీ చైతన్య సెయింట్ పీటర్స్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నెహ్రూ జన్మదిన సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలు, కబడ్డీ, ఖోఖో, మ్యూజికల్చైర్, పరుగు పందెం, మొదలగు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి మాట్లాడుతూ నెహ్రూ చెప్పిన మాటలు నేటి బాలలే రేపటి పౌరులు అనే మాటలు తెలియజేస్తూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారికి రెండేళ్ళ కఠిన కారాగార శిక్ష రూ.40 వేల జరిమానా విధించిన ఏసీబీ కోర్టు...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 14: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ లంచం తీసుకున్న కేసులో రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 40వేల జరిమానా విధిస్తూ హైదరాబాద్ నాంపల్లి ఏసిబి కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ అఫ్రోచ్ అక్తర్ బుధవారం తీర్పు ఇచ్చారు. అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బొబ్బిలి వీధికి చెందిన బండారి అరవింద్ నిజామాబాద్ పట్టణంలోని సంజయ్ పార్క్ నుంచి విజ్ఞానం పాఠశాల వరకు ఫిర్యాదుదారు తీసుకున్న రోడ్డు కొలతలను నమోదు చేయడం కొరకు అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ 20వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశాడు. కానీ ఫిర్యాది దారుడికి పోరెడ్డి అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్ కి లంచం ఇవ్వడం ఇష్టం లేక డి.యెస్.పి. ఏ.సి.బి. నిజామాబాద్ ని కలిసి ధరఖాస్తు ఇచ్చారు. 29 మే 2012న లంచం డబ్బులు రూ.20,000/- తీసుకొనుచుండగా, నిజామాబాద్ ఏ.సి.బి. అధికారులు ట్రాప్ చేసి మున్సిపల్ కార్పొరేషన్ లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కేసులో ఏ.సి.బి. తరపున ఏ ఎల్ మనోజ్ఞ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.సి.బి. కోర్టు నాంపల్లి, హైదరాబాద్ తన వాదనలు వినిపించగా, ఇరువర్గాల వాదనలు విన్న ఏ.సి.బి. కోర్టు నాంపల్లి, హైదరాబాద్ ప్రత్యేక న్యాయమూర్తి మహమ్మద్ అఫ్రోజ్ అక్తర్ బుధవారం పోరెడ్డి అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్ రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 20వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు అని ఏ సి బి డి ఎస్ పి శేఖర్ గౌడ్ తెలియజేశారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తులను వచ్చే రెండు నెలల్లో పరిష్కరించాలి

### –జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ 14 (తెలంగాణ పత్రిక ):–పెండింగ్ ధరణి దరఖాస్తులను వచ్చే రెండు నెలల్లో పరిష్కరించాలి అని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా సమీకృత సముదాయ భవనం లోని సమావేశ మందిరంలో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్,సెక్షన్ సూపరిటెండెంట్స్ లతో ధరణి పెండింగ్ ధరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న 7600 ధరణి దరఖాస్తులను రాబోయే రెండు నెలల్లో పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ధరణి దరఖాస్తుల పరిష్కారానికి వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తొందరగా పరిష్కారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రోజు వారీగా లక్ష్యాన్ని నిర్ణయించుకోని జనవరి 15 తేది లోపు పెండింగ్ లేకుండా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో లో డిఆర్ఓ సంగీత,ఏఓ సునీల్,రెవెన్యూ సెక్షన్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ వేణి హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం



నస్పూర్, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక): నస్పూర్ మున్సిపాలిటీ లోని విద్యానగర్ పరిధి శ్రీకృష్ణవేణి హై స్కూల్ లో బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఎస్సై రైటింగ్, ఎలక్ట్రిషన్, డ్రాయింగ్ కాంపిటీషన్ వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న మాట్లాడుతూ, పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేసిన సేవను గురించి, భారతదేశంలో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఒక న్యాయవాదిగా, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రధమ ప్రధానమంత్రిగా దేశాభివృద్ధికి పాటుపడ్డారని, విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచడానికి అనేక కృషి చేశారని తెలిపారు. చిల్డ్రన్స్ అంటే చాలా ఇష్టం అందుకే విద్యార్థులు చాచా నెహ్రూ అని పిలిచేవారని అన్నారు. కాంపిటీషన్ పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపా ధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి, ఖమ్మంలో దయాకర్ రెడ్డి పర్యటన



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 14): నేలకొండపల్లి / ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేలకొండపల్లి మండలం, ఖమ్మం నగరంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మగడ్డ నగేష్ ప్రథమ వర్ధంతి వేడుకలో పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర లేడీ ఎంపోరియంను ప్రారంభించారు. చెరువుమాదారంలో జరిగిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరేపల్లి రవి కుమార్తె, కుమారుని ఓణీల అలంకరణ, పంచెకట్టు వేడుకలో పాల్గొన్నారు. చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం నగరంలోని వై ఎస్ ఆర్ కాలనీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చింతల సుజాత దశదిన కర్మలో పాల్గొన్నారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

తెలంగాణ పత్రిక నవంబర్ 14: రాయికోడ్ మండల కేంద్రము సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య ,మార్కెట్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ , పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విఠల్, హస్నాబాద్ మాజీ ఎంపీటీసీ విఠల్, మండల యువ నాయకులు మచెందర్ కె, రాఫీక్, రాజు కురుమ, మోహన్ లతో కలిసి రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు చెక్కులను పంపిని చేయడం జరిగింది



## గో ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

# వేడుకలలో పాల్గొన్న ఎస్ఐ. జి స్వప్న






చంద్రుగొండ మండలం నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో గో ఇండియా ట్రస్ట్ ద్వారా గత సంవత్సరం నుండి ప్రతిరోజు సాయంకాలం ఉచితంగా ట్యూషన్ మరియు భోజనమును50 మందిపిల్లలకు అందిస్తున్నారు.

ఈ క్రమంలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలు(బాల బాలికలు) చదువుతోపాటు ఆటపాటలు కూడా కలిగి ఉంటే పిల్లలు మానసికంగాను శారీరకంగానూ దృఢంగా ఉంటారు అనే ఉద్దేశ్యంతో రన్నింగ్, లాంగ్ జంప్, కబడ్డీ, షిప్పింగ్, మొదలైన ఆటలు ఆడించడం జరిగింది. విజేతులకు బహుమ తులు అందించడానికి ముఖ్య అతిథిగా ఆహ్వానింపబడిన చంద్రుగొండ ఎస్సై జి స్వప్న చేతుల మీదగా బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై జి స్వప్న ఎంత మంచి కార్యక్రమాన్ని జరిపిస్తున్న గో ఇండియా ట్రస్ట్ వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుచున్నాను.

ఈ గ్రామ పిల్లల మంచి భవిష్యత్తు కోసం ఎంతో పాటుపడుతున్న రామకృష్ణ, కృష్ణవేణి దంపతులను అభినందించారు. పిల్లలను ఉద్దేశించి జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు బాలల దినోత్సవం గా మనం జరుపుకుంటున్నాము. నేటి బాలలే రేపటి పౌరులు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ట్యూషన్ ఇంచార్జ్ కృష్ణవేణి, రామకృష్ణ ,లక్ష్మి, నాగరాజు ,మణి ,నాగరాజు మరియు పిల్లల తల్లిదండ్రులు మరియు యువకులు పాల్గొన్నారు.

# లక్ష్మీ పతి గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు




యాచారం నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక):-కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేద బడగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని నల్లవెల్లి మాజీ ఎం పి టి సి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ పతి గౌడ్ అన్నారు.గురువారం నల్లవెల్లి గ్రామం లో గ్రామశాఖ అధ్యక్షులు కానమోని జంగయ్య అధ్యక్షతన జరిగిన చేరికల కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా జంగయ్య,జిల్లా వెంకటేష్,జిల్లా రవి,ఏరుపుల మహేష్,ఏరుపుల రవి వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికి లక్ష్మీ పతి గౌడ్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.ఈ సందర్భంగా లక్ష్మీ పతి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు ముందుగా గరీబోళ్లకే కేటాయిస్తుందని,రెక్కడితే గాని డొక్కాడని వారికి ముందుగా కేటాయిస్తామని తెలిపారు.70 ఏళ్లుగా జరగని కుటుంబ సర్వే జరుగుతుందని,ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో ఉత్సాహంగా పాల్గొని వివరాలు తెలపాలని సూచించారు.భూమిలేని వారికి,రేషన్ కార్డు లేని వారికి,ఇండ్లు లేని వారికి న్యాయం జరుగుతుందన్నారు.పేదలందరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.పేదోళ్లకు ఒక్క రూపాయి ఖర్చు లేకుంగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాసాని వెంకటయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కానమోని అశోక్,7 వ వార్డు మాజీ సభ్యులు జిల్లా రమేష్,యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు దేరంగుల కొండల్ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స.హ. చట్టం కింద అధికారులపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 14:నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సమాచారం ఇవ్వాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బి ఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ బుధవారం తెలిపారు. గత నెల అక్టోబర్ 7 న సమాచార హక్కు చట్టం 2005, 6 సెక్షన్( %అ%) ననుసరించి సెక్షన్ 4 (%అజ%) ప్రకారం కొంత మంది మున్సిపల్ కార్పొరేషన్ కు చెల్లించాల్సిన కోట్లాది రూపాయల బకాయిలను, కొంత మంది అధికారులను మేనేజ్ చేస్తూ ఎగ్గొట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ పార్టీ దృష్టి వచ్చింది అని తెలిపారు. ఆ విషయాన్ని నివృత్తి చేసుకోవడానికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దరఖాస్తు చేసుకోని 40 రోజులు అవుతుందని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రకారం 30 రోజుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి అడిన సమాచారం ఇవ్వాలని చట్టం చెపుతుందని దండి వెంకట్ తెలిపారు. కానీ దరఖాస్తు చేసుకోని 40 రోజులైన సమాచారం ఇవ్వని సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఈ విషయంపై మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# దోచుకున్నరు,దాచుకున్నరు మూసుకోండి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 14 : తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల మనిషి అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజల కొరకు కంటికి నిద్ర లేకుండా పనిచేస్తున్నారని, ఇది ప్రజలు నిర్ణయించిన ప్రభుత్వం అన్నారు. లగచర్ల లో అమాయక ప్రజలను రెచ్చగొట్టి కలెక్టర్ పై దాడి చేయించారు. కష్టజీవులకు,గూడు లేని వారికి అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆదివాసులు మా భూములు మాకు కావాలని ధర్నాలు చేసినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ పోలీసులను పెట్టి ఆదివాసులను చిత్రహింసలు పెట్టారని చెప్పారు. వారి దగ్గర లాక్కున్న అడవి భూములను వారి బంధువులకు అంటగట్టారని అన్నారు. పాపిష్టు పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని తెలంగాణ రాకముందు మీ ఆస్తులు, పది సంవత్సరాల తర్వాత మీ ఆస్తులు ఎంత పెరిగాయో ప్రజలకే తెలుసని అన్నారు. మీకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఎద్దేవా చేశారు. భార్యాభర్తలు మాట్లాడుకునే ఫోను కూడా మీరు టాపరింగ్ చేశారని ఇకనైనా మీరు చిల్లర బుద్ధులు మానుకోవాలని సూచించారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు మేడిగడ్డ ఎంత డ్యామేజ్ అయిందో మీకు కూడా తెలుసు అని అన్నారు. తెలంగాణ ప్రజల డబ్బులు 30 కోట్లు తీసుకెళ్లి పంజాబ్ లో పంచారని తెలంగాణ రాష్ట్రం నీ సర్వనాశనం చేశారని చెప్పారు. రైతుల ముసుగులు వేసుకొని కలెక్టర్, రెవెన్యూ డిపార్ట్మెంట్, అధికారుల మీద దాడి చేయడం హేమమైన చర్య అని తప్పకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం మీద తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీరు మీ కుటుంబం దేశ ప్రధాని మోడీ చుట్టూ తిరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల చుట్టూ తిరుగుతూ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతూ ఉన్నారు అని అన్నారు.

# రోడ్ల మరమ్మత్తుల విషయంలో అలసత్వం వహించరాదు

**- ప్రభుత్వ బడుల్లో పూర్తి చేసిన పనులకు పూర్తి బిల్లులు త్వరగా చెల్లించాలి**

**- జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు మంజూరు అయిన మరుగుదొడ్ల నిర్మాణాలు వేగం పెంచాలి**



వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి :వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ బడుల్లో పూర్తి చేసిన పనులకు సంబంధించి పూర్తి బిల్లులు త్వరతగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీ రాజ్ శాఖ, ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి ఇప్పటికే మంజూరు అయిన వాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు.ఈడబ్ల్యూఐడీసీ శాఖకు కేటాయించిన 19 అంగన్వాడీ మరుగుదొడ్ల పనులు ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడానికి కారణమెంటని ప్రశ్నించారు.సెప్టెంబర్ నెలలో సంభవించిన వరదల కారణంగా దెబ్బ తిన్న రహదారులకు పంచాయతీ రాజ్,రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో వేగంగా మరమ్మతులు పూర్తి చేసి,యూసీ సమర్పించాలని సూచించారు.రోడ్ల మరమ్మత్తుల విషయంలో అలసత్వం వహించరాదని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ బడుల్లో పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు త్వరతగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ఈడబ్ల్యూఐడీసీ డిఈ, ప్రణాళికా అధికారి భూపాల్ రెడ్డి, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# ..ప్రపంచ మధుమేహం వ్యాధిపై అవగాహన కార్యక్రమం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 14..రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురు వారం రోజున ప్రపంచ మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమం ను జంతు శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్. కే.వీ.బిక్షమయ్య ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి. డాక్టర్.వి. విజయలక్ష్మి అధ్యక్షతన ప్రపంచ మధుమేహ వ్యాధి పై అవగాహన కార్యక్రమమును నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల ప్రజలు సుమారు 2011 లో ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ లు మధుమేయ వ్యాధితో 534 మిలియన్ల ప్రజలు ఈ వ్యాధిన బారినపడి బాధపడుతున్నారని తెలిపారు. ఇలాంటి మధుమేహ వ్యాధులు రాకుండా ఉండాలంటే జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు,తదితర ఆరోగ్యానికి హాని కలిగించే ఆహార పదార్థాలను తీసుకోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. మధుమేహ వ్యాధి లాంటి భయంకరమైన వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి,వ్యాధులు లేని సమాజాన్ని నిర్మించడంలో మీ వంతు పాత్ర నిర్వహించాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్, డాక్టర్ వై. ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పి ఓ. ధర్మపురి, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వి.వాణి, డాక్టర్. ఆదివిష్ణు,మనోహర్ శ్రీనివాస్,సుచరణ్, కృష్ణ ప్రసాద్, శైలజ, మహేష్, శ్రీనివాస్, రాములు, జగన్నాథం, మహేష్,భార్గవి,దీపిక, లక్ష్మి, లావణ్య, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

## జవహర్ లాల్ నెహ్రూ జీవితం నేటి బాలులకు ఆదర్శం... ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్





తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 14:ఆడవిదేవుల పల్లి మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భం గా బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టం వారి నేటి బాలలే రేపటి పౌరులు అనే లక్ష్యంతో పిల్లల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు అమలు చేశారు.అందుకే వారి జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నాము.నెహ్రూ జీవితం ఎంతో మందికి ఆదర్శంవారి కుటుంబం అంతా ప్రజల కోసం, దేశం కోసం త్యాగం చేశారని అన్నారు వారినీ ఆదర్శంగా తీసుకొని పిల్లలు అందరూ ఉన్నత చదువులు చదివి దేశానికి సేవలు అందించాలని అన్నారు.డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ , సీనియర్ నాయకుడు స్కైలాబ్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబాలను పరామర్శించిన హరీష్ రావు



నంగునూరు, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం సిద్దన్న పేట గ్రామానికి చెందిన చొప్పరి సిద్ధయ్య బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గురువారం సిద్దన్నపేటలోని చొప్పరి సిద్దయ్య ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సిద్ధయ్య కుమార్తె, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, కుమారుడు శ్రీకాంత్, భార్య బాలలక్ష్మి, సోదరుడు సొప్పరి రమేష్ లను పరామర్శించి ఓదార్చారు. సిద్దయ్య మరణానికి గల కారణాలను ఆరా తీశారు. అదే గ్రామంలో బొల్లు బాలవ్వ ఇటీవల మృతి చెందగా వారి కుమారులు తిరుపతి, సంపత్ లను పరామర్శించారు. ఆంక్షాపూర్ గ్రామంలో బూసి రెడ్డి మల్లారెడ్డి మృతి చెందగా వారి కుమారుడు సీనియర్ జర్నలిస్ట్ నరోత్తమ్ రెడ్డిని పరామర్శించారు.నంగునూరు లోని పురోహితుడు సాయినాథ్ శర్మ గారి నానమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారిని పరామర్శించారు.

# దశదిన కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీనివాస్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 14): ఖమ్మం ఖానాపురంకి చెందిన జంగం వెంకటేశ్వర్లు గత నెల 31న స్వర్గస్తులయ్యారు. గురువారం కానాపురంలో కుటుంబ సభ్యులు దిశ దిన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీనివాస్ హాజరయ్యారు జంగం వెంకటేశ్వర్లుకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు పరమార్శించారు. ఈ కార్యక్రమంలో జమ్మి వీరబాబు, కరాటే వేణు, పాలపాటి మిన్ను, గురుమూర్తి, శివ, దామళ్ళ అశోక్ పాల్గొన్నారు.

# జయ స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు




తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ నందు గల జయ స్కూల్ నందు భారత ప్రథమ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జన్మదినం బాలలదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. తెలంగాణ తల్లి, దుర్గాదేవి, స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్, శివాజీ, అల్లూరి సీతారామరాజు వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ తమ పాఠశాల యందు ప్రథమ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా దేశభక్తిని చాటేవిధంగా చిన్నారుల వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల న్రత్యాలు అలరించే విధంగా వున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ డైరెక్టర్ లు జల్లా పద్మ, బింగి జ్యోతి లు, పాఠశాల సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (నవంబర్ 14) జహీరాబాద్ పట్టణంలోని స్థానిక డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పిల్లలు స్వాతంత్ర సమరయోధుల రూపంలో అలరించారు భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చెప్పినట్లు నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, మన దేశ అభివృద్ధి పిల్లలైన మీ పైనే ఆధారపడి ఉందని, విద్యార్థులు బాల్య దశ నుండే క్రమశిక్షణతో తల్లిదండ్రులు, గురువులు బోధించిన మార్గంలో నడవాలని తద్వారా తమకు ఉజ్వల భవిష్యత్తు సా కార మవుతుందని తెలిపారు నిర్వహించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు పునాదులు వేస్తారని, దేశానికి ఉపయోగపడే గొప్ప మేధావులుగా ఎదగాలని, కష్టమైనా ఇష్టంతో చదవాలని, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని విద్యార్థులకు సూచించారు

# మామిడి రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

**-మామిడి సీజన్ లో మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకి కనీస వసతులు కలిపిస్తా%శీ**

**%-మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి**

అబ్దుల్లాపూర్మెట్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):-వచ్చే మామిడి సీజన్లో మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకి సమస్యలు లేకుండా చూస్తామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం రోజు బాటసింగారం పండ్ల మార్కెట్ కి నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మామిడి రైతులు విచ్చేసి సీజన్ లో వారు ఎదుర్కొనే సమస్యలను చైర్మన్ కి విన్నవించడం జరిగింది. పాలకవర్గం పై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని చిలుక మధుసూదన్ రెడ్డి హామీ ఇవ్వడం




జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల దాడిపై..హరీష్ రావు, కేటీఆరే బాధ్యత

**- రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న బిఆర్ఎస్**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**

సిద్దిపేట, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక): కొడంగల్ నియోజకవర్గంలోని లఘుచర్ల గ్రామంలో మాజీ మంత్రులు హరీష్ రావు , కేటీఆర్ కు సంబంధించిన బిఆర్ఎస్ గుండాలు ప్రభుత్వ అధికారులపై దాడికి పాల్పడ్డారని, కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక, అక్కసుతో హరీష్ రావు, కేటీఆర్ పెంచి పోషిస్తున్న గుండాలు.. రైతుల ముసుగులో దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గాని, నాయకులు గాని కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ సమయంలో ఇలాంటి దాడులు చేస్తే ప్రాజెక్టులు నిర్మించేవారా అని ప్రశ్నించారు. కాళేశ్వరం పేరు మీద కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకున్నది మీరు కాద అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని, ప్రభుత్వ భూములను బిఆర్ఎస్ హయాంలో



దోచుకుంటే.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధిని గాడిలో పెడుతుంటే చూస్తూ ఓర్వలేక, ఇలాంటి నీచమైన పనులకు హరీష్ రావు, కేటీఆర్ చేసే కుట్రలను, చిల్లర చేష్టలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటికే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా.. బుద్ధి రాలేదని మండిపడ్డారు. హరీష్ రావు, కేటిఆర్ చేసిన అవినీతిపై విచారణ జరుగుతుందని, రాబోయే రోజుల్లో హరీష్ రావు, కేటీఆర్ జైలు పాలు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల అశోక్, చిన్నకోడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉడుత జయంత్, మండల కార్యదర్శి కొరిమి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ

నర్సంపేట నవంబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో మనదేశ తొలి మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్రావు , మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ.. జవహర్లాల్ నెహ్రూ మన దేశ తొలి ప్రధానిగా అందించిన సేవలు మరువలేనివి అని ఆయన పరిపాలన కాలంలోనే భారీ పరిశ్రమలు మరియు భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందని అన్నారు. భారతదేశానికి స్వతంత్రం తీసుకురావడంలో గాంధీ మహాత్ముని సహచరునిగా అందించిన సేవలు అందరికీ ఆదర్శమని ఇంగ్లాండులో ఉన్నత చదువులు చదివి న్యాయ శాస్త్రములో పట్టా పొంది దేశ స్వతంత్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించి జైలు జీవితాన్ని అనుభవించి స్వతంత్ర అనంతరం భారతదేశ తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఆనాటి భారత దేశ పరిస్థితులకు అనుకూలంగా నిరక్షరాస్యత నిర్మూలనకు, సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పించడానికి ఆయన మరణించే వరకు దేశానికి సేవలందించారని అన్నారు. ఈనాటి బాలలే రేపటి భావి భారత పౌరులని భావించిన జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును మనదేశంలో బాలల దినోత్సవం గా జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్ మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి, ములకల సాంబయ్య నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ నర్సంపేట పట్టణ ప్రధాన



కార్యదర్శి మాదాసి రవి, పాలాయి,రవికుమార్, జిల్లా మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ మసూద్మాజీ వార్డ్ నెంబర్ పేరం బాబురావు నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్ నర్సంపేట మహిళా బ్లాక్ అధ్యక్షురాలు ఆడెపు రమ, తక్కెల పెల్లి ఉమా, బాణాల ప్రసన్న, ధోని కీర్తన, జానకమ్మ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు కేసరి వెంకటేశ్వర్లు, బాణాల శ్రీను, లక్కాసు రమేష్, నాడెం నాగేశ్వర్, గండు గిరి, గిరగాని రమేష్, ముత్యాల వీరస్వామి, కొంకీసా మదన్ కుమార్, కొయ్యడి సంపత్, రామగొని సుధాకర్, పెద్ద పెల్లి శ్రీను, దూడల సాంబయ్య, రామగోని శ్రీనివాస్, భైరీ మురళి, అప్పల శ్రీకాంత్, జన్ను మురళి, కొండి రాజేష్, కొప్పు అశోక్, బీరం భాస్కర్, గోపు మహేందర్ రెడ్డి, ధోని చేరాలు, మేడం కుమార్, రాయపురం రాజు, దేశి సాయి పటేల్, కొల్లూరి రాజు, మహమ్మద్ సర్వర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

**- దిశా కమిటీ చైర్మన్ ఎంపీ అరవింద్**

జగిత్యాల పట్టణం నవంబర్14( తెలంగాణ పత్రిక) జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ ప్రభుత్వ విప్ శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ ,అదనపు కలెక్టర్లు బిఎస్ లత, గౌతమ్ రెడ్డి లతో కలిసి చైర్మన్ కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ శాఖలకు వచ్చే నిధులకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను 3 మాసాలకు సమీక్షించుకోవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాను స్మార్ట్ సిటీలో భాగం చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా సమావేశంలో అమృత్ పథకం ,సమగ్ర శిక్ష అభియాన్, నేషనల్ హైవేస్ గ్రామీణ సడక్ యోజన నేషనల్ హెల్త్ మిషన్ ఆవాస్ యోజన సెంట్రల్ ఫండ్ ద్వారా వివిధ రోడ్లు, ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం, మెట్రిక్ స్కాలర్షిప్లు, మల్టీ సెక్యులర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ,లేబర్ డిపార్ట్మెంట్, మైనారిటీ స్కూల్ నేషనల్ లైట్ మిషన్ , స్వచ్ఛభారత్ , పీఎం సమ్మిది పై రివ్యూ చేయడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ భారత్ పంచాయితీ రాజ్,





ఆర్ అండ్ బి, ఉపాధి హామీ, విద్యుత్ , మిషన్ భగీరథ, జాతీయ రహదారులు,తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో,డిఆర్డిఓ ,రఘువరన్, మున్సిపల్ చైర్మన్లు, ఆడువల జ్యోతి, మోరా హనుమాన్లు , వివిధ జిల్లా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత...

**-బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్జలుద్దిన్**

బెల్లంపల్లి, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో మంచిర్యాల డిసిపి పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసీపీ సూచనల మేరకు బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని గాంధీ నగర్ లో తెల్లవారుజామున బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్జలుద్దిన్ ఆధ్వర్యంలో సర్కిల్ ఎస్సైలు, సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో బాగంగా తనిఖీలు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలను 3 ఆటో సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఉండే అనుమానాస్పద ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్ తో పరిశీలించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలని అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల





సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన తమకు సమాచారము ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్ , తాళ్ళగురిజాల ఎస్సై రమేష్ , నేన్నెల ఎస్సై ప్రసాద్, సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ సమస్యపై కార్పోరేటర్ శాంతి సాయి జన శేఖర్ కు వినతి పత్రం ఇచ్చిన ఎర్రకుంట బస్తీ వాసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక)ఎర్రకుంటలోని లాల్ బహదూర్ శాస్త్రి సామాజిక భవనము వీధిలో భూగర్భ డ్రైనేజీ సమస్యతో నిత్యం సతమంతమవుతున్నామని స్థానిక బస్తీ వాసులు గురువారం నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేకర్ ను కలిసి కొత్త భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేసి సిమెంటు రోడ్డు కూడా వేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది, కార్పోరేటర్ సానుకూలంగా స్పందిస్తూ ఎర్రకుంటలో దాదాపుగా అన్ని వీధుల్లో డ్రైనేజీలు రోడ్లు కొత్తవి ఏర్పాటు చేశామని మిగిలిన పనులు కూడా సత్వరమే ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బస్తివాసులు వాసుదేవరావు నవీన్ వేణు రఘు పూర్ణచందర్ సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# నిరుపయోగం లేని మరుగుదొడ్లను ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలి

**- ఎంసిపిఐయు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్**



బెల్లంపల్లి, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక): బెల్లంపల్లి పట్టణంలోని ఆంధ్ర బ్యాంకు, ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరుపయోగం లేని మరుగుదొడ్లను ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని ఎంసిపిఐయు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్ర బ్యాంకు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఉన్న మరుగుదొడ్లు నీటి సౌకర్యం లేక, మరుగుదొడ్లు వాడకం లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఆంధ్ర బ్యాంకు ఎదుట స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు కొన్ని వేల రూపాయలతో కట్టించి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని, ఆంధ్ర బ్యాంకు వద్ద ఉన్న స్వచ్ఛభారత్ బాత్రూంలో దగ్గర బోర్ కలెక్షన్ ఏపించి బాత్రూంలు వాడకపోవడం అనేది చాలా వింతగా విచిత్రంగా ఉందని అన్నారు. బెల్లంపల్లి పట్టణానికి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు వివిధ మండలాల నుండి బజార్ ఏరియా దుకాణ సముదాయాలకు ఆంధ్ర బ్యాంకులకు చాలామంది వస్తూ, పోతూ ఉంటారని, వేరే ఇతర పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు ముఖ్యంగా మహిళలు బాత్రూం వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. ఇప్పటికైనా, ప్రజలకు అందుబాటులో ఉన్న దుకాణ సముదాయాలకు అందుబాటులో ఉన్న బాత్రూంలను వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.

# అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు..

**- కొనుగోలు కేంద్రాలు ప్రారంభంలో ఎమ్మెల్యే.**

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 14:ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు ఇబ్బంది కలిగిస్తూ అవకతవకలకు పాల్పడితే సెంటర్లను రద్దు చేస్తామని ఎమ్మెల్యే డా.మురళి నాయక్ హెచ్చరించారు. మండలంలోని పీఏసీఎస్ ఐకెపి లకు చెందిన కాచికల్లు రామన్నగూడెం బ్రాహ్మణ కొత్తపల్లి నెల్లికుదురు మునిగల వీడు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు సెంటర్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిశుభ్రంగా ఉండి 17% మాయిశ్చర్ ఉన్న ధాన్యం కాటా అయిన 48 గంటల్లో ప్రభుత్వం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. సన్నధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తున్నట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తరహాలో కాకుండా రైతులు ధాన్యం కేంద్రానికి రాగానే వారి పేరు నమోదు చేసుకుని వరుస క్రమంలో కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. వర్షాల మూలంగా ఇబ్బందులకు కాకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తూకంలో మోసం,తరుగు తీసే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్



కోనిచింతల రాజు, ఎంపీడీవో బాలరాజు,తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి నెల్లికుదురు శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మన్లు కాసం లక్ష్మీ చంద్రశేఖర రెడ్డి,గుండా వెంకన్న,ఏ డి ఏ శ్రీనివాసరావు, ఏవో యాస్మిన్, ఏపీఎం వరదయ్య ఆడిటర్ వెంకటేశ్వర్లు,ఏఎంసి డైరెక్టర్లు యాక సాయిలు నరేష్ నాయకులు సత్యపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి బాలాజీ నాయక్ మల్లేశం నాగరాజు దేవేందర్ రెడ్డి తుప్పతూరి రాజు యాదవ్ శంకర్ ప్రకాష్ సీసీలు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధితుడిని పరామర్శించిన చల్మెడ...

కొనరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 14:కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పోచమనేని ఎల్లయ్యకు ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స కాగా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వారిని గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్యాక్స్ చైర్మన్ లు బండ నరసయ్య, రామ్మోహన్ రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, నాయకులు శివతేజ తదితరులు ఉన్నారు.



# గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పన కు నిధులు మంజూరు చేయాలి

**- అని ఎమ్మెల్యేని కోరిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్..**



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 14.(తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ చెందిన సీనియర్ నాయకులు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ.ని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. కోరారు.దీనికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ. తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీనివాస్, రఘురాం రెడ్డి,కట్టెల శ్రీను, శ్రీనివాస్, మురళీ మోహన్ చౌదరి, రమేష్,నరేందర్ యాదవ్, యేసు దాస్ కలియ నాయక్, కృష్ణ, ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

# నియోజకర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్,నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.కాప్రా డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లో 20 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి గారితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ,ఏ ఈ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ ల్యాండ్స్ ఆక్రమణపై సమగ్ర విచారణ జరిపించాలి

**- ఇనుప రాతి గట్లను కాపాడాలి**

**- స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య**



ధర్మసాగర్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) : గురువారం ధర్మసాగర్ మండలం నారాయణ గిరి గ్రామంలో ఇనపరాత్రి గట్ల ఫారెస్ట్ లాండ్స్ ఆక్రమణపై మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్ అధ్యక్షతన పత్రిక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య విచ్చేసి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని ధర్మసాగర్ సాగర్ వేలేరు ఎలుకతుర్తి భీమదేవరపల్లి మండలాల్లో విస్తరించిన ఏకైక రిజర్వ్ ఫారెస్ట్ 3950 ఎకరాలలో 1 పర్సంటేజ్ విస్తరించి ఉందని భూగర్భ జలాలు పెరగడానికి వన్యప్రాణులు సంచరించడానికి వాతావరణ సమతౌల్యతకు పశువుల సంచారానికి ఈ రిజర్వ్ ఫారెస్ట్ ఉపయోగకరంగా ఉంటుందని ఈ ఇనుపరాతి గుట్టలలో ఉన్న ఫారెస్ట్ భూములను ఆక్రమించే భూ బకాసురులు ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ రాకతో ఇలాంటి ఆక్రమణ చర్యలకు పాల్పడుతున్నారని ఈ ప్రాంతంలో ఉన్న స్థానిక నాయకులు స్వయంగా కడియం శ్రీహరి అల్లుడు వెనక ఉండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వాడుకొని అక్రమంగా అడవిలోనికి చొరబడాలని చూస్తున్నారని ఈ చర్యలను బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామని ఇల్లీగల్ బినామీ పట్టాలు చేసుకుని సర్వే నెంబర్ ఒక దగ్గర ఉంటే భూమి ఒక దగ్గర చూపిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఫారెస్ట్ ల్యాండ్స్ ని డిస్టబ్ చేయవద్దని ఉద్దేశంతో టెక్స్టైల్ పార్కును వేరే చోటుకు తరలించిందని టెక్స్టైల్ పార్కు అడ్డుకోవడంలో కడియం శ్రీహరి ముందు వరుసలో ఉన్నాడని అన్నారు. టూరిస్ట్ హబ్ చేయడానికి జూ పార్కు పెట్టడానికి ఈ ఫారెస్ట్ ల్యాండ్స్ అనుకూలంగా ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలను అటకెక్కించిందని ఆక్రమణదారులకు అవకాశం ఇస్తూ అధికార దుర్వినియోగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు ఫారెస్ట్ ల్యాండ్స్ ఆక్రమణ పై సమగ్ర విచారణ జరిపించి రెవెన్యూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఉమ్మడి సర్వేను కలెక్టర్ ఆధీనంలో సర్వే చేసి 3950 ఫారెస్ట్ ల్యాండ్స్ డి మార్క్ చేయించాలని అన్నారు ఆలస్యం చేయడం వల్ల ఆక్రమణలు పెరిగిపోతున్నాయని ఇలాంటి చర్యలు ఆడ్డుకోవడానికి బిఆర్ఎస్ పక్షాన ఆందోళన చేయడానికి అయినా నాలుగు మండలాల బిఆర్ఎస్ శ్రేణులు రిజర్వ్ ఫారెస్ట్ కాపాడుకోవడానికి ఎంతకైనా తెగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి మాజీ ఎంపిటిసి విజయ్ కుమార్ టిఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్ ధర్మసాగర్ వేలే రు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మాడల్ స్కూల్. జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తరగతుల తనికి

**- ఇంటర్ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి**

**- జిల్లా. డి. ఐ. ఈ. ఒ. వెంకటేశ్వర్లు**

కొడిమ్యాల ప్రతినిధినవంబర్ 14.(తెలంగాణ పత్రిక.) కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో జిల్లా డి ఐ ఈ ఒ వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మికంగా తరగతులను పరిశీలించారు.అనంతరం విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపరచాలని అధ్యాపకులతో సూచించారు.అనంతరం అధ్యాపకులు ఉపాధ్యాయులు.డి ఐ ఈ ఓ శ్రీ వెంకటేశ్వర్లు ను శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి లావణ్య ఉపాధ్యాయులు ప్రణీత, తబస్సుమ్, భాగ్య లక్ష్మి, పద్మప్రియ, ప్రమోద లు పాల్గొన్నారు.



# సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డెర సంఘం నాయకులు

యాచారం నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):-యాచారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన నరసింహా రావు ని గురువారం రోజు వడ్డెర సంఘం నాయకులు కలిసి శాలువాతో సన్మానించి,పూల కుండీ అందజేసారు.ఈ సందర్భంగా సీఐ నరసింహారావు మాట్లాడుతూ యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వడ్డెరుల యొక్క న్యాయమైన,చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పూర్తి సహకారం అందిస్తానని అన్నారు.చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారిని కోరారు.సి ఐని కలిసిన వారిలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దండుగుల వెంకటరమణ,జిల్లా కోశాధికారి వరికుప్పల కుమార్ ఉన్నారు.



# వరి ధాన్య కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్

తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 14. కోటగిరి మండల కేంద్రంలోని వరి ధాన్య కేంద్రాలను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. రైతులకు కాటాలు చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఆయన వెంట తహసిల్దార్ గంగాధర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ సయ్యద్ హుస్సేన్ సహకార సంఘం అధ్యక్షులు కూచి సిద్దు రైతులు తదితరులు ఉన్నారు.



# లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14. తెలంగాణ పత్రిక కార్తీక మాసం సందర్భంగా గురువారం అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఈవో శ్రీధర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమనికి కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట్ తదితర జిల్లాల నుండి భక్తులు వచ్చి ఈ వ్రతాలలో పాల్గొన్నారన్నారు. అనంతరం మహిళలు మంగళహారతులతో శ్రీ స్వామి వారికి కట్న కానుకలను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమానంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# భీరావుపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 14.. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్రలింగపూర్ గోరంటల గ్రామాల తో పాటు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులుదృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి సి.ఐ శ్రీనివాస్ ఎస్సై శివకుమార్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# పవిత్ర మాసం కార్తీక పౌర్ణమి...

**-శ్రీనిధి కరీంనగర్ మేనేజర్ - స్వాతి రెడ్డి.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-14 (తెలంగాణ పత్రిక): కార్తీక మాసం కార్తీక పౌర్ణమి హిందూ సంప్రదాయంలో చాలా మహత్త్వమైనవి. ఈ మాసం పూర్తిగా శివుడికి అంకితం చేయబడింది. భక్తులు ఈ కాలంలో దేవుని పూజించి, దీపాలను వెలిగించడం, తీర్థస్నానాలు చేయడం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్తీక మాసంలో స్నానం, దీపారాధన, వ్రతం చేయడం ఎంతో పుణ్యకరంగా భావించబడుతుంది. ముఖ్యంగా, ఈ మాసంలో వృక్షాలను పూజించడం కూడా మహా పుణ్యఫలంగా పేర్కొనబడింది.కార్తీక పౌర్ణమి : ఇది కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి రోజు ప్రధానంగా శివ పూజ చేయడం, దీపారాధన, గంగా స్నానం చేయడం వంటి సాంప్రదాయాలు ఉంటాయి. కార్తీక పౌర్ణమి రోజున చేసే దీపారాధన ఎంతో మహత్తరంగా భావిస్తారు. ఈ రోజు రాత్రి గంగానది లేదా సమీపంలోని ఏదైనా నీటి వనరులో దీపాలను వదిలేయడం పరంపరగా ఉంది. దీని ద్వారా మనస్సు పవిత్రం అవుతుందనీ, పాప విమోచనం కలుగుతుందనీ విశ్వసిస్తారు.ప్రాముఖ్యత:కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం వల్ల పాప విముక్తి, సుఖశాంతులు కలుగుతాయని విశ్వాసం ఉంది.ఈ మాసంలో శివ పూజ, వ్రతాలు చేయడం భక్తులకు శ్రేయస్కరం అని భావిస్తారు.కార్తీక మాసంలో చేసే అన్ని ధార్మిక కార్యక్రమాలు భక్తి, పరమాత్మ ప్రేమ, ఆధ్యాత్మిక బోధలను అలవర్చేలా ఉంటాయి.కార్తీక మాసం శాస్త్రీయ దృష్టికోణంలో కూడా ప్రత్యేకమైనది. ఈ కాలంలో ప్రకృతి, మన శరీరం, మనస్సు మధ్య అనుసంధానాన్ని పెంచే అనేక మార్పులు జరుగుతాయి. కార్తీక మాసంలో కొన్ని ఆరోగ్యకరమైన, పర్యావరణ అనుకూలమైన సంప్రదాయాలు కలిగి ఉండటంతో, వాటిని పాటించడం వల్ల శరీరానికి మరియు మనస్సుకు పలు ప్రయోజనాలు ఉంటాయి.స్నానం, ఆరోగ్య ప్రయోజనాలుకార్తీక మాసంలో పగలు చల్లబడుతుంది, రాత్రులు ఇంకా చల్లగా మారతాయి. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో, తగినంత తాపాన్ని కాపాడుకునేందుకు శరీరానికి నీటితో తగిన పరిచయం అవసరం. ఉదయం సమయాల్లో స్నానం చేయడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, శరీరం శుభ్రపడి ఆరోగ్యం కాపాడబడుతుంది.దీపారాధ,పర్యావరణ ప్రయోజనాలుకార్తీక మాసంలో నూనె దీపాలను వెలిగించడం వల్ల వాతావరణంలో ఉన్న సూక్ష్మ జీవులు,క్రిమికీటకాలు తగ్గుతాయి. దీపం వెలుగుతో పాటు దీపనూనె యొక్క పరిమళం, వాతావరణంలో ఉన్న అవాంఛనీయ జీవులను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది రాత్రిపూట గాలి స్వచ్ఛతకు సహాయపడుతుంది.ఆహార నియమాలుకార్తీక మాసంలో అధిక ప్రోటీన్, తేలికైన ఆహారాన్ని తీసుకోవడం విశేషం. ఈ సమయంలో మన శరీర రోగ నిరోధక శక్తి మెరుగుపడటానికి సహాయపడే ఆహార నియమాలు పాటించడం శాస్త్రీయ దృష్టికోణంలో కూడా మంచి ఆచారంగా భావిస్తారు.వృక్షారాధన,పర్యావరణ పరిరక్షణ కార్తీక మాసంలో చెట్లకు దీపాలు వెలిగించడం లేదా వాటిని పూజించడం ద్వారా మనం ప్రకృతి పట్ల కృతజ్ఞతని తెలియజేస్తాం. ముఖ్యంగా ఈ కాలంలో చెట్లను పూజించడం వల్ల, చెట్ల సంరక్షణ పట్ల మనం అవగాహన పెంచుకుంటాం.ఈ విధంగా కార్తీక మాసం శాస్త్రీయ, పర్యావరణ, ఆరోగ్య పరిరక్షణలో కీలకమైనది.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా అధికారుల పై దాడులను నిరసిస్తూ.. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు ఉద్యోగుల నిరసన





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/హైదరాబాద్, నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక) తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ హైదరాబాద్ జిల్లా శాఖ టి జి ఈ జె ఎ సి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్ పై, జిల్లా అధికారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ టిజిఈజేఏసీ హైదరాబాద్ జిల్లా శాఖ తరపున గురువారం హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ దాడి ప్రజాస్వామిక విలువలకు చేటని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రజా సేవకుల రక్షణ కొరకై ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం ద్వారా దాడులు చేసిన వారిని కఠినంగా కఠినంగా శిక్షలు విధించాలి. ఈ కార్యక్రమంలో టి ఎన్ జి ఓ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎమ్ హుస్సేనీ ముజీబ్, టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, వంగ రవీందర్ రెడ్డి, గౌతమ్, బి శ్యాం, మధుసూదన్ రెడ్డి, గోల్కొండ సతీష్, తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమం టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్ విక్రమ్ కుమార్, ఏమే ఖాదర్, జి. ఆశన్న, కే ఆర్ రాజ్ కుమార్, కే శ్రీకాంత్, హరికృష్ణ పంతులు, డాక్టర్ కే విద్యాసాగర్, వెంకటరమణారెడ్డి, డాక్టర్ ఎన్ సురేందర్, కురాడి శీను ఏంజులా రెడ్డి, ఉమా రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

# బాధితుడిని పరామర్శించిన చల్మెడ...

కొనరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 14: కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పోచమనేని ఎల్లయ్యకు ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స కాగా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వారిని గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్యాక్స్ చైర్మన్ లు బండ నరసయ్య, రామ్మోహన్ రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, నాయకులు శివతేజ తదితరులు ఉన్నారు.



# ఉద్యోగాన్ని కల్పించి ఆదుకోండి..

బెల్లంపల్లి, నవంబర్ 14, (తెలంగాణ పత్రిక): చిన్నపాటి ఉద్యోగాన్ని కల్పించి ఆదుకోవాలని బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి తిరుపతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను చేసిన వీడియో ద్వారా వేడుకున్నాడు. గత ప్రభుత్వం దివ్యాంగుల కోటాలో ఉద్యోగం కల్పించి ఆదుకుంటానని హామీ ఇచ్చి తనకు అన్యాయం చేసిందని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆవేదనను ప్రసారమాధ్యమాల ద్వారా ముఖ్యమంత్రికి చేరేలా చూడాలని వేడుకున్నారు. తన తల్లి మరణించిందని, తండ్రి ఆరోగ్యం కూడా దెబ్బ తినడంతో తన బాగోగులు చూసుకునేవారు కూడా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం పదేళ్లు తిరిగి అలసిపోయానని, ముఖ్యమంత్రి స్పందించి తనకు



చిన్నపాటి ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకుంటారన్న భరోసాతో ఈ వీడియో చేశానన్నారు.

# పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచాలని ధర్నా

కొమురవెల్లి, నవంబర్ 14, (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో పెరుగుతున్న దరలకు అనుగుణంగా మిడ్ డే మీల్స్ చార్జీలను పెంచాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి గురువారం కొమురవెల్లి ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మిడ్ డే మీల్స్ చార్జీలను పెంచాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దగ్గరికి వస్తున్న తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విక్రం, సమీర్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ దంపతులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 14): హైదరాబాద్ లోని అన్వయ కన్వెన్షన్ హాల్ నందు బుధవారం రాత్రి జరిగిన ఖమ్మం శ్రీ కవిత విద్యా సంస్థల అధినేత పారుపల్లి ఉషాకిరణ్ కుమార్ ,విజయలక్ష్మి దంపతుల కుమార్తె శ్రీ కవిత, మోనిష్ ల వివాహానికి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు వారి సతీమణి చిన్నమ్మ మరియు నామ కృష్ణయ్య దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి జర్నలిస్టుల పట్ల మాట మార్చడం సరికాదు

**- టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14. తెలంగాణ పత్రికఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి జర్నలిస్టులకి ఇళ్ల స్థలాలు ఇవ్వాలనీ టి డబ్ల్యూ జేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇస్తామని చేసిన వాగ్దానాన్ని కచ్చితంగా నెరవేర్చాలనీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. గురువారము కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యుడు కృష్ణమాచారి మాట్లాడుతూ ఎన్నికలు అయిన తర్వాత అధికారంలోకి వచ్చిన పది నెలల తర్వాత ఈ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని, మళ్లీ జరిగే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తే ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇస్తామనడం సమంజము కాదన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వకుండా మాట తప్పడం పై కామారెడ్డి టి డబ్ల్యూ జె ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారము కచ్చితంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చి మాట



నెరవేర్చుకోవాలని లేనిపక్షంలో టి డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నా కార్యక్రమాలు చేపడతామని సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మోహన్, కృష్ణమూర్తి, ప్రవీణ్ గౌడ్, కరుణాకర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -3 పరీక్షలను సమన్వయంతో, సజావుగా నిర్వహించాలి






కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14. తెలంగాణ పత్రిక -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా సమన్వయంతో ఈ నెల 17,18 తేదీలలో నిర్వహించే గ్రూప్ -3 పరీక్షలను సజావుగా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని, విమర్శలకు తావివ్వకుండా అభ్యర్థులను పరీక్ష హాలులోకి తనిఖీ చేసి పంపించాలని తెలిపారు. అభ్యర్థుల అటెండెన్స్ ఆరోపణలకు తావివ్వకుండా చూడాలని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్, ఆన్లైన్ అటెండెన్స్ లో వ్యత్యాసం రాకుండా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థుల వెంట సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జస్ లను పరీక్ష కేంద్రాలకు తీసుకరాకూడదని తెలిపారు. ప్రతీ సెంటర్ ముందు సెంటర్ పేరు, సెంటర్ కోడ్, లు తెలిపేవిధంగా ఫ్లెక్సీ లను ఏర్పాటుచేయాలని తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, మెడికల్ కిట్ తో పాటు వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధన ప్రకారం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2 గంటలకు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, రీజనల్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, ట్రైనర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అంబారాన్నంటిన బాలల దినోత్సవ సంబరాలు

**-ఆల్ఫోర్స్ లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు.**

**-ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

సుల్తానాబాద్, నవంబర్-14 (తెలంగాణ పత్రిక) : వేదిక ఏదైనా ఆల్ఫోర్స్ విద్యార్థులు ముందు వరుసలో ఉంటారని విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాలలో విద్యార్థులకు ఆటపాటలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాలానికి అనుగుణంగా డిజిటల్ యుగంలో విద్యార్థులకు నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధన చేయడంతో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేసిన తీరు, నృత్యాలతో విద్యార్థులు చేసిన సందడి



పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్లో ముఖ్య నాయకుల సమావేశం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక) గురువారం తెలంగాణ భవన్లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న మాజీ మంత్రులు మహమ్మద్ అలీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ మా నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టి నిర్బంధించి మా గొంతు నొక్కాలనే ప్రయత్నం చేసినా భయపడేది లేదు.. వెనకకు తగ్గే ప్రసక్తే లేదు. రేవంత్.. నీ అవినీతి, వైఫల్యాలు, చేతగాని తనాన్ని ఎండగడుతూనే ఉంటాం. మా భూములు ఇవ్వం అని పేద గిరిజన రైతులు గళమెత్తితే దౌర్జన్యంగా జైలుకు పంపిస్తారా ? ఇది బ్రిటిష్ ప్రభుత్వమా ? నిజాం ప్రభుత్వమా ?భూ సేకరణ జరిగినా అక్కడ కంపెనీ రాదని రేవంత్ మీద రైతులకు నమ్మకం లేకనే కొడంగల్లో భూ సేకరణకు ఒప్పుకోవడం లేదు.ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ బీఆర్ఎస్ ప్రశ్నిస్తూనే ఉంటుంది.కేసులకు భయపడేది లేదు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసుకున్నా మా బీఆర్ఎస్ పోరాటం ఆగదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై రాష్ట్రంలో ఎవరు



తిరుగుబాటు చేసినా అది బీఆర్ఎస్ కుట్ర అంటున్నడు రేవంత్.మీరు అణిచివేస్తున్న విద్యార్థులు, పోలీసులు, రైతులు, గిరిజనులకు మద్దతు ఇవ్వడం, వారికి అండదండగా ఉండటం ప్రతిపక్షంగా మా బాధ్యతపీడిత వర్గాల హక్కుల కోసం పోరాటం చేయడం మా బాధ్యత.మాకు ఉద్యమాలు కొత్తేమి కాదు అరెస్టులు కొత్తేమి కాదు జైలు కొత్త కాదు..నువ్వు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తూనే ఉంటామని తెలియజేశారు..

# గ్రూప్ -3 పరీక్షల ఏర్పాటు సిద్ధం...





**- ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు నిర్వహించాలి**

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 14:ఈనెల 17, 18 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గ్రూప్-3 పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ ల పాత్ర కీలకమని ఆమె తెలిపారు.గ్రూప్ -3 పరీక్షల పై గురువారం ఉదయాదిత్య భవన్లో చీఫ్ సూపరింటెండెంట్ లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అన్ని విషయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, పరీక్ష ముందు రోజు, పరీక్ష నిర్వహిస్తున్న రెండు రోజులు చేయాల్సిన పనులపై చెక్ లిస్టు రూపొందించుకొని, షెడ్యూల్ ప్రకారం ఎప్పుడు ఏం చేయాలో వాటిని తూ.చా తప్పకుండా,ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు నిర్వహించాలని చీఫ్ సూపరింటిండెంట్ లతో అన్నారు. ముఖ్యంగా ఓ.ఎం.ఆర్ సీట్లు, కాన్ఫిడెన్సిల్ మెటీరియల్ నిర్వహణ పై ఇన్విజిలేటర్లకు ముందే తెలియజేయాలని చెప్పారు. పరీక్షకు సంబంధించి అన్ని విషయాల పట్ల పూర్తి జాగ్రత్తగా ఉండాలని, పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలని, తనిఖీ లేకుండా అభ్యర్థులను పరీక్ష కేంద్రం లోపలికి పంపించవద్దని అన్నారు.జిల్లాలో గ్రూప్ -3 పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటిండెంట్లతో పాటు, అందరు కృషి చేయాల్సినదిగా ఆమె కోరారు.అదనపు కలెక్టర్ జే, శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దశ్రు నాయక్ ,గ్రూప్ -3 పరీక్షల రీజినల్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఉపేంద్ర, నాగరాజు, సహాయ రీజనల్ కో-ఆర్డినేటర్లు వాసుదేవ్, ప్రసన్నకుమార్ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# హెచ్ఎండీఏ భగాయత్ లే అవుట్ లో వీధి దీపాల కోసం రూ.34లక్షల నిధులు మంజూరు

**- జోనల్ కమిషనర్ కు ధన్యవాదాలు**

**కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 14( తెలంగాణ పత్రిక)ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో వీధి దీపాల మరమ్మతులకు రూ.34లక్షల నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.భగాయత్ హెచ్ఎండిఏ లే అవుట్ లో వీధి దీపాల నిర్వహణ వ్యవస్థ సక్రమంగా లేదు. గతంలో హెచ్ఎండిఏ అధికారులు సైతం వీధి దీపాల నిర్వహణపై దృష్టి సారించలేదు.ఈ నేపథ్యంలో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఇదే విషయాన్ని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ దృష్టికి గురువారం తీసుకెళ్లారు.వీధి దీపాల మరమ్మతులు, ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు, విరిగిన, కూలిన స్తంభాల పునరుద్ధరణ, కేబుల్స్, ఇతర మరమ్మతులకు సంబంధించి ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్



కుమార్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లారు.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ తక్షణమే రూ.34లక్షల నిధులను మంజూరు చేశారు. దీంతో రజితపరమేశ్వర్ రెడ్డి జోనల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ మోడల్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**- నేటి బాలలే రేపటి పౌరులు**

**- తల్లి దండ్రులు ముందు విద్యార్థుల ప్రతిబా ప్రదర్శనలు**

**- ఉపాధ్యాయులను అభినందించిన పేరెంట్స్**

కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 14 (తెలంగాణ దినపత్రిక)కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో నవంబర్ 14 న బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం. ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి లావణ్య తల్లి దండ్రులను సాధారణంగా ఆహ్వానించారు. విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలసి పరస్పర సహకారంతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని సాధిద్దామని పేర్కొన్నారు. 6 తరగతి విద్యార్థులు క్లాసికల్ డ్యాన్స్, 7,8, 9 తరగతి విద్యార్థులు నాయనమ్మ, శిబి చక్రవర్తి త్యాగనిరతి, వృక్ష రక్షణ నాటకాలు ప్రదర్శించారు. 6 – 9 తరగతుల విద్యార్థిలు బ్యూటి అండ్ వెల్నెస్, అగ్రికల్చర్ లో భాగంగా సౌందర్య ఆరోగ్య మరియు ఆవరణ సమతుల్యత అవగాహన పై నాటక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల చదువు ప్రగతి పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అడిగి వివరణ తెలుసుకున్నారు.బాలలదినోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలు తల్లిదండ్రులను అధికంగా ఆకర్శించాయని తల్లిదండ్రులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఒకేషనల్ ఇన్ టెర్న్ షిప్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి లావణ్య, ఉపాధ్యాయులు ప్రణీత, రాజేశం, ఐ. సత్యానందం, అంజలి, సౌజన్య, అలేఖ్య, అరుణ, సుధా రాణి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేకి రేవంత్...

**- రైతుల ఆస్తులను కార్పొరేట్ లకు అప్పజెప్తున్నారు**

**- రైతులు తిరగబడే పరిస్థితులు ప్రభుత్వం కల్పిస్తుంది**

**- అల్లుడి కోసం అన్నదమ్ముల కోసం కోసం ప్రజల ఆస్తులను గుంజుకోవద్దు**

**- గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 14, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మద్దతుతో అధికారంలోకి వచ్చి వారిని నట్టేట ముంచుతుందని గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా రైతుల భూములు ప్రభుత్వం గుంజుకోవద్దని, పంట పొలాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించవద్దని తాను రైతు పక్షపాతినని వారి వెంట ఉండి పోరాడుతానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి హొదాలో రైతుల పొలాలను అక్రమంగా లాక్కొని తమ కుటుంబ సభ్యుల కోసం కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ ఏటిగడ్డ కిష్టాపూర్ లో రెండు రోజుల నిరాహార దీక్షను మర్చిపోయి మాట్లాడుతున్నారన్నారు. రైతులను ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఏ నాయకులనైనా, ప్రభుత్వాన్నైనా నిలదీసే స్వేచ్ఛ ప్రజలకు, ప్రతిపక్ష నాయకులకు ఉందని, అది రేవంత్ రెడ్డి మర్చిపోవద్దని ఆయన అన్నారు.గతంలో రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ లోని ఏటిగడ్డ కిష్టాపూర్ లో రెండు రోజుల దీక్ష చేపట్టినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం పోలీసులను పెట్టి రేవంత్ రెడ్డిని అరెస్టు చేయలేదన్నారు. అంతేకాకుండా రెండు రోజుల దీక్షకు అనుమతుని కూడా ఇచ్చిందన్నారు. ఆరోజు రేవంత్ రెడ్డి 80 శాతం ప్రజల ఆమోదం ఉంటేనే భూ సేకరణ చేయాలని చెప్పిన మాటలు రేవంత్ రెడ్డి మర్చిపోయారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైరయ్యారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫార్మాసిటీకి భూసేకరణ చేసి దేశంలోనే నెంబర్ వన్గా తయారు చేసిందని అన్నారు. తన కుటుంబం స్వార్థం కోసం, అల్లుడు కోసం, అన్నదమ్ముల కోసం ఫార్మాసిటీ రద్దుచేసి, ఆ ఫార్మాసిటీని కొడంగల్ కు తీసుకెళ్లి అమాయక రైతుల ఆమోదం లేకుండానే భూములను గుంజుకొని రైతులపై లాఠీచార్జి చేస్తూ రైతులను నయవంచనకు గురి చేస్తూ రైతులపై అక్రమ కేసులు పెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదని వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు గాని ఆరు గ్యారెంటీలు, హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి రోజుకో డైవర్షన్ రాజకీయాలతో రాజకీయ పబ్బం గడుపుతున్నారని, గత కేసీఆర్ ప్రభుత్వం కేటీఆర్ ఆధ్వర్యంలో ఫార్మాసిటీ ఏర్పాటు కోసం రైతులను ఒప్పించి మెప్పించి రైతుల ఆమోదం తీసుకొని దాదాపు 20వేల ఎకరాల భూసేకరణను చేయడం జరిగిందన్నారు. అక్కడ నిర్మించవలసిన ఫార్మాసిటీని తన స్వలాభం కోసం రేవంత్ రెడ్డి కుటుంబం స్వలాభం కోసం డబ్బులు దండుకోవడానికి రైతులపై ప్రతిపక్ష నేతలపై అక్రమంగా కేసులు పెట్టి అర్ధరాత్రి రైతులను దౌర్జన్యంగా అరెస్టు చేయడంపై ప్రతాపరెడ్డి తీవ్రంగా ఖండించారు. పచ్చని పొలాలలో రేవంత్ రెడ్డి చిచ్చు పెడుతున్నారని ప్రజలకిచ్చిన హామీలను, ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు, రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డిని అడుగడుగునా నిలదీస్తారని ప్రతాపరెడ్డి తెలిపారు. ఫార్మాసిటీని పది ప్రాంతాలలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం మానుకోవాలని వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దౌర్జన్యంగా రైతులపై పెట్టిన కేసులను, ప్రతిపక్ష పార్టీలపై పెట్టిన కేసులను వెంటనే బేషరతుగా ఉపసంహరించు కోవాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

## నేటి బాలలే రేపటి పౌరులు...

**- బాలల సంరక్షణ అందరి బాధ్యత**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 14:బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని బాలసదనాన్ని సందర్శించి అక్కడున్న పిల్లలతో బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.ముందుగా బాల సదనం లోని శిశు గృహా ను సందర్శించి అక్కడ ఉన్న పిల్లలు, వారి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను బాలసదనం మేనేజర్ దుర్గా భవాని ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణిని అడిగి తెలుసుకున్నారు. నవజాత శిశువు మొదలుకొని చిన్నపిల్లలకు ఎలాంటి జబ్బులు సోకకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లి లేని పిల్లలకు పాలు పట్టించేందుకుగాను ప్రత్యేక చర్యలు చేపట్టాలని, డాక్టర్లు ఇచ్చిన సలహా ప్రకారం చిన్నపిల్లలకు పాలు పట్టాలని, నిర్దేశిత వేడిమిలో పాలను ఉంచాలని, ఇందుకు డీ ఫ్రీజర్ ను ఏర్పాటు చేస్తానని, దాని ద్వారా పిల్లలకు ఇచ్చే పాలు జాగ్రత్తగా ఉష్ణోగ్రతలు నిర్వహించి తాగించాలని, పిల్లలకు నిరంతరం డాక్టర్ పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించాలని, విటమిన్లు, అలాగే టీకాలను సకాలంలో ఇప్పించాలని ఆదేశించారు .ఈ సందర్భంగా శిశువిహార్ లో చేరిన పిల్లల పర్సనల్ రిజిస్టర్ లను ఆమె తనఖీ చేశారు.అనంతరం బాలసదనం లో ఉన్న పడావ్ పాఠశాల విద్యార్థుల బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు చాక్లెట్లు, కేక్, బహుమతులను పంచిపెట్టారు.అక్కడి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారి అలవాట్లు ,ప్రతిరోజు పాటించే టైం టేబుల్, మెనూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చిన్నప్పటినుండే బాగా చదువుకోవాలని, టీవీ చూడవద్దని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని బోధించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా బాల సదనం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.సి



డబ్ల్యూ సి అధ్యక్షులు చింతా కృష్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి కే. గణేష్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కమ్యూనిటీ పోలీస్ ప్రోగ్రాం నిర్వహించిన డిఎస్పి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15. తెలంగాణ పత్రిక కామారెడ్డి ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు, కామారెడ్డి రూరల్ సీఐ రామన్న ఆధ్వర్యంలో మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట ప్రజలకు సైబర్ నేరాలపైన అవగాహన, 100 డయల్ ఉపయోగం, రోడ్డు భద్రతా నియమాలు, అటవీ సమస్యలు, డ్రగ్స్ తీసుకోవడం పైన అవగాహన కల్పించరు. ఈ కార్యక్రమంతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి సబ్ డివిజన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి విస్డం హై స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**- విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళ..**

**- ఉపాధ్యాయ వృత్తిలో ఉత్సాహంగా పాల్గొన్న విస్డం విద్యార్థులు**

చిగురుమామిడి,నవంబర్14(తెలంగాణ పత్రిక):దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ కంది సంధ్య,స్కూల్ ప్రిన్సిపాల్ నెల్లి శ్రీనివాస్ తెలిపారు.గురువారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలను అత్యంత అద్భుతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే.. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఒకరోజు పాఠ్యాంశాలను బోధిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్కూల్ కరస్పాండెంట్ కంది సంధ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చిన్నారులు మంచి



లక్షణాలు,నడవడిక ఏర్పాటు చేసుకొని ఉన్నతమైన లక్ష్యం దిశగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలవాలని వారు చెప్పారు.బాలల దినోత్సవం గురించి చిన్నారులకు అర్థమయ్యే



విధంగా వివరించారు. చిన్నారి విద్యార్థులు వేసిన పలు వేషధారణలు,సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ బుక్స్ ను బహుకరించారు.

## శ్రీ చైతన్య లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయం శ్రీ చైతన్య**

జగిత్యాల/వెల్గటూర్ (తెలంగాణ పత్రిక): నవంబర్ 14 జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా ఉదయం పూట చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి చిన్నారులకు పాఠాలు బోధించారు. మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరు లను ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ చిన్నారులు వారి భయం పోగొట్టుకోవడానికి ఈ బాలల దినోత్సవం ఎందుకంటే పిల్లలు ఉపాధ్యాయులుగా మారి స్వయం పాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది, వారు పాఠశాలలోఈ రోజూ ప్రధానోపాధ్యాయులుగా సహస్ర, ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా పిల్లలకు చాలా చక్కగా నృత్యాలు నేర్పించారని, ఉపాధ్యాయులను కొనియాడారు. తదనంతరం బాలల దినోత్సవం సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు ఈరోజు పాఠశాల



ప్రధానోపాధ్యాయులు సహస్ర వారికి బహుమతులు అందజేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరు లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి. శహిదోద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ ఎ. జ్యోతి, రాజేష్, శ్రావణి, అంజలి, కార్తీక, సమత, మంజు భార్గవి, శ్రీలేఖ, మల్లీశ్వరి, వి. శిరీష, అనూష, మమత,జి. శిరీష, స్వప్న, సాహితి, వనజ, రజిత, అండాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 14.. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం రోజున బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కరుణాల భవనిత వర్ధిని నిర్వహించడం జరిగినది విద్యార్థులే ఉపాధ్యాయులుగా నిర్వహించినారు ఇట్టి కార్యక్రమంలో పరిశీలకులుగా ప్రధానోపాధ్యాయులు పద్మాదేవి ఉపాధ్యాయులు బుస లక్ష్మణ్ అశోక్ వేణుగోపాల్ సంతోష్ రమేష్ జెబినా బే గం శివకుమార్ మంజుల వేణు కృష్ణా హరి భాను రేఖ రాజశేఖర్ బ్రహ్మాచారి పరిశీలించారు మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ శ్రీ విద్యానికేతన్ స్కూలలో బాలల దినోత్సవం జరుపుకున్నారు ఈ బాలల దినోత్సవ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నిర్వహించారు

## ఆర్చిడ్స్ హై స్కూల్‌లో బాలల దినోత్సవం పురస్కరించుకుని స్వయం పరిపాలన దినోత్సవం




కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14. తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్కిడ్స్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యత భావనను పెంపొందించడం లక్ష్యంగా కలిగి ఉంటుందని పాఠశాల ప్రిన్సిపల్, చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం ద్వారా విద్యార్థులు సమస్యలను పరిష్కరించడం, కమ్యూనికేషన్ స్కిల్స్, టీం వర్క్ లాంటి అనేక ముఖ్యమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవంతో పాటు, ఈ ఉత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు కళాప్రదర్శనల వంటి అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులందరికీ ఇది ఎంతో మరిచిపోలేని అనుభవంగా నిలిచిందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం



వారి సృజనాత్మకత, నాయకత్వం, భవిష్యత్ ఎదుగుదలకు ఎంత ముఖ్యమో వివరించారు. మీరు చూపించిన సామర్థ్యంతో రేపటి సమాజానికి మీరు మరింత సమర్థవంతమైన నేతలు అవుతారని నమ్ముతున్నాం అంటూ విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ సీఈవో జైపాల్ రెడ్డి, విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, బాలల దినోత్సవం ప్రతి విద్యార్థిలోని మెరుగైన ప్రతిభను గుర్తుచేస్తుందన్నారు. మీరు ఉపాధ్యాయుల పాత్రను స్వీకరించడం ద్వారా భవిష్యత్ బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారని చూపించారు అన్నారు.ఆర్చిడ్స్ హై స్కూల్ విద్యార్థులలో ప్రతిభను పెంపొందించడం, కీలకమైన జీవన నైపుణ్యాలను సాధించడానికి స్ఫూర్తిదాయకమైన ఆవిష్కరణాత్మక విద్యా వాతావరణాన్ని అందించడానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భూలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు బాలల దినోత్సవ శు భాకాంక్షలు..శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 14, (తెలంగాణ పత్రిక) శేరిలింగంపల్లి డివిజన్ లోగల కొండాపూర్ లోని సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ వారు ఏర్పాటు చేసిన ద్రోనాచార్య ఛాంపియన్స్ లీగ్ -2024 చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకుని స్కూల్ ఛైర్మెన్ మరియు ఫౌండర్ లక్ష్మణ్. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ,చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశేష వేషాధారణలో చిన్నారులు ఆటపాటలతో ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కార్పొరేటర్ షీల్డ్ లను బహుకరించారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాట్లాడుతూ.దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని అందుకు ఆయన పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే ను జరుపుకుంటామని అన్నారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని జోహర్ లాల్ నెహ్రూ. నమ్మారాని, బాలల దినోత్సవం అనేది పిల్లల అమాయకత్వం, ఉత్సుకత, శక్తి, ఉత్సాహన్ని జరుపుకునే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మెన్ తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వి ప్రకాష్, బాస్కెట్ బాల్ కోచ్ పవన్, స్కూల్ డైరెక్టర్ భవాని, ప్రిన్సిపల్స్ జ్యోతిర్ మయి, సుబ్బలక్ష్మి, జయంతి, స్కూల్ స్టాఫ్, విద్యార్థి విద్యార్థినుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపినే...

**- వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట నవంబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట నియోజకవర్గం లోని నల్లబెల్లి మరియు దుగ్గొండి మండలాలలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం 2024 మండల స్థాయి కార్యశాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పోలిస్తే నల్లబెల్లి మండలం లో మాత్రమే బిజేపీ పార్టీ లోకి ఎక్కువ చేరికల చేసినందుకు అభినందనలు తెలియజేశారు, ఇదే ఉత్సాహంతో పని చేస్తూ ముందు జరగబోయే పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వాన్ని విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగింది. అలాగే మండలంలోని 75% బూత్ లలో కనీసం ఒక్కో బూత్ లో 100 మందికి సాధరణ సభ్యత్వాలు చేపించి జరుగబోయే పార్టీ సంస్థాగత ఎన్నికలకు మండలాన్ని అర్హత సాధించే విధంగా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని తెలియచేయడం జరిగింది. ప్రతీ బూత్ నుండి కనీసం ఇద్దరు క్రియాశీల సభ్యత్వం పొందే విధంగా పని చెయ్యాలని తెలియ చేయడం జరిగింది. క్రియాశీలం పొందాలనుకునే నాయకులు విడిగా ఒక్కొక్కరు 100 మందికి సాధారణ సభ్యత్వం ఇప్పించి అలాగే 100 రూపాయలు ఆన్లైన్లో చెల్లించి క్రియాశీల సభ్యత్వం పొందగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ఎన్నికల ఇంచార్జ్ అజ్మీర శ్రీనివాస్, దుగ్గొండి మండలం ఎన్నికల ఇన్చార్జి గడ్డం ఆంజనేయులు, నర్సంపేట ఎమ్మెల్యే కాంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శులు బొచ్చు వెంకటేశ్వరరావు మరియు తడుక వినయ్, దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శులు చెల్పూరి రాజు మరియు మొకిడ ప్రభాకర్ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, యువర్ మార్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్.



## చిట్యాల మున్సిపాలిటీ జిల్లాలోనే కుటుంబ సర్వే లో మొదటి స్థానం

**- కుటుంబ సర్వే రికార్డులను పరిశీలన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 14:సామాజిక, ఆర్థిక ,విద్య , ఉపాధి రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నాణ్యత విషయంలో రాజీ పడవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారుగురువారం ఆమె నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపల్ పరిధిలోని పలు ఇళ్లలో నిర్వహించిన సర్వేను తనిఖీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ జిల్లాలోనే 61 శాతం సర్వేను పూర్తి చేసి మొదటి స్థానంలో నిలిచింది. అయితే సర్వే నాణ్యతను పరిశీలించే నిమిత్తం చిట్యాల మున్సిపల్ పరిధిలోని సర్వే నిర్వహించిన ఇండ్లలో ఆమె తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ముందుగా కలెక్టర్ చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో సర్వేకు సంబంధించిన రికార్డులను, ఫారాలను పరిశీలించారు. చిట్యాల మున్సిపల్ పరిధిలో మొత్తం 26 ఎన్యుమరేషన్ బ్లాకులు ఉండగా, రిజర్వుతో కలుపుకొని 29 మంది ఎన్యుమరేటర్లు ఉన్నారు. ఇప్పటివరకు 3831 ఇళ్లకు గాను, 2290 ఇండ్లలో సర్వేను పూర్తిచేసి 61 శాతాన్ని సాధించడం జరిగింది. సర్వే నిర్వహించిన అనంతరం డేటా ఎంట్రీ ,అలాగే సర్వే ఫారాలు భద్రపరచిన బీరువాలను ఆమె తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వే చక్కగా నిర్వహించిన ముగ్గురు ఎన్యుమరేటర్ల ఇండ్లకు వెళ్లి తిరిగి వారితో సర్వే వివరాలను సరిపోల్చుకున్నారు .8 వ బ్లాక్ లోని జాన్ కిషోర్, 22 వ బ్లాక్ లో సయ్యద్ అహ్మద్,7 బ్లాక్ లో శ్రవణ్ అనే ఎన్యుమరేటర్లు నిర్వహించిన గృహాలకు వెళ్లి వారు చేసిన సర్వే వివరాలు గృహ యజమానులతో అడిగి సరిచూసుకున్నారు.సర్వే క్వాలిటీ గా ఉండాలన్నదే తమ ఉద్దేశమని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. చిట్యాల మున్సిపల్ కమిషనర్ పీ. వీరేందర్ ,తహసిల్దార్ కృష్ణ, ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఎంపీడీవో తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



## పురుగుల మందు తాగి ఆత్మహత్య

తెలంగాణ పత్రిక:నవంబర్:14.ఆళ్లపల్లి:మండలం మర్కోడు గ్రామపంచాయతీ లోని కె చ్చనపల్లి గ్రామానికి చెందిన గోగ్గల లక్ష్మీనారాయణ ఇంట్లో గొడవలు తా లలేక పురుగుల మందు తాగడంతో గమనించి వెంటనే కుటుంబ సభ్యులు13వ తారీకు ఆళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని రాగా అక్కడున్న డాక్టర్ సిబ్బంది వైద్యం అందించి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కొరకు కొత్తగూడెంలోని ప్రభుత్వ హాస్పటల్ కి 108 అంబులెన్స్ ద్వారా తరలించడం జరిగిందని డాక్టర్ సంఘమిత్ర తెలిపారు. గోగల లక్ష్మీనారాయణ,(50) కొత్తగూడెం హాస్పటల్లో వైద్యం అందిస్తుండంగా బాడీ సహకరించలేదని అక్కడున్న డాక్టర్స్ మెరుగైన వైద్యం కొరకు ఖమ్మంలోని ప్రభుత్వ హాస్పటల్ కి తరలించిన కొద్దిసేపటికి చనిపోయాడని డాక్టర్స్ నిర్ధారించి తెలిపారు. ఖమ్మం నుంచి పోస్టుమార్టంకి ఇల్లెందుకు పంపించారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆళ్ల పెల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై రతీష్ కుమార్,తెలిపారు



## స్నేహ సొసైటీలో ఘనంగా బాలల దినోత్సవం

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 14 నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో బాలల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పాల్గొని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ బాలలు సకలాంగ బాలల కంటే మంచి ప్రతిభను చూపి వారి దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కారని నిరూపించారన్నారు. చాలామంది విద్యార్థులు బాలల దినోత్సవం సందర్భంగా మంచి మంచి వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు.100 మంది విద్యార్థులు పాటలు పాడి మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించారని అదేవిధంగా మానసిక దివ్యాంగులు మంచి ముత్యాలతో ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నారన్నారు.శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దిన యాజమాన్యానికి సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. అంద బాలికలను ఎత్తుకొని దివ్యాంగ బాలలతో పాటు నృత్యాలలో పాల్గొని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి పాల్గొని బాలలకు తమ సందేశాన్ని అందించారు. జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి పాల్గొని విద్యార్థులకు పలు సూచనలను తెలియజేశారు. అనంతరం బాలలకు బహుమతులను మిఠాయిలను ప్రధానం చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నేహ సొసైటీలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్నేహ సొసైటీలో చదువుకునే దివ్యాంగ బాలలు వివిధ దేశ నాయకుల వేషధారణలో ప్రతి ఒక్కరిని అలరించారు. ముఖ్యంగా జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, రాణి రుద్రమదేవి, సావిత్రిబాయి పూలే, చాకలి ఐలమ్మ, మదర్ తెరిసా, పింగళి వెంకన్న, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కొమరం భీమ్, కోయదొర వంటి వివిధ వేషధారణలతో విద్యార్థులు ప్రదర్శించడం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ రావు, కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్, నూతన అధ్యక్షులు అజ్జ శ్రీనివాస్, నూతన కార్యదర్శి డాక్టర్ బాలేష్, నూతన కోశాధికారి శ్రీకాంత్, వాయిస్ ప్రెసిడెంట్ డాక్టర్ అర్చన, అంద విద్యార్థులు, సిబ్బంది, వికలాంగ విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 18 మంది పేద పిల్లలకు స్నేహ సొసైటీ దుప్పట్లు, బెడ్ షీట్లు పంపిణీ చేశారు.



## ప్రభుత్వ ఉద్యోగుల పై దాడులు చేయడం సరికాదు

**- జిల్లా కలెక్టర్ పై దాడి చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**- రెవెన్యూ,పంచాయతీ రాజ్ ఉద్యోగ సంఘాలు నల్ల బ్యాడ్జీలతో నిరసన**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 తెలంగాణ పత్రిక ప్రభుత్వ ఉద్యోగుల పై దాడులు చేయడం సరికాదని ఉద్యోగ సంఘాల నేతలు అన్నారు.వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఇతర అధికారులపై దుద్యాల మండలం లగచర్లలో జరిగిన దాడిని వనపర్తి జిల్లా ఐ.డి.ఒ.సి లో ఉద్యోగ సంఘాలు ముక్తకంఠంతో ఖండించాయి. గురువారం వనపర్తి జిల్లా ఐ.డి.ఓ.సీ ఆవరణలో రెవెన్యూ ,పంచాయతీ రాజ్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జిల్లా కలెక్టర్ పై దాడి చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం, దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు.




## సీఐను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 14.కోటగిరి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ నాయకులు రుద్రూర్ సిఐ కృష్ణను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కొట్టం మనోహర్ మాజీ ఎంపీపీ గంధపు పవన్ కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్



## రైతులకు సంకెళ్లు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



**- రైతులపై కేసులు పెడితే సహించేది లేదు. దళిత గిరిజనులకు అన్యాయం చేస్తే ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నా**

**- మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక) లగచర్ల, పోలేపల్లి, హకీంపేట గ్రామాల్లో 1350 ఎకరాల భూ సేకరణ చేయాలని గత 8 నెలలుగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది ఈ 1350 ఎకరాలతో పాటు మరో 15 వందల ఎకరాల భూమి సేకరించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది,తొలుత అసైన్డ్ భూములను బెదిరించి సేకరించే ప్రయత్నం చేశారు, భూమిని రైతును వేరు చేస్తే తల్లిని పిల్లను వేరు చేసినట్లు అవుతోంది,అనేక రకాలుగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారురేవంత్ రెడ్డి.. సొంత నియోజకవర్గంలో బలవంతంగా కలెక్టర్ ను పంపి భూ సేకరణ చేసే ప్రయత్నం చేశారుఅనేక మంది రైతులను హింసించారు.. ఇంటర్నెట్ నిలిపివేశారురైతులను కలిసే ప్రయత్నం చేస్తే స్థానిక ఎంపీ డీకే అరుణకు అడ్డుకున్నారుసిఎం సోదరుడు తిరుపతి రెడ్డినీ మాత్రం భారీ కాన్వాయ్ తో ఎలా పంపిస్తారు?ఒక్క రోజులో రైతులు రెచ్చగొడితే రెచ్చిపోరు.. బాధ ఉంటేనే బయటికి వస్తారు. ముచ్చర్లలో ఫార్మా సిటీ భూసేకరణ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేత కోదండ రెడ్డి ఉద్యమం చేశారు. 19 వేల ఎకరాలు సేకరించాలని టార్గెట్ పెట్టి 14 వేల ఎకరాలు సేకరించారు. అసైన్డ్ భూమి 8 లక్షలకు, పట్టా భూమి 18 లక్షలకు తీసుకున్నారు. ఇప్పుడు దాని విలువ 3 కోట్లు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముచ్చర్లలో భూమి రైతులకు తిరిగి ఇచ్చేస్తుందని అనుకున్నాం అధికారం తలకెక్కినప్పుడు ఏం చేస్తున్నారో అర్థం కాకపోవచ్చు అధికారమదంతో రేవంత్ కళ్ళు నెత్తికెక్కాయి, హైడ్రా ఒక డ్రామా దందా చేయడానికే మూసీ ప్రాజెక్టు అని తేలిపోయింది, అధికారులు బాసుల మాట వింటే.. తర్వాత పనిష్మెంట్ తప్పదు, భూముల సేకరణకు వస్తే తన్ని తరిమాలని గతంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు, ప్రైవేట్ డ్రగ్ కంపెనీలు భూములు కొనలేని స్థితిలో ఉన్నారా ? పెద్ద కంపెనీలకు భూమి సేకరించి పెట్టడానికి మీరు ఏమైనా బ్రోకర్లా?మల్టీ నేషనల్ కంపెనీలకు ఇప్పటికే చాలా మాఫీ చేస్తున్నారురైతులకు బేడీలు వేశారని గతంలో మాట్లాడిన వాళ్ళే. మళ్ళీ గిరిజన రైతులను బేడీలు వేసి జైల్లో పెట్టారు బీజేపీ నేతృత్వంలో లగచర్ల పర్యటిస్తాం. లగచర్లలో ఏ కంపెనీ వస్తుందో కలెక్టర్ కే క్లారిటీ లేదు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నర్సంపేట నవంబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి) చెన్నారావుపేట మండలంఎల్లయ్య గూడెం పాఠశాలలో బాలల దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొనడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు భద్రయ్య మాట్లాడుతూ.. ఇక్కడి పాఠశాల యజమాన్యం పిల్లల కోసం వినూత్నంగా ఆలోచించడం ద్వారా గ్రామస్తుల యొక్క మన్ననలు పొందడం జరుగుతుందని, 75 మంది విద్యార్థులతో పాఠశాల శోభాయానంగా ఉందని, పిల్లల ద్వారా రకరకాల స్క్రిప్ట్ , ఆటపాటలు నృత్యాల తో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం అయ్యేవిధంగా చూసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఏపీఎంఈశ్వర్ మాట్లాడుతూ.. పాఠశాల దశలోనే పిల్లగా ఆలోచనలో మంచి బీజాలు నాటడం ద్వారా గొప్ప సమాజం ఏర్పడుతుందని, బాలిక విద్య, బాల్యవివాహాలు, కిషోర్ బాలిక లాంటి స్కిట్స్ బాగున్నావని, ప్రతి వారంలో రెండుసార్లు మునగ ఆకుతో కూడిన వంటకాలు వండించాల్సిందిగా తెలియజేస్తూ, బాలల దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులకు అధ్యాపకుందానికి అభినందనలు తెలియజేశారు. అధ్యాపక బృందం సునీత రాణి సత్యానారాయణ ,యాకయ్య, పావని స్వామి, రాజు, పాఠశాల విద్యార్థులు మొదలగున వారు పాల్గొన్నారు



# వేములవాడ ఆలయాన్ని అత్యంత ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలి

**- వేములవాడ ఆలయ మాస్టర్ ప్లాన్‌ను సమీక్షించిన తెలంగాణ దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 14**

చారిత్రాత్మకమైన వేములవాడ ఆలయాన్ని భవిష్యత్తు తరాల కోసం పరిరక్షించే మరియు అభివృద్ధి చేసే ప్రయత్నంలో, తెలంగాణ దేవాదాయ, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి. హైదరాబాద్‌లోని సచివాలయంలో కొండా సురేఖ నేతృత్వంలో గురువారం విస్తృత సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా సమావేశంలో బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.రాబోయే 100 సంవత్సరాల పాటు ఆలయ సముదాయాన్ని దాని పవిత్రత మరియు నిర్మాణాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో పునరుద్ధరణ ప్రాముఖ్యతను మంత్రి కొండా సురేఖ నొక్కిచెప్పారు. సాంప్రదాయ ఆగమ శాస్త్రాల అభివృద్ధికి మరియు కట్టుబడి ఉండటానికి మధ్య సమతుల్యతను సాధించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. వివిధ మౌలిక సదుపాయాల మెరుగుదలలపై దృష్టి సారించి వివరణాత్మక మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సులభతరమైన ట్రాఫిక్ ప్రవాహాన్ని మరియు భక్తులకు మెరుగైన అనుభవాన్ని అందించడానికి ద్విచక్ర వాహనాలు మరియు నాలుగు చక్రాల వాహనాల కోసం పార్కింగ్ ప్రాంతాలను వేరు చేయడం ప్రధాన చర్యలు.ఆలయ అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యం యొక్క విలువను గుర్తించిన మంత్రి సురేఖ, కార్పొరేట్ సామాజిక బాధ్యత (%జూ=%) కార్యక్రమాలు మరియు దాతృత్వ వ్యక్తుల నుండి విరాళాల ద్వారా నిధుల అవకాశాలను అన్వేషించాలని సూచించారు. సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టుకు మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అదనపు నిధులను అభ్యర్థించాలని ఆమె యోచిస్తున్నట్లు కూడా సూచించింది.ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు, భక్తులకు ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించేందుకు, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని మరియు భక్తి సంగీతాన్ని క్రమం తప్పకుండా ప్లే చేయాలని మంత్రి ప్రతిపాదించారు. సందర్శకులకు అంతరాయాలను తగ్గించడానికి జరుగుతున్న ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలను జాగ్రత్తగా ప్లాన్ చేయాలని ఆమె పట్టుబట్టారు.వేద పాఠశాల స్థాపన, బిల్వ వనాన్ని విస్తరించాలని, ఈ రెండింటినీ ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన నేపథ్యంలో



నిర్మించాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. అదనంగా, పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా కొత్త ధర్మగుండ (పవిత్ర స్నానఘట్టం) కోసం ప్లాన్ చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదంతో విమాన గోపురానికి బంగారు తాపడం కోసం 16 కిలోల బంగారం, ? 6 కోట్ల నిధులతో కూడిన మహత్తర కార్యక్రమం త్వరలో చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఉన్న వెండి నిల్వలను స్థానిక దేవతల విగ్రహాల తయారీకి, ఆలయ ఆధ్యాత్మిక సమర్పణలను పెంచేందుకు వినియోగించేందుకు కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.సమావేశంలో భూసేకరణ, సమగ్ర ప్రాజెక్టు ప్లానింగ్‌పై ఎండోమెంట్ అధికారుల నుంచి సమగ్ర నివేదికను మంత్రి కోరారు. ఈ సెషన్‌లో వేములవాడ మాస్టర్ ప్లాన్‌పై లోతైన ప్రదర్శన, ఆలయ మౌలిక సదుపాయాలు మరియు ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ ప్రతిపాదిత అభివృద్ధిని వివరిస్తుంది.

ఎండోమెంట్ కమిషనర్ హనుమంతు, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు ఎండోమెంట్ కమిషనర్లు కృష్ణవేణి, జ్యోతి, వేములవాడ ఆలయ ఈఓ వినోద్, కంచి కామకోటి పీఠం సలహాదారు గోవింద హరి, స్థపతి ఎన్ నాయగన్, ప్రధాన అర్చకుడు ఉమేష్, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి తదితరులు ఉన్నారు. తీర్థయాత్ర అనుభవాన్ని సుసంపన్నం చేసేందుకు అవసరమైన ఆధునీకరణను చేపడుతూనే వేములవాడ ఆలయ ఆధ్యాత్మిక పవిత్రతను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు.

## ప్రపంచ సముద్రయానంతో

# భారత్ బంధం



ప్రపంచ సముద్రయానంతో భారత్ బంధం మరోసారి బలపడినట్లు అయింది. సుమారు 7,517 కి.మీ సముద్ర తీరం కలిగిన అతిపెద్ద ద్వీపకల్పాల్లో ఒకటిగా భారత్ నిలిచింది. భారత్ పోర్ట్, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం భారత వాణిజ్యం మొత్తం వ్యాపారంలో 68% శాతం సముద్ర మార్గాన జరుగుతుంది. ముఖ్యంగా 12 మేజర్ ప్రభుత్వ పోర్టులు, ఒక మేజర్ ప్రైవేటు పోర్ట్, 187 చిన్న, మధ్యతరహా పోర్టుల ద్వారా భారత వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఒక్క 2023 సంవత్సరంలో 795 మిలియన్ల టన్నుల వ్యాపారం జరిగింది. కాండ్లా, మర్మగోవా, మంగుళూరు, విశాఖపట్నం, ముంబై, కోల్కత్తా, చెన్నై వంటి మేజర్ పోర్టులు భారత్ వాణిజ్యంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అంతేకాకుండా చిన్న, మధ్యతరహా పోర్టులు మహారాష్ట్రలో 53, గుజరాత్లో 40, కేరళలో 21, తమిళనాడులో 15, ఆంధ్రప్రదేశ్లో 13, కర్ణాటకలో 10, ఇంకా 50 వరకు ఇతర ప్రాంతాల్లో ఉన్న పోర్టులు భారత్ వాణిజ్యంలో సముచిత స్థానం పోషిస్తున్నాయి. మరెన్నో గ్రీన్ ఫీల్డ్ పోర్టులు, రైలు మార్గాలతో అనుసంధానం చేస్తూ భారత్ వ్యాపార వాణిజ్య కార్యకలాపాలను ఉరకలెత్తిస్తున్నారు.

భారత సంస్కృతి సంప్రదాయాలు, వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి సముద్రయానంతో ముడిపడి ఉందన్న విషయం చారిత్రాత్మక వాస్తవం. సుమారు క్రీ.శ. 2400 క్రితమే హరప్పా నాగరికత కాలంలో గుజరాత్లోని 'లోథల్ పోర్ట్' ద్వారా 'మెసపటోమియా' తో వాణిజ్య సంబంధాలున్నాయని ఆధారాలు ఉన్నాయి. హరప్పా ప్రజలు తయారు చేసిన హస్తకళలు, బొమ్మలు, మట్టి పాత్రలు (పాటరీ), పూసలు, సుగంధ ద్రవ్యాలు, విలువైన రాళ్ళు ఎగుమతయ్యేవి. 'ముజరీస్' ప్రస్తుతం కేరళలో ఉన్న ఈ పోర్ట్ ద్వారా రోమ్, ఈజిప్టు, అరేబియా, చైనా దేశాలతో వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. రోమన్ చక్రవర్తులకు వస్త్రాలు, పూసలు, రత్నాలు, సుగంధ ద్రవ్యాలు ఇక్కడి నుంచే ఎగుమతయ్యేవని చరిత్ర చెబుతోంది.

ప్రస్తుతం గుజరాత్లో ఉన్న 'బారిగాజా' ఓడరేవు ద్వారా రోమన్ చక్రవర్తులకు విలువైన వస్త్రాలు, వజ్రాలు, సుగంధ ద్రవ్యాలు ఎగుమతి అయ్యేవని ఆధారాలు ఉన్నాయి.

ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ లో ఉన్న 'తామ్రలిప్త' ఓడరేవు పట్టణం ద్వారా దక్షిణాసియా దేశాలతో వర్తక వాణిజ్య సంబంధాలు ఉన్నాయని 'మహాభారతం' గ్రంథం తెలుపుతుంది. తమిళనాడులోని 'కోర్కై' ఓడరేవు పాండ్యుల కాలంలో ఇతర దేశాలకు ముత్యాలు, సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు ఎగుమతి అయ్యేవని తమిళ చరిత్ర గ్రంథాల ద్వారా తెలుస్తోంది.

మధ్యయుగ కాలంలో కాలికట్, సూరత్, కాంబే పోర్టులు అరబ్, పర్షియా, చైనా, ఇతర యూరోపియన్ దేశాలతో వర్తక వాణిజ్య కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా వర్ధిల్లాయి. ఇతర దేశాల వారు కూడా వచ్చి సుగంధ ద్రవ్యాలు, మిరియాలు, వస్త్రాలు, ఏనుగు దంతాలు (ఐవరీ) వస్తువులు కొనుగోలు చేసి వెళ్లేవారట. ఈ విధంగా అనేక వస్తువులు కొనుగోలు, ఎగుమతి దిగుమతులు జరుగుతూ భారత సముద్ర తీరం, ఓడరేవులు వ్యాపార లావాదేవీలకు కేంద్ర బిందువుగా విరాజిల్లునట్లు చరిత్ర చెబుతోంది.

'సూరత్ ఓడరేవు' అతిపెద్ద పోర్టా ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా సిల్క్ వస్త్రాలు, వజ్రాలు, విలాసవంతమైన వస్తువులు అరబ్ దేశాలకు ఎగుమతి అయ్యేవి. అందుచేతనే ఈ ఓడరేవు 'గేట్ టు మక్కా'గా ప్రసిద్ధి చెందింది. 16వ శతాబ్దం వరకూ పోర్చుగీసు ఆధ్వర్యంలో ఉన్న గోవా పోర్ట్ యూరప్, ఆఫ్రికా, ఆసియా దేశాలకు వాణిజ్య వ్యాపార లావాదేవీలకు కేంద్ర బిందువుగా విరాజిల్లింది.

ముఖ్యంగా విలువైన కలప, బియ్యం, సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు ఎగుమతి అయ్యేవి. కేరళలో ఉన్న 'కొల్లాం' పోర్ట్ ద్వారా సుగంధ ద్రవ్యాలు, అల్లం, మిరియాలు, కలప అరబ్ దేశాలకు, చైనా దేశానికి ఎగుమతి అయ్యేవి.

ఇక బ్రిటిష్ కాలంలో కూడా పోర్టులను అభివృద్ధి చేశారు. పోర్చుగీసు, డచ్, ఫ్రెంచ్ పాలనలో ఏర్పాటు చేసిన పోర్టులే కాకుండా నూతనంగా బొంబాయి, కలకత్తా, చెన్నై, కేరళా పోర్టులను అభివృద్ధి పరిచి, ఇతర దేశాలతో ఎగుమతి దిగుమతులు భారీగా చేయడానికి పునాదులు వేశారు. బ్రిటన్ దేశానికి మనదేశం నుంచి చాలా వస్తువులు తరలించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పోర్టులు ఆధునీకరణకు, విస్తరణకు కృషి ప్రారంభించారు. 1963లో 'ది మెజర్ పోర్ట్ ట్రస్ట్ ఏక్ట్' చేశారు. జె.యన్.పి.టి అతిపెద్ద ట్రస్టా పేరుగాంచింది. 20వ శతాబ్దం నుండి నేటి వరకూ పోర్టులు అభివృద్ధి చేయడమే కాకుండా, విదేశాలతో వాణిజ్యం పెంపొందించే విధంగా తయారు చేశారు.

మనదేశ ఆర్థికాభివృద్ధిలో పోర్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయనేది వాస్తవం. వికసిత భారత్ సాధ్యం కావాలంటే దేశ సముద్రయానాన్ని సరికొత్తగా అభివృద్ధి పథంలో నడిపించాలి. అందుకే 'సాగరమాల' అనే కార్యక్రమం ప్రవేశపెట్టి, అమలు చేస్తున్నారు. పారిశ్రామికాభివృద్ధికి పోర్టులే మూల స్తంభాలని గ్రహించాలి. ముంద్ర, దీనదయాళ్, పారదీప్, విశాఖపట్నం, ముంబై, కోల్కత్తా, చెన్నై వంటి మేజర్ పోర్టులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం మేజర్ పోర్టులను, రాష్ట్ర ప్రభుత్వాలు మైనర్ పోర్టులను అభివృద్ధి పరుస్తున్నాయి. 2018-19లో ఒక్క గుజరాత్ రాష్ట్రంలో మైనర్ పోర్టులు ద్వారా 542 యమ్.యమ్.టి, మహారాష్ట్రలో 2022-23 లో 71 మిలియన్ టన్నుల వ్యాపారం జరిగింది. సముద్ర తీర రాష్ట్రాల్లో సుమారు 187 పోర్టులు మనదేశ వర్తక వాణిజ్య కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రస్తుత భారత పోర్టుల సామర్థ్యం 2604.99 యమ్.ఈ.పి.ఏ గా ఉన్నట్లు తెలుస్తోంది. 17 మిలియన్ల టి.ఈ.యూ కంటైనర్లు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

ఈ విధంగా పూర్వ కాలం నేటి వరకు దేశ వర్తక వాణిజ్య కార్యకలాపాల్లో, విదేశాలతో వాణిజ్యం పెంపొందించేందుకు, ఎగుమతి దిగుమతులు ద్వారా భారీ ఆదాయం సంపాదించడానికి, ఉపాధి అవకాశాలు పెంచడంలో మన సముద్రయానం కీలక పాత్ర పోషిస్తున్నాయనేది నిర్వివాదాంశం. ప్రభుత్వ రంగంలో ఉండవలసిన పోర్టులు నేడు మనదేశంలో ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడంతో ప్రభుత్వ రాబడికి గండి పడుతుంది. ముఖ్యంగా కార్మికులు, ఉద్యోగుల భవిష్యత్తు ఆందోళనకరంగా మారుతుంది.

దేశ సంపద కార్పొరేట్ సంస్థలకు, వ్యక్తుల పరం అవుతుంది. చారిత్రికంగా భారతీయ పోర్టులు జాతి సంపదకు, అందరికీ, అన్ని రంగాల అభివృద్ధికి ఆలంబనగా ఉన్నాయి. ఇదే వరవడి కొనసాగాలని మనందరం ఆశిద్దాం.. సముద్రయానం మన అందరికీ చంద్రయానంతో సమానం.

# అర్ధనారీశ్వర పక్షి...



ఒటాగో విశ్వవిద్యాలయానికి చెందిన జంతుశాస్త్రవేత్త, ప్రొఫెసర్ హమీష్ స్పెన్సర్, దక్షిణ బ్రెజిల్‌లోని ట్రినిడాడ్‌లో ద్వైపాక్షిక గైనాండ్రోమార్ఫ్ ఆకుపచ్చ హనీక్రీపర్‌ను గుర్తించారు. దానికి కుడి వైపున ఉండే ఈకలు మగ పక్షికున్నట్లు కాస్త మందంగా ఉండి, నీలం రంగులో ఉన్నాయి. ఎడమ వైపున ఆడపక్షికున్నట్లు సున్నితంగా, ఆకుపచ్చని రంగులో ఉన్నాయి. ఈ ఆకర్షణీయమైన పక్షిని క్లోరోఫేన్ జాతికి చెందిన ఆకుపచ్చ హనీక్రీపర్‌గా గుర్తించారు. ఇలా ఒకే జీవి రెండు ప్రత్యుత్పత్తి లక్షణాలను ప్రదర్శించడాన్ని ద్వైపాక్షిక గైనాండ్రోమోర్ఫ్ అంటారు. వంద సంవత్సరాల క్రితం కొలంబియాలోని మనిజాల్స్ అడవుల్లో, పక్షి శాస్త్రవేత్త జాన్ మురిల్లో మొట్ట మొదట గుర్తించారు. ఇది అసాధారణమైన సంఘటన. ద్వైపాక్షిక గైనాండ్రోమోర్ఫీ అంటే పక్షి దేహం ఒకవైపు స్త్రీ లక్షణాలు, మరొక వైపు పురుష లక్షణాలను ప్రదర్శిస్తుంది. ఈ పరిస్థితి ఎక్కువగా జంతువులలో చూస్తాం. న్యూజిలాండ్‌లో జరిపిన పక్షుల అధ్యయనంలో ఏ పక్షి జాతిలోనూ ఈ ప్రత్యేకమైన దృగ్విషయం నమోదు కాలేదంటారు ప్రొఫెసర్ స్పెన్సర్.

'విజ్ఞానశాస్త్రాన్ని పరిశీలిస్తే, గైనాండ్రోమోర్ఫ్ లక్షణాలు కొన్ని కీటకాలు, క్రస్టేసియన్లు, సాలెపురుగులు, బల్లులు, ఎలుకలు వంటి జంతు జాతులలో కనిపిస్తాయి. కానీ పక్షుల్లో వంద సంవత్సరాల తర్వాత ఇది రెండవ దృగ్విషయం. స్త్రీ కణం విభజనలో లోపం వలన ద్వైపాక్షిక గైనాండ్రోమోర్ఫ్‌లు ఏర్పడతాయి. గుడ్డు మియోసిస్ చెందేటప్పుడు (స్త్రీ కణం విభజన) లోపం జరిగి గుడ్డు రెండు స్పెర్మ్‌ల ద్వారా రెండుసార్లు ఫలదీకరణం జరుగుతుంది. పర్యవసానంగా, పక్షి ఒకవైపు హెటెరోగామెటిక్ (స్త్రీ కణాలు) గానూ, మరొకవైపు హెూమోగామెటిక్ (పురుష కణాలు) గానూ అవయవ నిర్మాణం జరుగుతుంది. దాంతో ఒకే పక్షిలో స్త్రీ, పురుష లక్షణాలు క్రోడీకరింపబడతాయి' అని వివరిస్తారు ప్రొఫెసర్ స్పెన్సర్.

పక్షుల లైంగిక అవయవాలు శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ కణాల ఆధారంగా అభివృద్ధి చెందుతాయి. మానవులలో క్రోమోజోమ్‌లు స్త్రీలలో ఎక్స్-ఎక్స్, పురుషుల్లో ఎక్స్-వైగా ఉంటాయి. పక్షుల్లో అలా కాదు. ఆడ పక్షిలో జెడ్-డబ్ల్యు.. మగ పక్షిలో జెడ్-జెడ్ క్రోమోజోమ్‌లు ఉంటాయి. 'ఆహార సేకరణ, ఇతర అలవాట్లు దాని జాతి పక్షులవలెనే ఉంది కానీ.. అది ఒంటరిగానే ఉంటుంది. ఇతర పక్షులతో కలవదు. అవీ కలుపుకోవు. ఇది పునరుత్పత్తి చేయలేదు' అని అంటున్నారు కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన ఆర్థర్ ఆర్నాల్డ్.'ఈ పక్షి ప్రతిరోజూ కనిపిం చదు. దాదాపు 4-6 వారాల పాటు ఒక ప్రదేశంలో ఉంటుంది. మరో ఎనిమిది వారాలు అదృశ్యమవుతుంది...'

# వృద్ధాప్యం దూరం



మంచి ఆహారం, కంటినిండా నిద్ర, నిత్య వ్యాయామం.. మనిషికి వృద్ధాప్యాన్ని దూరం చేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. జీవనశైలిలో మార్పులతోపాటు వివిధ వ్యాయామాలు, హెల్త్ సప్లిమెంట్ల వంటివి వృద్ధాప్య ప్రక్రియను తిప్పికొడతాయని అంటున్నారు. ఈ మేరకు 'యూఎస్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్' ఇటీవల నిర్వహించిన ఓ అధ్యయనంలో పలు విషయాలను వెల్లడించారు.

ఇందులో భాగంగా 45 నుంచి 65 ఏళ్ల మధ్య వయసు గల ఆరుగురు మహిళలను ఎంచు కున్నారు. వీరిని ఎనిమిది వారాలపాటు అబ్జర్వేషన్‌లో ఉంచి.. ఒక్కొ క్కరూ ఒక్కోరకం ఆహారం, నిద్ర, వ్యాయామం చేయాల్సిందిగా సూచి ంచారు. ప్రోబయోటిక్, ఫైటోన్యూట్రియెంట్ సప్లిమెంట్‌లు, పోషకాహార అలవాట్లపైనా అవగాహన కల్పించారు. ఎనిమిది వారాల తరువాత ఆరుగురికీ వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. అయితే, విచి త్రంగా ఈ ఆరుగురు మహిళల్లో ఐదుగురిలో.. జీవసంబంధమైన వయ సులో 11 ఏండ్ల వరకూ తగ్గుదల కనిపించినట్లు పరిశోధకులు వెల్ల డించారు. మనిషి బాహ్య జన్యువుల్లో కొన్నిరకాల రసాయన సమ్మేళనాలు ఉంటాయనీ.. అవి ఒత్తిడి, ఆహారం, మందులు, కాలుష్యం వంటివాటితో ప్రభావితం అవుతాయని వారు చెబుతున్నారు. జీవనశైలిలో మార్పులు, మంచి ఆహారపు అలవాట్లు.. ఈ రసాయన సమ్మేళనాలను స్థిరంగా ఉంచుతాయనీ, వృద్ధాప్యాన్ని వ్యతిరేకించేలా శరీరాన్ని ప్రోత్సహిస్తాయనీ వెల్లడించారు.

## ఉసిరితో కలిగే ప్రయోజనాలు



కార్తిక మాసంలోనే దొరికే అద్భుతం.. ఉసిరి. ఇది పోషకాల గని. ఇందులోని పోషకాలు, మినరల్స్, విటమిన్స్.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అనేక రోగాల నుంచి బయట పడేస్తాయి. చలికాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల్లో.. జలుబు, దగ్గు ముందుంటాయి. ఉసిరికాయలు.. వీటికి సమర్థంగా చెక్ పెడుతాయి. ఇందులో విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలం. ఇవి శ్వాసనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. విటమిన్ సి.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. జలుబు, దగ్గును దూరం చేస్తుంది. చలి వాతావరణంలో చర్మం పొడిబారుతుంది. అయితే, ఉసిరిలో ఉండే విటమిన్ సి, ఎ.. చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఫలితంగా చర్మం పొడిబారడం తగ్గుతుంది. మృదువుగా తయారవుతుంది. వృద్ధాప్య ఛాయలనూ తగ్గిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఉసిరిని మించిన ఔషధం లేదు. ఇందులోని విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు జుట్టుకు కావాల్సిన పోషణనిస్తాయి. వెంట్రుకలు రాలిపోకుండా కాపాడుతాయి. జుట్టును బలంగా, మెరిసేలా చేయడంలో ఉసిరి ముందుంటుంది.

శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను తొలగించడంలో ఉసిరి సాయపడుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీవక్రియల వేగం పెంచుతుంది. ఉసిరిలో ఫైబర్ ఎక్కువ, కేలరీలు తక్కువగా ఉంటాయి. దాంతో బరువు తగ్గాలని అనుకునేవారికి మంచి ఫలితాలు అందిస్తుంది. ఉదయాన్నే ఉసిరిని తీసుకుంటే.. కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. త్వరగా ఆకలి వేయకుండా చేస్తుంది. ఉసిరిలో ఉండే ఫైబర్.. జీర్ణక్రియ సమర్థంగా సాగడానికి సహాయపడుతుంది. మలబద్ధకాన్ని తరిమికొడుతుంది. పొట్టను ఆరోగ్యంగా ఉంచుతుంది.కళ్ల ఆరోగ్యానికీ ఉసిరి భరోసా ఇస్తుంది. ఇందులో పుష్కలంగా లభించే విటమిన్ ఎ.. కంటి చూపును మెరుగుపరుస్తుంది. కంటిలో శుక్లాలు లాంటి ప్రమాదాలను తగ్గిస్తుంది.ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఉసిరి కాయను నమిలి తినడం వల్ల.. మధుమేహం అదుపులో ఉంటుంది. ఇందులో ఉండే క్రోమియం.. రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రిస్తుంది.